# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు
## ANDHRA PRADESH
## LEGISLATIVE COUNCIL DEBATES

## అధికార నివేదిక
## OFFICIAL REPORT

సోమవారం, మార్చి 19, 2012

పదహారవ సమావేశము, సంపుటము IV, నంబరు. 17

ఖరనామ సం. ఫాల్గుణ బ. 12

**MONDAY, THE 19TH MARCH , 2012**

**SIXTEENTH SESSION, VOLUME IV, NO.17**

**29 PHALGUN, 1933 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

# LEGISLATURE SECRETARIAT,
# PUBLIC GARDENS,
# HYDERABAD - 500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ మహమ్మద్ జానీ |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ బి. చెంగల్‌రాయుడు |
| | | శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ డి. నర్శింహులు |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ జి. వెంకటక్రిష్ణ |
| | | శ్రీ బాలకృష్ణమాచార్యులు |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి బి. నరసమ్మ |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ జె. రామలింగేశ్వర్ రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| | | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి |

| | | |
|---|---|---|
| | | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |
| | | శ్రీ సూరజ్ బహదూర్ |
| | | శ్రీ కె. రాజ్‌కుమార్ |
| **మార్షల్** | ః | శ్రీ సి.హెచ్.వి. శెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పి. శివదీక్ష |

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**

**అధికార నివేదిక**

**సోమవారం, మార్చి 19, 2012**

## విషయ సూచిక

సభా కార్యక్రమం ః

1. వాయిదా తీర్మానముల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు.

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు**

**2012, మార్చి 19 వ తేది, సోమ వారం**

**పదహారవ సమావేశపు పదిహేడవ రోజు**

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

– – –

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

మిస్టర్ ఛైర్మన్ః క్వశ్చన్ అవర్ ..

శ్రీ చేరుపల్లి సీతారాములుః సార్, వాయిదా తీర్మానాలున్నాయి.

(టిఆర్‌యస్ పార్టీ సభ్యులు శ్రీ నారదాసు లక్ష్మణరావు – తెలంగాణా విద్యార్థులు, ఉద్యమకారులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తేయాలి – అని రాసివున్న ప్లకార్డును సభలో ప్రదర్శించారు.)

మిస్టర్ ఛైర్మన్ః సీతారాములు గారూ, ప్రక్కన వున్న మీరైనా నారదాసు లక్ష్మణరావు గారికి చెప్ప వచ్చు కదా ! Laxman Rao Garu, this issue came on 15th February, 23rd February. Two times I have disallowed your Adjournment Motion. You came with the Adjournment Motion third time most against the rules. ఒకసారి ఇష్యూను disallow చేసిన తర్వాత మళ్లీ అది రెండో సారి రాకూడదు. ఇప్పుడు మీరు మూడోసారి తీసుకొస్తున్నారు. శర్మగారూ, మీరొసారి రూల్స్ బుక్ ఇవ్వరాదా లక్ష్మణరావు గారికి.

శ్రీ యం.వి.యస్.శర్మః సార్, అది రూల్స్ పరిధి దాటిన ఉద్యమం .

మిస్టర్ ఛైర్మన్ః శర్మగారూ, మీరు ప్రొఫెసర్, బాగా టీచింగ్ చేస్తారు. వీరభద్రరావు గారూ, మీరైనా అప్పుడప్పుడు క్లాస్ తీసుకోవాలి. అందరికీ కలిపి మేము క్లాస్ తీసుకుంటాం . మా డెప్యూటీ ఛైర్మన్ క్లాస్ తీసుకోమంటే తీసుకోరు.

I have received four adjournment motion notices today.

The first adjournment motion notice given by Sri Jalli Wilson Garu and others regarding the need to discuss about providing sufficient funds to Mid-Day Meals Scheme and also to provide minimum wages, benefits like E.S.I., P.F. to the workers working under this scheme, has been disallowed.

The second adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu regarding the need to discuss about the facilities to be provided Rajakas and to solve their problems in the State has been disallowed.

The third adjournment motion notice given by Sri M.V.S. Sarma Garu regarding the need to discuss about making a special Act for providing social justice, protecting of rights to Rajakas working in different districts in the State has been disallowed.

The fourth and last adjournment motion notice given by Sri Naradasu Laxman Rao Garu regarding the need to discuss about the implementation of assurances given by the Government to the Telangana employees and to withdraw the cases booked against students and agitators has also been disallowed.

శ్రీ జల్లి విల్సన్ ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, మన రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం కేంద్ర ప్రభుత్వం యొక్క పూర్తి సబ్సిడీతో నిర్వహించబడుతోంది. దాదాపు లక్ష మందికి పైగా కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో ఈ మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమంలో పని చేస్తున్నారు. ఆ స్కూల్స్‌లో పని చేస్తున్నవంటి కార్మికులకు కనీస వేతనాలు గానీ, లేకపోతే పియఫ్, ఇయస్ఐ సౌకర్యాలు ఏమీ లేవు. వీళ్లకు గౌరవ వేతనం క్రింద నెలకు వెయ్యి రూపాయలు మాత్రమే చెల్లించడం జరుగుతోంది. వాళ్లు రోజంతా కష్టపడి పని చేస్తే గానీ స్కూల్ పిల్లలకు భోజనం తయారు కావడం లేదు. ఇప్పటికీ కూడా అరకొర సౌకర్యాలే ఉన్నాయి, వంటగది సౌకర్యాలు లేవు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి గ్యాస్, బియ్యం తప్ప మిగిలినవన్నీ వీళ్లే కొనుగోలు చేసుకుని భోజనం తయారు చేస్తున్న పరిస్థితి వుంది. కనీస వేతనాల చట్టం ప్రకారం ఈ కార్మికులకు వేతనాలు చెల్లించాలని ఈరోజు ఎఐటియుసి నాయకత్వంలో వేలాది మంది 'ఛలో అసెంబ్లీ ' కార్యక్రమం నిర్వహించుకుంటూ ఇందిరాపార్కు దగ్గర ధర్నా చేస్తున్నారు. వారి సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి స్పందించేందుకు ఈ హౌస్‌లో చర్చకు అనుమతించవలసిందిగా తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ నారదాసు లక్ష్మణరావు ( మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ) ః అధ్యక్షా, సకల జనుల సమ్మె విరమణ సందర్భంగా – పెట్టిన కేసులన్నింటినీ ఎత్తేసామని ఈ ప్రభుత్వం ఉద్యోగస్తులతో ఒప్పందం చేసుకున్నది. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యులు దీక్ష చేసినప్పుడు కూడా విద్యార్థుల మీద, ఉద్యమకారుల మీద పెట్టిన కేసులను ఎత్తేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ ఇంతవరకు ఆ కేసులను ఎత్తేయలేదు. ఈ కేసులు పెండింగులో ఉండడం వల్ల విద్యార్థులు పోటీ పరీక్షలకు హాజరు కాలేకపోతున్నారు. చాలా వరకు క్రిమినల్ కేసులే పెట్టారు. దాంతో విద్యార్థులు పరీక్షలు రాసే అవకాశం కోల్పోతున్నారు. కనుక ఈ ప్రభుత్వం తాను ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి విద్యార్థులు, ఉద్యమకారుల మీద పెట్టిన కేసులను ఎత్తేయాలని, దాని మీద చర్చకు అనుమతించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు ( అసెంబ్లీ ) ః సార్, రజకుల సమస్యలు చాలా జటిలంగా వున్నాయి. ముఖ్యంగా సంఘ బహిష్కరణలు, దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, చివరికి హత్యలు కూడా జరుగుతున్నాయి. ఇలాంటి వాటి మీద ప్రభుత్వం తగిన విధంగా స్పందించడంలేదు, కేసులు పెట్టలేదు. నివారణా చర్యలు తీసుకోవడం లేదు. అనేక సందర్భాలలో ఈ విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చినా కూడా ఫలితం లేకపోవడంతో ఈరోజు మన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల దగ్గర, అదే విధంగా ఇందిరా పార్కు దగ్గర పెద్ద ఎత్తున ధర్నాలకు సిద్ధమయ్యారు. ధర్నా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ప్రధానంగా వారికి ఒక పది డిమాండ్స్ వున్నాయి. అవి – బొగ్గును నేరుగా నిలువ చేసుకునే హక్కు రజక సహకార సంఘాలకు కల్పించాలి. రజక సహకార సంఘాలన్నింటికీ తక్షణమే నిధులు కేటాయించాలి. మోడ్రన్ ఇస్త్రీ దుకాణం ఏర్పాటుకు బిసి కార్పోరేషన్ ఒక లక్ష రూపాయలను 50శాతం సబ్సిడీతో రుణం ఇవ్వాలని, ప్రతి వ్యక్తికీ 50శాతం సబ్సిడీతో వడ్డీలేని రుణం ఇవ్వాలని, దోబీ ఘాట్లు నిర్మించాలని, పదిశాతం లబ్ధిదారుల వాటాను రద్దు చేయాలని, రిపేర్లకు నిధులు కేటాంచాలని కోరుతున్నారు. జీ.ఓ. నెం .57 ప్రకారం వివిధ ప్రభుత్వ సంస్థలలో ఖాళీగా వున్న దోబీ పోస్టులను భర్తీ చేయాలి . రజలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. 50ఏళ్లు నిండిన ప్రతి రజక వృత్తిదారునికి నెలకు వెయ్యి రూపాయల పెన్షన్ ఇవ్వాలని, రజక సంక్షేమ కమిటీలను ఏర్పాటు చేసి రజక వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని ప్రత్యేకంగా డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్లు చాలా న్యాయమైనవి సార్. చాలాసార్లు తమరి దృష్టికి పిటిషన్ రూపంలో, స్పెషల్ మెన్షన్ రూపంలో తీసుకొచ్చాను . అనేక ఉద్యమాలు జరుగు తున్నాయి. వీళ్లకు సంబంధించి సంఘ బహిష్కరణలు జరుగుతున్నాయి, ఇది అన్యాయం సార్. వాళ్లంతా సేవా కార్యక్రమాలు చేసే వాళ్లే . కేవలం కూలీ పెరుగుదల గురించి అడిగితేనే సంఘ బహిష్కరణ చేస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్ః వాళ్లు గుడ్డలు ఉతికి, ఇస్త్రీ చేసుకుని వస్తే మనం వాటిని వేసుకుని తిరుగుతున్నాం . మనం వేసిన మురికి గుడ్డలను వాష్ చేసి, ఐరన్ చేసుకుని వాళ్లు తీసుకొస్తే, ఆ డ్రస్ వేసుకుని మనం ఇక్కడ లీడర్ల మాదిరిగా వుంటాం. You should have come under Rule-70, I would have allowed it.

శ్రీ చేరుపల్లి సీతారాములుః ఏదీ చర్చకు రావడం లేదు కదా సార్! దీని మీద కొంచెం చర్చించడం మంచిది .

ఉ.10.10

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ( శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం ) ః అధ్యక్షా, ఇప్పుడు తమరు వెలిబుచ్చిన సెంటిమెంట్ విషయమే ప్రధాన అంశంగా ఈ సభ పరిశీలించాలని తమ ద్వారా కోరుతున్నాను. రజకులు లేకపోతే సమాజంలో నాగరికత లేని పరిస్థితి ఉన్నది. కానీ, ఇంత ఆధునిక

ప్రపంచీకరణ జరిగిన తరువాత కూడా వారిపై సాంఘిక బహిష్కరణలు అన్యాయంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలైన ఇటు ఉత్తరాంధ్రా, అటు ఉత్తర తెలంగాణా ప్రాంతాలలో రజక సంఘం వారు సేకరించిన సమాచారం ప్రకారం సాంఘిక బహిష్కరణలు జరుగుతున్నాయి. ఆయా కుటుంబాలను సామాన్యులు కొనుక్కోనివ్వరు. బట్టలు, తిండి అందనివ్వరు. అంటే, వారు దాసోహం అనేటటువంటి పరిస్థితి కల్పిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ఏ విధంగా తీసుకురావడం జరిగిందో, రజకుల విషయంలో కూడా వారిపై అత్యాచారాలను నిరోధించడానికి, అత్యాచారాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షంచడానికి సమగ్ర చట్టాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావాలి. రజక సంఘం వారు సేకరించిన సమాచారాన్ని చిన్న బుక్‌లెట్ రూపంలో వేయడం జరిగింది. దీనిని తమరి దృష్టికి తీసుకువస్తున్నారు. దయచేసి తమరు దానిని పరిశీలించి, రజకసమస్యలపై జోక్యం చేసుకోవాలని కోరుతున్నారు.

MR. CHAIRMAN: Now Question Hour. Question No.12. Chukka Ramaiah Garu, please put your question.

## భాగస్వామ్య సదస్సు-2012

ప్రశ్న నెం.5915 (12)

సర్వశ్రీ ఎస్. జగదీశ్వర రెడ్డి, చుక్కా రామయ్య, జల్లి విల్సన్, ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షించడానికి జనవరి 11 నుండి 13వ తేదీవరకు హైదరాబాదులో 2012-భాగస్వామ్య సదస్సును నిర్వహించిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చిన దేశాల సంఖ్య ఎంత, పెట్టుబడి పెట్టాలని ప్రతిపాదించిన మొత్తం ఎంత?

ఇ) ఉపాధి పొందే వ్యక్తుల సంఖ్య ఎంత?

గౌరవనీయులైన భారీ పరిశ్రమలు, చక్కెర, వాణిజ్య, ఎగుమతుల అభివృద్ధి శాఖ మంత్రి

**(డా. జె. గీతారెడ్డి )**

అ) అవునండీ.

భారతీయ పరిశ్రమల సమాఖ్య, కేంద్ర ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన 18వ భాగస్వామ్య సదస్సుకు ఆంధ్రప్రదేశ్ ఆతిథ్యం ఇచ్చింది. దేశీయ, విదేశీ పెట్టుబడుల విషయంలో ఆంధ్రప్రదేశ్‌ను ఒక ఆకర్షణీయమైన గమ్యస్థానంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించింది.

ఆ) ఆంధ్రప్రదేశ్‌లో రూ.83,883.68 కోట్ల పెట్టుబడితో 12 దేశాలు 20 ప్రాజెక్టులను స్థాపించాలని ప్రతిపాదించాయి.

ఇ) దాదాపు 1,29,906 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పించడమవుతుంది.

శ్రీ చుక్కా రామయ్య ( వరంగల్, ఖమ్మం, నల్గొండ ) : అధ్యక్షా, ఇది చాలా కీలకమైన, ప్రధానమైన అంశం. దీనిమీద మూడు సప్లిమెంటరీలను నేను తమద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

మొదటిది - గతంలో సి.ఐ.ఐ నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో ఎంతమంది పాల్గొన్నారు, ఎన్ని అగ్రిమెంట్లు జరిగాయి, ఎంత పెట్టుబడి పెట్టబడింది, ఎన్ని పెట్టుబడులు వెనక్కి వెళ్లిపోయాయి అనే విషయాలు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

రెండవది - ఈ పరిస్థితులలో మంత్రిగారు చెప్పిన ప్రకారం రూ. 83,883.68 కోట్లు పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. 217 కంపెనీలు వచ్చాయని అన్నారు. ఇందుకు ప్రభుత్వం ఏ హామీలు ఇచ్చింది? ప్రభుత్వ స్థాయిలో ఏ కంపెనీకైనా అదనపు రాయితీలు ఇచ్చారా? అలా ఎన్ని కంపెనీలకు రాయితీలు ఇచ్చారు? ఫలితంగా మన రాష్ట్రానికి గానీ, ఆయా ప్రాంతాలకు గానీ చేకూరే లాభం ఏమిటి? రాష్ట్రానికి ఒక పారిశ్రామిక పాలసీ ఉన్నదా? తెలిసిన వారికి ఒకరకంగా, తెలియని వారికి ఒక రకంగా ఈ ప్రభుత్వం ప్రవర్తిస్తున్నది. పరిశ్రమల స్థాపన విషయంలో ప్రభుత్వం యొక్క పారిశ్రామిక విధానాన్ని స్పష్టంగా తెలియపరచాలని తమ ద్వారా కోరుతున్నాను.

మూడవది- రిలయన్స్ కంపెనీ వారు బిపిఎల్ కంపెనీకి తమ షేర్లను అమ్ముకొన్నారు. కేంద్ర ప్రభుత్వం దానిని ఒప్పుకున్నది. ప్రజలకు ఇచ్చిన హామీలను ఎంతవరకూ పూర్తిచేశారనే విషయాన్ని చెప్పవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జల్లి విల్సన్ ( అసెంబ్లీ ) : అధ్యక్షా, మన రాష్ట్రంలో స్థాపించబడే పరిశ్రమల విషయంలో కేంద్రం నుండి ఎన్ని వస్తున్నాయి, రాష్ట్రం నుండి మనకి ఇందులో ఎన్ని ఉన్నాయనే విషయాన్ని చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే, ఒక్కొక్క పరిశ్రమకు భూమి కేటాయింపు ఎంత చేశారు? దాదాపు 68వేల ఎకరాలు అని పత్రికలలో వస్తున్నది. అసలు ఇన్ని పరిశ్రమలకు ఇంత భూమి అవసరమా? కేంద్రప్రభుత్వ భూ పంపిణీ విధానం ప్రకారం చేస్తున్నారా, లేదా? అనేది తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. 1, 29, 906 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పించడమవుతోందని అన్నారు. ఇది మొత్తం గంపగుత్తగా కలిపి వేశారు. ఇందులో ప్రత్యక్షంగా ఎన్ని ఉన్నాయి, పరోక్షంగా ఎన్ని ఉన్నాయనే సంఖ్య చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఇందులో రిజర్వేషన్ విధానం ఉన్నదా? ప్రైవేటులోగానీ, పబ్లిక్‌లో గానీ దీనికి మొత్తం ప్రభుత్వ వాటా ఉన్నది కాబట్టి, ఎస్సీ, ఎస్టీలకు ఖచ్చితంగా వాటా చెందాలి కాబట్టి వారికి రిజర్వేషన్ వాటా వర్తింప చేస్తున్నారా లేదా అనేది చెప్పవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నా ను.

డా. జె. గీతారెడ్డి ( జహీరాబాద్) ః గౌరవ సభ్యులు శ్రీ చుక్కా రామయ్యగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా గతంలో 2001, 2003, 2004 సంవత్సరాలలో మూడు సదస్సులు జరిగాయి. ఈ మూడు సదస్సులు తెలుగుదేశం పార్టీ హ యాంలో జరిగాయి. ఈ మూడు సదస్సుల పెట్టుబడులను క్రోడీకరిస్తే మొత్తం 130 ప్రపోజల్స్ రావడం జరిగింది. దానికి మొత్తం ఇన్వెస్ట్‌మెంట్స్ రూ.53,500కోట్లు. So, this is the past history. 130 ప్రపోజల్స్‌లో కేవలం 54 ప్రపోజల్స్ అమలయ్యాయి, మిగిలినవి వెనక్కి వెళ్లిపోయాయి.

రాయితీలు, పాలసీ విషయం గురించి సభ్యులు అడిగారు. అందుకు సమాధానంగా – మొన్ననే వారు ఒప్పందాలకు ముందుకు రావడం జరిగింది. I think little history is necessary regarding Summit. దాదాపు 9 సంవత్సరాల తరువాత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిగారి ఆధ్వర్యంలో మొట్టమొదటి సదస్సు జరుపుకోవడం జరిగింది. జనవరి 11 నుండి, 13 వరకు ఈ సదస్సు జరిగింది. It is not Andhra Pradesh specific నేను సభ్యులకు తెలియపరచేదేమంటే, ఇందులో కొంతమంది కన్‌ఫ్యూజ్ అవుతారు. గుజరాత్‌లాగా, కర్నాటకలాగా చేశారా అని అనుకుంటారు. కానీ, Confederation of Indian Industry, ఇలాంటి సదస్సులను ప్రతి రాష్ట్రంలోనూ ఏటేటా పెట్టడం జరుగుతున్నది. 18వ సారి వారు నిర్వహించేటప్పుడు మన రాష్ట్రాన్ని అడిగితే శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిగారు ఒప్పుకోవడం జరిగింది. ఆ విధంగా సి.ఐ.ఐ. వారు, మినిస్ట్రీ ఆఫ్ కామర్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు కలిపి చేయడం జరిగింది. మనది ఆతిథ్యమిచ్చే రాష్ట్రం. హోస్ట్ స్టేట్‌గా మాగ్జిమమ్ పెట్టుబడులను ఆకర్షించడానికి పెద్ద ఎత్తున అధికారులు కూడా ప్రయత్నాలు చేసి, ఒకేసారి ఇన్ని పెట్టుబడులను తీసుకువచ్చి మనం చరిత్ర సృష్టించుకున్నాము. ప్రస్తుతం అనేక సమస్యలతో కూడిన మన రాష్ట్రంలో దాదాపు 234 పెట్టుబడులు రావడమనేది ఒక పెద్ద అఛీవ్‌మెంట్‌గా చెప్పుకోవచ్చు. అదే కాకుండా సి..ఐ.ఐ వారు స్వయంగా వ్రాయడం కూడా జరిగింది. ఇన్ని దేశాలు ఈ సదస్సుకు రావడం ఇదే మొదటిసారి. మొత్తం 42 దేశాల ప్రతినిధులు ఈ సదస్సుకు రావడం జరిగింది. అలాగే, 14 మినిస్టీరియల్ డెలిగేషన్స్ రావడం జరిగింది. సింగపూర్ మాజీ ప్రధాని గోచాంగ్ థాంగ్ వచ్చారు. He is still considered as Emeritus/Senior Prime Minister. యునైటెడ్ స్టేట్స్ యొక్క ఫార్మర్ డిఫెన్స్ సెక్రటరీ, విలియమ్ గోయెన్ వచ్చారు. అలాగే, ఇండోనేషియా, శ్రీలంక, కువైట్, యు.ఏ.ఇ., ఆఫ్గనిస్తాన్ నుండి ఇండస్ట్రీస్ మరియు ట్రేడ్ మినిస్టర్స్ రావడం ఇదే మొదటిసారి అని సి.ఐ.ఐ చెప్పడం జరిగింది. విలియమ్ గోయెన్ గారు కూడా ఇది చాలా ఇంట్రెస్టింగ్, సక్సెస్‌ఫుల్‌గా జరిగిన సదస్సు అని స్వయంగా లెటర్ వ్రాయడం జరిగింది. అసోచామ్ అనే అసోసియేషన్ కూడా సర్వే చేసినప్పుడు పెట్టుబడుల విషయంలో 5వ స్థానంలో ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్, ప్రస్తుతం 3వ స్థానానికి చేరిందనే విషయాన్ని చెప్పడం జరిగింది. ఈ విధంగా మన రాష్ట్రం పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించేవిధంగా ముందుకు వెడుతున్నది. బ్రేక్ –అప్ కూడా ఇవ్వాలంటే 234 ఇన్వెస్ట్‌మెంట్స్‌లో 118

పరిశ్రమలు ఉన్నాయి. ఆ తరువాత 89 ఎనర్జీకి సంబంధించి ఉన్నాయి. అదే విధంగా టూరిజమ్, ఐ.టీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటివి ఉన్నాయి.

ఉ.10.20

ఈ విషయంలో రిలయన్స్ కంపెనీకి సంబంధించిన ఎటువంటి సమాచారం మా దగ్గర లేదు.

సభ్యులు శ్రీ చుక్కా రామయ్యా గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా కొన్ని కంపెనీలు ఈ మధ్యనే ఎం.ఒ.యులను కుదుర్చుకోవడం జరిగింది. ఈ ప్రక్రియ యింకా ప్రాథమిక స్థాయిలోనే ఉంది. ప్రతీ ఐదు సంవత్సరాలకు ఒక క్రొత్త పాలసీ వస్తుంది. 2010-15 సంవత్సరాలకు సంబంధించిన పాలసీ ద్వారా వారికి ప్రోత్సాహకాలు యివ్వడం జరుగుతుంది. దేశంలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాలసీ మంచి పాలసీ అని ఆకర్షితులై అనేక కంపెనీలు మన రాష్ట్రానికి రావడం జరుగుతుంది. నిన్ననే బి.డి.ఎల్. కంపెనీ రెండు యూనిట్లను, సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్ సంస్థలు కూడా మన రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పడానికి శంకుస్థాపన చేయడం జరిగింద ని సభకు సంతోషంగా తెలియజేస్తున్నాను.

సభ్యులు శ్రీ జల్లి విల్సన్ ఆ కంపెనీలకు భూమిని కేటాయించడం జరిగిందని చెప్పారు. ఈ ప్రక్రియ యింకా ప్రాథమిక స్థాయిలోనే ఉంది గానీ వారికి ఎంత భూమి కేటాయించాలనే విషయం యింకా ప్రస్తావనకు రాలేదు. About 30000 jobs are projected through direct employment under Foreign Direct Investment while 100000 jobs are projected through indirect mode. This is possible, only as and when the Companies are set up and that is what, I wish to inform the Hon'ble Members here.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, ఈ సమ్మిట్‌లో విశాఖపట్నం స్టీలు ప్లాంటుకు సంబంధించి రూ. 30 వేల కోట్ల నుంచి రూ. 40 వేల కోట్ల వరకూ పెట్టుబడి కోసం ప్రతిపాదనలొచ్చాయని వాటిని పరిశీలిస్తున్నామనే విధంగా చెప్పారు. ఆ వివరాల గురించి తెలియజేయవలసిందిగా గౌరవ మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ బి.మోహన్‌రెడ్డి ( మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ): అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ పరిశ్రమల రంగంలో పెట్టుబడులు వస్తున్నాయని చెప్పారు. పెద్ద పరిశ్రమలకు విద్యుత్ కోత లేకుండా ఏమైనా ప్రత్యేక ప్యాకేజి ఉన్నదా? రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి దిశలో పయనిస్తోందని మంత్రిగారు చెబుతున్నారు. చాలా సంతోషం. మూత పడ్డ పరిశ్రమల సంఖ్యను బట్టి మన రాష్ట్ర

పారిశ్రామిక రంగం ఏ పరిస్థితిలో ఉందో మనకు తెలుస్తుందని, మూత పడిన పరిశ్రమల సంఖ్యను తెలియజేయవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, ఇంతకు ముందు జరిగిన ఒప్పందాలలో 53 కంపెనీలు ముందుకు రాలేదని చెప్పారు. వారు ఎందుకు రాలేదు? అధికారులయొక్క సహకారం లేక వారు రాలేదా? లేక వారంతట వారే ఒప్పందంలోని నిబంధనలను ఉల్లంఘించి రాలేదా? దానికి గల కారణాలను తెలియజేయవలసిందిగా మంత్రిగారిని తమరి ద్వారా అడుగుతున్నాను. రెండవ విషయం, రిలయన్స్ కంపెనీ గురించి వారి వద్ద ఎటువంటి సమాచారం లేదని మంత్రిగారు చెప్పడం చాలా ఆశ్చర్యకరంగా ఉంది. ఈ విషయం గురించి టెలివిజన్‌లో చూసి నేను సభకు రావడం జరిగింది. ఎంత మొత్తానికి అమ్మారు? ఆ కంపెనీకి ఎంత లాభం వచ్చింది? 30% లాభం వచ్చిందని చూపించారు. దానిని బ్రిటీష్ పెట్రోలియం కంపెనీకి అమ్మారని చెబుతున్నారు. ప్రభుత్వం కంపెనీల యొక్క లాభం గురించి మాత్రమే చూస్తుంది. ప్రజల యొక్క యోగక్షేమాల గురించి కూడా పట్టించుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది కాబట్టి ఎంతవరకూ ఆ బాధ్యతను ప్రభుత్వం నిర్వర్తిస్తున్తోందని మంత్రిగారిని తమరి ద్వారా అడుగుతున్నాను.

శ్రీమతి జె.గీతారెడ్డి : అధ్యక్షా, సభ్యులు శ్రీ బి. మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్తు సరఫరా గురించి అడుగుతున్నారు. అది ఎనర్జీ శాఖ మంత్రిగారికి సంబంధించిన విషయం. నేను పరిశ్రమల మంత్రిగా పరిశ్రమల గురించి, ప్రశ్నకు సంబంధించిన ఆ సమ్మిట్ గురించి సమాధానం చెప్పగలను. విద్యుత్తు కోతల గురించి వేరే మంత్రిగారు మాట్లాడవలసి ఉంది.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రిగారూ, విద్యుత్ కోతల వల్ల ఎన్ని కంపెనీలు మూతపడ్డాయని సభ్యులు శ్రీ మోహన్ రెడ్డి అడిగారు.

DR. J. GEETHA REDDY: Sir, I do not have those figures. నేడు సమ్మిట్ గురించి చర్చించడానికి సభలో ప్రశ్న వచ్చింది. ఆ సమ్మిట్‌కి సంబంధించిన ప్రశ్నలను సభ్యులను అడగమనండి. నేను సమాధానం చెప్పగలను. విద్యుత్ సరఫరా సరిగా లేక పాత కంపెనీలు ఎన్ని మూతపడ్డాయని సభ్యులు అడగాలనుకుంటే. We are only at the stage of Memorandum of Understanding and the Agreement. (Addressing Sri B. Mohan Reddy) If you come in a different form, I will ask the Hon'ble Minister concerned who is looking after Energy Department, to reply on that.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు ( అసెంబ్లీ ) : అధ్యక్షా, పరిశ్రమలకు ప్రధానంగా కరెంటు లేకుండా పారిశ్రామిక రంగం యొక్క అభివృద్ధి ఎలా సాధ్యం అవుతుంది? పరిశ్రమలకు, విద్యుత్తుకు

సంబంధంలేదని మంత్రిగారు చెబుతున్నారు. ప్రభుత్వం  చిన్న తరహా పరిశ్రమలకు నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా చేయాలని  ఇందిరా పార్కు వద్ద చిన్న తరహా పరిశ్రమల యజమానులు  నిరాహారదీక్ష చేస్తున్నారు. రాష్ట్రంలో పెద్ద తరహా పరిశ్రమలు యజమానులు కూడా విద్యుత్తు సరఫరా సరిగా లేక దారుణమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. గుజరాత్ రాష్ట్రంలో నేడు పవర్ కట్ లేదు.   గుజరాత్ మరియు కర్నాటక లాంటి రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమలకు కరెంటు కోతలు లేకుండా ఎటువంటి చర్యలు తీసుకున్నారో అటువంటి చర్యలను మన రాష్ట్ర ప్రభుత్వం కూడా తీసుకుంటే మన రాష్ట్రంలో పారిశ్రామిక రంగం కూడా ఎంతో అభివృద్ధి చెందుతుంది. భారీ పరిశ్రమల శాఖ ప్రభుత్వ పరంగా ఏమి చర్యలు తీసుకుంటుందో తెలియజేయవలిసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. ఎం. గేయానంద్ ( అనంతపూర్, కడప, కర్నూలు ) : అధ్యక్షా, ఇటువంటి సమ్మిట్‌లు జరిగినపుడు మాలాంటి వెనుకబడ్డ ప్రాంతం నుంచి వచ్చిన వాళ్లం, మాకైమైనా దీని వల్ల ప్రయోజనం కలుగుతుందా అని ఆలోచిస్తూంటాము. హైదరాబాదులో జరిగిన ఈ సమ్మిట్‌లో రాయలసీమకు చెందిన వెనుకబడిన ప్రాంతాలకు పరిశ్రమలు రావడానికి ఎన్ని ప్రతిపాదనలు వచ్చాయి? వాటిని ప్రాసెస్ చేయడం జరుగుతుందా అని అడుగుతున్నాను.  అనంతపూర్ జిల్లాకు ఇప్పటికే దాదాపు రూ. 25 వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో పరిశ్రమలు వస్తాయని చెప్పారు. కానీ ఒక్క పరిశ్రమ కూడా ఇంతవరకూ రాలేదు.  దీనికి సంబంధించిన వివరాలను తెలియజేయవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి  ( స్థానిక సంస్థలు ) : అధ్యక్షా, తెలంగాణ ప్రాంతం వెనుకబడ్డ ప్రాంతం. తొమ్మిది సంవత్సరాల తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రాంతం పరిశ్రమలను స్థాపించడానికి పెట్టుబడులను ఆకర్షస్తోంది. తెలంగాణ ప్రాంతంలో ఎన్ని పరిశ్రమలు వస్తున్నాయి? ఖమ్మం జిల్లాలోని బయ్యారంలో కూడా ఒక పరిశ్రమను స్థాపిస్తే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి జె.గీతారెడ్డి : అధ్యక్షా, సభ్యులు శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు చిన్న తరహా పరిశ్రమల యజమానులు స్ట్రైక్ చేస్తున్నారు, వారికి  రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తుందని అడిగారు. నేను ఈ విషయం గురించి యింతకు ముందు ప్రెస్ వారి సమక్షంలో కూడా మాట్లాడడం జరిగింది. కొంతమంది సభ్యులు నా శాఖ చిన్న తరహా పరిశ్రమల శాఖ అని అనుకుంటున్నారని వారికి క్లారిఫై చేస్తున్నాను.  నేను  భారీ పరిశ్రమలశాఖ మంత్రిని. చిన్న పరిశ్రమల యజమానులు నష్టాలను ఎదుర్కొని  వారు  రోడ్డుమీద పడకూడదనే ఉద్దేశ్యంతో వాళ్లను పిలిపించి, అధికారులందరితో  సమావేశపరచి మాట్లాడినపుడు నిజంగానే వారు కొంత ఎమోషనల్‌గా ఫీలయ్యారు.  వాళ్ల సమస్యలను నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి

తీసుకువెళ్లగానే ఆయన వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి అసెంబ్లీలో ప్రకటించాలని ఒక స్టేట్‌మెంట్‌ను కూడా తయారు చేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డిగారి ఆధ్వర్యంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం చిన్న తరహా పరిశ్రమల యజమానుల సంక్షేమం కోసం ఎంత ఖర్చయినా ఫర్వాలేదు, వారిని ఆదుకోవాలనే మానవతా దృక్పథంతో చిన్న తరహా పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం దాదాపు రూ. 200 కోట్లు మంజూరు చేయడానికి సిద్ధపడింది. ఎందుచేతనంటే భారీ పరిశ్రమల యాజమానులు విద్యుత్ యూనిట్ ధర ఒక్కంటికి రూ. 9 లు ఖర్చు చేస్తామని చెప్పారు. చిన్న పరిశ్రమల యాజమానులకు ఆ విధంగా కొనే స్థోమత లేదు కాబట్టి వారికి కావలసిన విద్యుత్తును రాష్ట్ర ప్రభుత్వమే రూ. 200 కోట్లు ఖర్చు చేసి కొనే విధంగా ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకోవడం జరిగిందని సభకు తెలియజేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుంచి కరతాళ ధ్వనులు)

ఈ విధంగా అన్ని రంగాల వారిని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటూ ముందుకు వెళుతుందని సభకు తెలియజేస్తున్నాను.

ఉ.10.30

డాక్టర్ జె.గీతారెడ్డి : అధ్యక్షా, డా.గేయానంద్‌గారు అడిగిన ప్రశ్నను మరొకసారి తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

డాక్టర్ ఎం.గేయానంద్ : ఈ సమ్మిట్ ద్వారా వెనుకబడిన ప్రాంతాలలో ఏవైనా పరిశ్రమలు వస్తున్నాయా? వాటి వివరాలేమిటి.

డాక్టర్ జె.గీతారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు వైజాగ్ స్టీల్ ప్లాంట్ గురించి కూడా ఒక ప్రశ్న వేశారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను రు.42500 కోట్ల పెట్టుబడితో విస్తరించడం జరుగుతోంది. 6.3 మిలియన్ యం.టి.పి నుండి 11.0 యం.టి.పి వరకు వెళుతోంది. ఇక్కడ కూడా ఒక 50000 ఉద్యోగాలు భర్తీ చేయడం జరుగుతుంది. ఇకపోతే రిలయన్స్ విషయం కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినది. అది మా శాఖ పరిధిలోకి రాదు.

బ్రేకప్ విషయం పరిశీలిస్తే కర్నూలులో 22, కడపలో 10, అనంతపురంలో 38 పరిశ్రమలు వస్తున్నాయి. వాటిలోఉద్యోగల భర్తీ కూడా ఉంటుంది. మొత్తం రాయలసీమ రీజియన్‌లో 85

యూనిట్స్, తెలంగాణా రీజియన్‌లో 75 యూనిట్స్ వస్తున్నాయి. అయితే తెలంగాణా ప్రాంతంలో రు.1,37,094 కోట్లు, రాయలసీమ ప్రాంతంలో రు.1,00,340 కోట్లు పెట్టుబడి పెట్టగా, 977 కిలోమీటర్ల అతి పొడవైన సముద్ర తీర ప్రాంతం ఆంధ్రా ప్రాంతంలోనే ఉండడం, ఇది ఇండియాలోనే రెండవ పొడవైన తీరప్రాంతం అవడం వల్ల పెట్టుబడులు ఎక్కువగా ఆంధ్రాకు వెళ్తున్నాయి. తెలంగాణా రీజియన్‌కు 21 శాతం, రాయలసీమ రీజియన్‌కు 15 శాతం, ఆంధ్రా రీజియన్‌కు 63 శాతం పెట్టుబడులు వెళ్తున్నాయి.

శ్రీ సింగం బసవపున్నయ్య ః అందరం ఒకే ఊరి వాళ్ళము, ఒకే చోట ఉండేవాళ్ళము తెలంగాణ, రాయలసీమ అని అనకుండా జిల్లా వారీగా చెబితే బాగుంటుంది.

శ్రీమతి జె.గీతారెడ్డి ః 23 జిల్లాలు ఉన్నాయి. అవసరమైతే సభ్యులకు ఆ వివరాలు పంపిస్తాను.

(సభ్యులు శ్రీ చుక్కా రామయ్య, శ్రీ పి.జె చంద్రశేఖర్‌లు మాట్లాడడానికి అవకాశమివ్వాలని గౌరవ చైర్మన్‌ను కోరసాగారు)

మిస్టర్ చైర్మన్ ః ఇంకా అరగంట మాత్రమే ఉంది. రామయ్యగారూ మీరు సమయం విలువైనదని అర్థం చేసుకుంటారనుకుంటాను. You have given all statement. How long, you can question this way? శర్మగారు అడిగారు ఇవ్వలేదు. Everything cannot be discussed here. ఒక గంటలో పది ప్రశ్నలు, ఇంకా 25 నిమిషాల సమయంలో తొమ్మిది ప్రశ్నలు పూర్తి కావాలి.

(అంతరాయం)

శ్రీ చుక్కా రామయ్య ః కొన్ని లక్షల బిలియన్స్‌కు సంబంధించింది. రాష్ట్ర ప్రయోజనాలను ఎవరు కాపాడాలని అడుగుతున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావు ( అసెంబ్లీ ) ః వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో రు.42000 కోట్ల పెట్టుబడులకు ప్రతిపాదనలు వస్తున్నాయని అంటున్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణలో భాగంగానా, లేక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విస్తరణలో భాగంగా వస్తున్నాయా? అనేది ఒక సింపుల్ సమాధానం చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః వైజాగ్ స్టీల్‌ప్లాంట్ గురించి ప్రశ్న అడిగితే ఏమని సమాధానం చెప్తారు. దేనికి సంబంధించి ఉంటే దానిగురించి మాత్రమే సభ్యులు అడగాలి. దేశంలో సమస్యలు అన్నీ ఒక గంటలో అయిపోతాయా? దేశంలో చాలా సమస్యలు ఉన్నాయి. I have to distribute the time for every question, for other Members too.

<u>**చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్లు**</u>

**ప్రశ్న నెం.6164 (19)**

సర్వశ్రీ పోట్ల నాగేశ్వర రావు, వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి, మెట్టు గోవింద రెడ్డి, ఎం.ఎల్.సిలు.,

**గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;**

అ) మిడ్-వెస్ట్, జింపెక్స్, పల్లవ రెడ్ కంపెనీల క్రింద వున్న చీమకుర్తి గెలాక్సీ గ్రానైటు కౌలుదారు కంపెనీల తప్పుడు లెక్కల కారణంగా ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థకు నష్టం వస్తున్న విషయం వాస్తవమేనా ;

ఆ) లీజులు మంజూరైనప్పటి నుండి ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ తన వాటాగా పొందిన సంవత్సరం వారీ ఆదాయ వివరాలు ఏమిటి ;

ఇ) అవకతవకలను గుర్తించేందకు ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ తీసుకున్న చర్య ఏమిటి ?

**సమాధానం**

**గౌరవనీయులు గనులు, భూగర్భ శాఖ మంత్రి**
**(శ్రీమతి గల్లా అరుణకుమారి)**

అ) లేదండీ.

ఆ) వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పోట్ల నాగేశ్వర రావు, ఇతర ఎంఎల్‌సిలు ఇచ్చిన శాసనపరిషత్తు ప్రశ్న నెం.6164కు సమాధానంగా చీమకుర్తి ప్రాజెక్టులో వున్న జాయింట్ వెంచర్ కంపెనీల నుండి ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ సంవత్సరం వారీగా ఆదాయ వివరాలను తెలిపే పట్టిక.

**1. ఆంధ్రప్రదేశ్ గ్రానైట్ (మిడ్‌వెస్ట్) ప్రైవేట్ లిమిటెడ్.**

| వరుస సంఖ్య | సంవత్సరం | చెల్లించిన ప్రతిఫలం (రూ. కోట్లలో) |
|---|---|---|
| 1. | 2007-2008 | 0.98 |
| 2. | 2008-2009 | 2.92 |
| 3. | 2009-2010 | 2.76 |
| 4. | 2010-2011 | 6.46 |
| 5. | 2011-2012 | 11.00 |
| | మొత్తం | 24.12 |

**2. ఆలియన్స్ ఏపి బ్లాక్ గెలాక్సీ గ్రానైట్ ప్రైవేట్ లిమిటెడ్.**

| వరుస సంఖ్య | సంవత్సరం | చెల్లించిన ప్రతిఫలం (రూ. కోట్లలో) |
|---|---|---|
| 1. | 2007-2008 | 0.26 |
| 2. | 2008-2009 | 1.22 |
| 3. | 2009-2010 | 6.25 |
| 4. | 2010-2011 | 2.78 |
| 5. | 2011-2012 | 3.39 |
| | మొత్తం | 13.90 |

**3. పల్లవ రెడ్ గ్రానైట్ ప్రైవేట్ లిమిటెడ్**

| వరుస సంఖ్య | సంవత్సరం | చెల్లించిన ప్రతిఫలం (రూ. కోట్లలో) |
|---|---|---|
| 1. | 2007-2008 | ---- |
| 2. | 2008-2009 | 1.20 |
| 3. | 2009-2010 | 1.73 |
| 4. | 2010-2011 | 1.39 |
| 5. | 2011-2012 | 2.86 |
| | మొత్తం | 7.18 |

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు ( స్థానిక సంస్థలు ) ః అధ్యక్షా, ఎపియండిసి ద్వారా జాయింట్ వెంచర్‌గా ఎన్ని బ్లాక్స్‌లో చీమకుర్తి గ్రానైట్స్ అలాట్ అయింది? ఇంతకుముందు ప్రభుత్వాలు చేసిన విధానాలేమిటి? ప్రస్తుత ప్రభుత్వం కేటాయింపులో చేసిన విధానాలేమిటి? అలాగే మీరు టెండర్ల ద్వారా, ఓపెన్ బిడ్డింగ్ ద్వారా ఈ జాయింట్ వెంచర్స్ కేటాయింపు చేశారా? లేదా సెలక్షన్ ద్వారా కేటాయింపు చేయడం జరిగిందా? గత ప్రభుత్వ విధానానికి, ఈ ప్రభుత్వ విధానానికి వచ్చిన తేడా వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన ఆదాయ నష్టమెంత? అలాగే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రస్తుత ఒప్పందాలవల్ల హైకోర్టులో, సుప్రీంకోర్టులో ఎన్ని కేసులు జరిగాయి? ఆ కేసుల వల్ల ప్రభుత్వం నష్ట పోయిన అంశాలను వివరించాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డాక్టర్ జె.గీతారెడ్డి ః అధ్యక్షా, గతంలో పిలిచిన టెండర్ ప్రకారం లీజు జాయింట్ వెంచర్ కంపెనీకి ట్రాన్స్‌ఫర్ కాగా, ప్రస్తుతం లీజులో కేవలం ఎపియండిసి సభ్యులను తీసుకుంది. ఈక్విటీ షేర్ కేపిటల్ గతంలోని ఒప్పందం ప్రకారం ఇరవై అయిదు లక్షల నుండి ఒక కోటి అరవై ఐదు లక్షలకు పెంపు చేయాల్సి ఉంది. ప్రస్తుత ఒప్పందం ప్రకారం ఐదు కోట్ల నుండి పది కోట్లకు పెంచడం జరిగింది. మొదటి ఒప్పందం ప్రకారం ఎపియండిసికి 26 శాతం కింద రు.42,90,000 ఫ్రీ ఈక్విటీ కేపిటల్‌గా

ఉండగా, ప్రస్తుతం పది కోట్లలో అంటే 11 శాతం కింద రూ. 1,10,000 కోట్లు ఈక్విటీ కింద ఉంది. దీనివల్ల ఎపియండిసికి హయ్యర్ డివిడెండ్ వస్తుందని తెలియజేస్తున్నాను.

మొదటి ఒప్పందం ప్రకారం సంవత్సరానికి హెక్టారుకు 100 క్యూబిక్ మీటర్ల నుండి 300 క్యూబిక్ మీటర్లు ఉత్పత్తి చేయాల్సి ఉంది. అయితే ప్రస్తుత ఒప్పందంలో సంవత్సరానికి హెక్టారుకు 500 క్యూబిక్ మీటర్లు ఉత్పత్తి చేయాలి. దీనివల్ల ఎపియండిసికి కనీస అస్యూర్డ్ ఆదాయం ఎక్కువగా వస్తుందని చెప్పడానికి సంతోషిస్తున్నాను. ఎపియండిసికి కొత్త జాయింట్ వెంచర్ల ద్వారా సంవత్సరానికి మినిమం అస్యూర్డ్ కన్సిడరేషన్ కింద పదికోట్ల ఇరవై ఐదు లక్షల రాబడి వస్తోంది. ప్రస్తుత ఒప్పందంలో జాయింట్ వెంచర్ కంపెనీలు రెండు సంవత్సరాలలోగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలనే నిబంధన ఉన్నందున స్థానికులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయి. గత ఒప్పందంలో రాబ్లాక్‌ల అమ్మకం, ఎగుమతులపై ఎటువంటి పరిమితి లేదు. ప్రస్తుతం కంపెనీలు రాబ్లాక్‌ను ప్రాసెస్ చేసి వేల్యూ యాడెడ్ ఉత్పత్తులను ఎగుమతి చేయాలి. ఉత్పత్తులలో 20 శాతాన్ని స్థానిక పరిశ్రమలకు ఇవ్వాలనే నిబంధన కూడా విధించడం జరిగింది.

ఉ. 10.40 డిపిఎల్/వై.ఎ.

అదేవిధంగా, ఈ నష్టాలు, లాభాల గురించి గౌరవ సభ్యులు అడిగారు. మిడ్-వెస్ట్ కంపెనీకి 2007-08లో రూ.98 లక్షలు; 2008-09లో రూ.2కోట్ల,92 లక్షలు; 2009-10లో రూ.2కోట్ల,76 లక్షలు; 2010-11లో రూ.6కోట్ల,46 లక్షలు; 2011-12లో రూ.11కోట్లు లాభాలు వస్తున్నాయి. జింపెక్స్ కంపెనీకి సంబంధించి 2007-08లో రూ.26 లక్షలు, 2008-09లో రూ. 1 కోటి,22 లక్షలు; 2009-10లో రూ.6 కోట్ల, 25 లక్షలు; 2010-11లో రూ.2కోట్ల,78 లక్షలు; 2011-12లో రూ. 3 కోట్ల,39 లక్షలు వచ్చాయి. టర్నోవర్ క్రింద 2007-08లో రూ.1 కోటి,64 లక్షలు; 2008-09లో రూ.6 కోట్ల25 లక్షలు; 2009-10లో రూ.9కోట్ల, 37 లక్షలు; 2010-11లో 7కోట్ల, 77 లక్షలు.. ఈ విధంగా చూసుకుంటే మొత్తం రూ.20 కోట్ల చొప్పున జింపెక్స్ కంపెనీకి నష్టం వచ్చింది.

అదేవిధంగా, పల్లవ గ్రానైట్స్‌కు సంబంధించి 2008-09లో రూ.1 కోటి, 20 లక్షలు; 2009-10లో రూ.1 కోటి, 73 లక్షలు; 2010-11లో 1 కోటి, 39 లక్షలు; 2011-12లో రూ. 2 కోట్ల 86 లక్షల చొప్పున ఈ కంపెనీ లాభాలలో నడుస్తోంది.

ఆ తరువాత ఈ కంపెనీలను ఏ విధంగా ఎంపిక చేశారని గౌరవ సభ్యులు అడగడం జరిగింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం 04-10-2005న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సెక్రటరీ, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ ఛైర్మన్‌గా, విసి అండ్ ఎం.డి. ఏపిఎండిసి కన్వీనర్‌గా, ఫైనాన్స్ సెక్రటరీ, ఏపిఐఐసి విసి అండ్ ఎం.డి. మైన్స్

డైరెక్టరును సభ్యులుగా ఒక హై పవర్ కమిటీని నియమించింది. ఈ హై పవర్ కమిటీ వరంగల్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టరు శ్రీ వై.వి. రావు గారు, ఐబిఎం రీజనల్ కంట్రోలర్ ఆఫ్ మైన్స్ శ్రీ థీవ్ గారు, ఏపిఎండిసి విసి అండ్ ఎం.డి. శ్రీ రాజగోపాల్‌తో ఒక టెక్నికల్ కమిటీని నియమించడం జరిగింది. ఈ టెక్నికల్ కమిటీ వచ్చినటువంటి ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రస్టులను పరిశీలించి హై పవర్ కమిటీకి రికమెండ్ చేయడం జరిగింది. వీరి రికమెండేషను ప్రకారం ఒక నివేదికను ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. ప్రభుత్వం 27-04-2007న మిడ్-వెస్ట్ కంపెనీ వారికి, జింపెక్స్ కంపెనీకి బ్లాకులను కూడా కేటాయించడం జరిగింది. జింపెక్స్ కంపెనీ వారు సరెండరు చేసిన 14.17 హెక్టారులను టెండర్లలో తదుపరి స్థానాలలో ఉన్న పల్లవ గ్రానైటు వారికి కేటాయించడం జరిగింది. Any other questions?

శ్రీ పోట్ల నాగేశ్వరరావు : అధ్యక్షా, పూర్తిగా వాస్తవానికి దూరమైనటువంటి సమాధానాలు వచ్చాయి. ఈ చీమకుర్తి గ్రానైట్లలో ప్రభుత్వానికి సంబంధించినటువంటి సుమారు 220 ఎకరాల గ్రానైట్ క్వారీని ఎనిమిది గ్రూపులుగా తయారు చేసి, ఈ రాష్ట్ర ప్రభుత్వం తనకు ఇష్టమైనటువంటి, స్వేచ్ఛగా, నచ్చినటువంటి వ్యక్తులను, ఎంపిక చేసి ఇచ్చినటువంటి మాట వాస్తవం కాదా? గతంలో ఇచ్చిన వాటిని కూడా రద్దు చేసి, సుప్రీంకోర్టులో ఉన్నటువంటి కేసులను కూడా ప్రభుత్వం ఇనీషియేట్ చేసి, మీరు రాజీపడి ఇచ్చినటువంటి మాట వాస్తవం కాదా. ఇది సుమారుగా నాలుగు బ్లాకులలో రివైజ్ చేసి, వారికి నచ్చినటువంటి కంపెనీలకు 2004 తరువాత మీరు ఇచ్చుకున్న మాట వాస్తవం కాదా అని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి ( చంద్రగిరి ) : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిందే వాస్తవం కాదు. మేము అన్నీ వాస్తవాలు చెప్పాము. ఇది గత ప్రభుత్వ విధానాల వలన రూ.2కోట్ల, 51 లక్షల చొప్పున లాభం వస్తే, ప్రస్తుత విధానం వలన నాలుగు సంవత్సరాలలో రూ.45కోట్లు లాభం వచ్చింది. మొదటిసారి గౌరవ సభ్యులు చెప్పిన మాట వాస్తవమే అధ్యక్షా. గతంలో రూ.45 వేల ప్రకారం వారు లీజుకు అడగడం జరిగింది. కానీ, ఒక సారి లీజు పేమెంటు చేసిన తరువాత రెండవ సారి ఆ కంపెనీలు లీజు పేమెంటు చేయకుండా వెనక్కి వెళ్ళిపోయాయి. అవి అలాగే నిలిచిపోవడం వలన ప్రభుత్వానికి ఏ మాత్రం ఆదాయం రాలేదని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. తరువాత, ఆగష్టు 2005లోనూ, ఏప్రిల్ 2006 లో చీమకుర్తిలో నాలుగు బ్లాకులలో బ్లాక్ గెలాక్సీ గ్రానైటు డిపాజిట్లను అభివృద్ధి చేయడానికి, కటింగు మరియు పాలిషింగు యూనిట్లను ఏర్పాటు చేసే విషయమై ఏపిఎండిసి పలు సంస్థల నుండి expression of interest కోరుతూ, గ్లోబల్ టెండర్లను పిలవడం జరిగింది. బ్లాకు-1 కి సంబంధించి 11 దరఖాస్తులు, బ్లాకు-2కు సంబంధించి 1 దరఖాస్తు, బ్లాకు-4 కు 9 దరఖాస్తులు వచ్చాయి. బ్లాకు-3 కు దరఖాస్తులు ఏమీ రాలేదు. కొన్ని కంపెనీలు ఒక బ్లాకు కంటే ఎక్కువగా దరఖాస్తులు చేసుకున్నాయి. టెక్నికల్ కమిటీ, హై పవర్ కమిటీ నివేదికల ప్రకారం బ్లాకు-1లో 37.3 హెక్టార్లకు మెస్సర్స్ జింపెక్స్ లిమిటెడ్, బ్లాకు-4 లో 19.43 హెక్టార్లలో మెస్సర్స్ మిడ్-వెస్ట్ గ్రానైట్స్

ప్రైవేటు లిమిటెడ్ మరియు దాని కన్‌సాల్టు టీముకు కేటాయించాలని ఏపిఎండిసిని ప్రభుత్వం ఆదేశించడం జరిగింది. బ్లాకు-2కు, బ్లాకు-3కు దరఖాస్తులు ఏమీ రాలేదు. ఇప్పటివరకూ ఈ బ్లాకును ఎవరికీ కేటాయించడం జరగలేదు. నాలుగుసార్లు ఈఓఐని పిలిచినా ఎవరికీ స్పందన లేదు. ఈ టెండర్లలో ముఖ్యాంశాలు వచ్చి, ఎంపిక చేయబడ్డవారు ఆ బ్లాకులను అభివృద్ధి చేయడంతో పలు ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని ఉంది. బ్లాకు-1లో జింపెక్స్ కంపెనీ వారు, మెస్సర్స్ అలియన్స్ ఏపి బ్లాక్ గెలాక్సీ గ్రానైట్ ప్రైవేట్ లిమిటెడు, బ్లాకు-4కు సంబంధించి మెస్సర్స్ ఆంధ్రప్రదేశ్ గ్రానైట్ (మిడ్-వెస్ట్) ప్రైవేట్ లిమిటెడ్ అనే వారు జాయింట్ వెంచర్ల కంపెనీలను స్థాపించడం జరిగింది. ఈ జాయింట్ వెంచర్ కంపెనీలకు బ్లాకులను కేటాయించినందున ఏపిఎండిసికి జాయింట్ వెంచర్ కంపెనీ ఉన్నంతకాలం 11 శాతం ఈక్విటీని ఉచితంగా ఇవ్వాలని ఆదేశించడం జరిగింది. ప్రారంభ షేర్ క్యాపిటల్ ఐదు కోట్ల రూపాయలు, తదుపరి 6 నెలలలో రూ.10కోట్లుగా ఉండాలి. ఈ జింపెక్స్ జెవిసి వారు షేర్ క్యాపిటల్‌గా రూ.55 లక్షలను ఇవ్వడం జరిగింది. ఏపిఎండిసి వారు 14-06-2007న జింపెక్స్ జెవిసికి సబ్ లీజును కూడా ఇవ్వడం జరిగింది. మిడ్-వెస్ట్ జెవిసి వారు షేర్ క్యాపిటల్‌గా సుమారు ఒక కోటి 10 లక్షలను ఇవ్వడం జరిగింది. ఏపిఎండిసి వారు 13-06-2007న మిడ్-వెస్ట్ జెవిసికి సబ్ లీజును ఇవ్వడం జరిగింది. సంవత్సరానికి ప్రతి హెక్టారుకు 500 క్యూబిక్ మీటర్లను ఉత్పత్తి చేయాలి. జెవిసి వారు ప్రభుత్వానికి ఒక్కొక్క క్యూబిక్ మీటరు గ్రానైట్ మీద చెల్లించే ఫీజుకు దాదాపు ఒకటిన్నర రెట్లు లేదా వార్షిక టర్నోవరులో 10 శాతం చొప్పున గానీ చెల్లించాలి. ఇందులో, ఏది ఎక్కువగా ఉంటే, దాని కన్సిడరేషన్ అమౌంటును ఏపిఎండిసికి చెల్లించాలి. అదేవిధంగా, జెవిసి వారు ఏపిఎండిసికి మైనింగ్ గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రతి సంవత్సరం ఐదు శాతం కన్సిడరేషన్ అమోంటును చెల్లించాలని కూడా ఉంది.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు ః అధ్యక్షా, ఇందులో పెద్ద గందరగోళం జరిగింది. గౌరవ మంత్రిగారు చెప్పే మాటలకు అర్థాలే వేరు. అసలు ఈ టెండరు నోటిఫికేషన్‌కు సంబంధించి...

మిస్టర్ ఛైర్మన్ ః డిస్కషన్ కాదు, నాగేశ్వరరావు...

శ్రీ పోట్ల నాగేశ్వరరావు ః అధ్యక్షా, ఈ అంశానికి సంబంధించి ఒక అరగంట చర్చకు అనుమతించండి. ఇందులో చాలా అవకతవకలు జరిగాయి. ఇది చాలా పెద్ద సబ్జక్టు, ఇందులో చాలా స్కాం కూడా జరిగింది. దీనిని కాగ్ కూడా తప్పు పట్టింది. అది కూడా చాలా రీసెంట్‌గానే జరిగింది. అలా కాకపోతే ఒక పనిచేయమనండి అధ్యక్షా, అంతా బాగా చేస్తున్నారు కదా ఈ అంశానికి సంబంధించి ఒక హౌస్ కమిటీని అయినా వేయండి, లేకపోతే ఒక బృందాన్ని పంపించి అయినా పర్యవేక్షణ చేయించండి. లేదా అక్కడ జరుగుతున్న అక్రమాన్ని ఆపించండి. మీరు గతంలో ఓబుళాపురంను ఆపించినట్లుగానే,

దీనిని కూడా ఆపించండి. లేకపోతే, మన రాష్ట్ర ప్రభుత్వం చాలా నష్టపోతోంది. ఇందులో జరిగిన నష్టం మన ప్రభుత్వానికి వెలకట్టలేనంతగా నష్టం వచ్చింది. ఇందులో ప్రభుత్వం చెప్పేటటువంటిది బాగుంది కానీ, ఒక కంపెనీ 2000 సంవత్సరంలో టెండర్లు వేసి, గెలాక్సి గ్రానైట్ తీసుకుని, వాళ్ళే కోర్టుకు వెళ్ళి, తిరిగి వచ్చి ఏపిఎండిసికి దరఖాస్తు పెట్టుకుంటే, ఆ ఏపిఎండిసి వారు ఈ కంపెనీ పాపం చాలా నష్టపోతోందని చెప్పి దానిని పునఃసమీక్షించారు. పునఃసమీక్షించడమే కాకుండా, ఏపిఎండిసిని కలిసి సుప్రీంకోర్టులో రాజీ చేసుకుని రమ్మనమని, తిరిగి మళ్ళీ ఫ్రెష్‌గా టెండరు పిలుద్దామని, మళ్ళీ క్రొత్తగా టెండర్లు కూడా వేశారు. వీటికి సంబంధించి ఆగష్టు 7, 2005వ తేదీన ఆంధ్ర జ్యోతిలో ఇదే విషయం...

శ్రీమతి గల్లా అరుణ కుమారి ః అధ్యక్షా,

శ్రీ పోట్ల నాగేశ్వరరావు ః అధ్యక్షా, ఒక చిన్న సబ్మిషన్ చెబుతాను. టెండర్ నోటిఫికేషన్‌లో ఏమి ఉందో, మీ ద్వారా తెలియజేస్తాను. The selection is based on the past performance. This is only selection either it is not tender bid or competition. వాళ్ళకు ఎవరు నచ్చితే, వారిని సెలెక్షను చేసుకుంటారు. ఈ పద్ధతి ద్వారా జరిగినటువంటి అలోకేషన్ సవ్యంగా జరిగిందని మన రాష్ట్ర ప్రభుత్వం చెబితే, మనం విని ఊరుకుంటే చాలా నష్టం జరుగుతుంది. కాబట్టి అధ్యక్షా, మన రాష్ట్ర ప్రజలకు ఈ విధమైన సమాధానం చెప్పడమనేది సరైనదని కాదని నా భావన.

***ఉ.10.50***

శ్రీమతి గల్లా అరుణకుమారి: అధ్యక్షా! గౌరవ సభ్యులు ఉత్పాదించినట్లు ఇందులో అవాస్తవాలు ఏమీ లేవు. మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ నివేదిక ప్రకారమే జాయింట్ వెంచర్ కంపెనీలకు క్యూబిక్ మీటర్‌కు సేల్ వల్యూ రూ.52,000/-గా అంచనా వేసింది. అందులో ఖర్చులకు పోను రూ.14,000/-లు ఆదాయం వస్తే, ఎపిఎండిసికి కన్సిడరేషన్ అమౌంట్ గా రూ.6,400/- చెల్లిస్తారు. కంపెనీని దాదాపు రూ.8000/-లు - మాత్రమే ఆదాయం వస్తుంది. క్యూబిక్ మీటర్‌కు రూ.44,900/-లను కోట్ చేశారు. అన్ని బ్లాక్‌లకు రూ.44,900/- కోట్ చేయలేదు. ఏడు బ్లాక్‌లలో రెండు బ్లాక్‌లకు మాత్రమే రూ.44,900/-లకు కోట్ చేశారు. అన్ని విషయాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి క్యూబిక్ మీటర్ కు 1.5 రెట్లుగా నిర్ణయించి టెండర్లను పిలవడం జరిగింది. ఇప్పటివరకు రూ.45 కోట్లు లాభం వచ్చింది. గతంలో కేవలం రూ.2.51లక్షలు మాత్రమే వచ్చిందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ పోట్ల నాగేశ్వర్: అధ్యక్షా! 1.5 రెట్లు నిర్ణయిస్తే కనీసం రూ.4,000/-లు కూడా రావడం లేదా? ఇది అన్యాయం. రూ.40,000/- ఎక్కడ, రూ.4,000/- ఎక్కడ.

శ్రీ దాడి వీరభద్రరావు అ( స్థానిక సంస్థలు ) : అధ్యక్షా! రూ.44,900/-లకు హైయ్యస్ట్ బిడ్ ఇవ్వడం జరిగిందని మంత్రిగారు చెప్పారు. గ్లోబర్ టెండర్ల ద్వారా పిలిచి ఉన్నట్లయితే ఆ రేటు, లేదా అంతకన్నా ఎక్కువ రేటు వచ్చి ఉండేది. అలాకాకుండా రూ.4,400/- లకు ఇవ్వడంతో మా అంచనా ప్రకారం సుమారుగా రూ.10,000 కోట్లు ఎపిఎండిసికి రాబడి తగ్గుతుంది, నష్టం వచ్చే పరిస్థితి ఉంది. అంతేకాక వారి అకౌంటింగ్‌లో అవకతవకలు జరుగుతున్నాయి. ఇటీవల కంట్రోలర్ అండ్ ఆడిట్ జనరల్ (కాగ్) డైరెక్టర్ స్వయంగా డిసెంబరు 9, 2011న ఆ ప్రదేశాన్ని పరిశీలించి శాస్త్రీయ పద్ధతిగా అకౌంటిగ్ జరపడంలేదు, దీని మీద చర్యలు తీసుకోవాలి, నిఘా ప్రాపర్‌గా జరగడంలేదని నిర్ధారణ చేయడం జరిగింది. ఎపిఎండిసికి ఇందులో షేర్ ఉంది కాబట్టి, దీని మెకానిజం ఏంటి? సైంటిఫిక్ గా జరుపుతున్నారా, లేదా? అకౌంటింగ్ కరెక్టుగా చేస్తున్నారా, లేదా, చేసినదానికి షేర్ కరెక్టుగా వస్తుందా, లేదా అనే విషయంలో, ఏవిధమైన మెకానిజం ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రిగారిని అడుగుతున్నాను. ఎపిఎండిసి ఒక రిజల్యూషన్ రాసింది, వీటికి ఎంఒయులు కరెక్టుగా లేవు, ఎపిఎండిసికి నష్టం కలిగించే విధంగా ఉన్నాయి. ముఖ్యంగా చీమకుర్తి.. వీటిని తిరిగి రెవ్యూ చేయాలని ఎపిఎండిసి మేనేజింగ్ డైరెక్టరు రిపోర్టును సబ్మిట్ చేయడం జరిగింది. ఆ రిపోర్టును బేస్ చేసుకొని గవర్నమెంటు ఏమైనా చర్యలు తీసుకుందా? మొత్తం ఎపిఎండిసితో కలిసి ఉన్న జాయింట్ వెంచర్స్ అన్నిటినీ కూడా రెవ్యూ చేయమని ఇచ్చారు. వీటికి ఏమి చర్యలు తీసుకున్నారు.

శ్రీమతి గల్లా అరుణ కుమారి: అధ్యక్షా! చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్ ప్రాజెక్టు అకౌంటింగ్‌లో ఎటువంటి అవకతవకలు జరగలేదు, ఎపిఎండిసికి ఎటువంటి నష్టం రాలేదని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ప్రతి సంవత్సరం వచ్చిన షేర్ వివరాలను మీకు ఇవ్వడం జరిగింది. ఎపిఎండిసికి M/s. M.G. Rao & Association అనే ఆడిటర్లను మూడు జాయింట్ వెంచర్ల అకౌంట్‌లను తనిఖీ చేయడానికి నియమించడం జరిగింది. వారు అన్ని బ్లాక్‌లపై సింపుల్ యావరేజ్ పద్ధతిలో కాకుండా, వెయిటెడ్ యావరేజ్ పద్ధతిలో బకాయిలను వసూలు చేయాలని తెలపడం జరిగింది. దీనితో పాటూ జాయింట్ వెంచర్ల కన్సిడరేషన్ అమౌంట్ చెల్లింపుల విషయంలో ఎక్సెండ్ చేయవద్దని కూడా తెలపడం జరిగింది. దానికనుగుణంగానే మిడ్వెస్ట్ గ్రానైట్‌కు రూ.6 కోట్ల 80 లక్షలు, అలయెన్స్ గ్రానైట్‌కు రూ.4 కోట్ల 474 లక్షలు, పల్లవ గ్రానైట్స్‌కి రూ.5 కోట్ల 51 లక్షలు చెల్లించాలని 25.07.2011 డిమాండ్ నోటీసును మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ వారు ఇవ్వడం జరిగింది. బకాయిల వసూలుకు చర్యలు పురోగతిలో ఉన్నాయి.

మిస్టర్ ఛైర్మన్: ఎపిఎండిసివారు రెవ్యూ చేయమని అడిగింది వాస్తవమేనా? What is the stand of the Government on this issue?

శ్రీమతి గల్లా అరుణ కుమారి: వాస్తవమే అధ్యక్షా, కేస్ టు కేస్ పంపమని కూడా చెప్పడం జరిగింది.

MR CHAIRMAN: Now, I am going to next question.

శ్రీ పోట్ల నాగేశ్వర్: సార్, సార్.

మిస్టర్ ఛైర్మన్: ఇక వదిలేయండి.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా! సుమారుగా రూ.10 వేల కోట్లు రాబడి అంటే, దీని వలన ప్రైవేటు వ్యక్తులకు చాలా లాభం కలుగే పరిస్థితి ఉంది. ఇందులో in the light of the above recommendations, the Memorandum of Understandings/Agreements which are entered need to be renegotiated and the expected additional Revenue to the Corporation is Rs.371.00 Crores Per Annum and Rs.11049.00 Crores over the project period అని మేనేజింగ్ డైరెక్టర్ స్పష్టంగా ఇచ్చారు. ఇప్పుడు సమయం లేదు, దీనిని పొడిగించడం కూడా బాగుండదు కాబట్టి ఛైర్మన్ గారి దగ్గర ఒక మీటింగ్ పెట్టి, ఎం.డిని, కాగ్ వారు ఇన్స్‌పెక్షన్ చేశారు కాబట్టి, వారిని కూడా పిలవండి. ఇందులో అవకతవకలు ఉన్నాయని వారు (కాగ్) పాయింటవుట్ చేశారు. వారి ప్రతినిధులతో, ఎపిఎండిసి ప్రతినిధులతో, ఫ్లోర్ లీడర్స్‌తో ఒక సమావేశాన్ని ఛైర్మన్ గారి సమక్షంలో పెట్ట మనండి. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కదా చేయాలి.

శ్రీమతి గల్లా అరుణ కుమారి: అధ్యక్షా! కేస్ టు కేస్ రిమార్క్స్ పంపమని ఎపిఎండిసి వారిని అడగడం జరిగింది. లీగల్‌గా కూడా పరిశీలించడం జరుగుతుంది. అవసరమైనంత వరకు రెవ్యూ కూడా చేయడం జరుగుతుంది.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా! చీమకుర్తి గురించి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తారా, లేదా? ఇందులో సుమారు రూ.10వేల కోట్లు దాటి రాబడి రావలసిన పరిస్థితి ఉంది.

శ్రీమతి గల్లా అరుణ కుమారి: వారు కావాలంటే నేను కొంచెం వివరంగా చెపుతాను. మిడ్వెస్ట్ కంపెనీ మైనింగ్ ఫ్రాంచాయిస్ ఫీజు బకాయిలు చెల్లించే విషయంలో డీఫాల్ట్ అయినప్పటికీ ఎందుకు ఎంపిక చేసారని, సభ్యులందరూ అడుగుతున్నారు. దీనికి 2000-01సంవత్సరం పిలిచిన టెండర్లలో M/s. R.L.P Granite Private Limited, M/s. Ongole Granite Private Limited వారు మొదటి విడత మైనింగ్ ఫ్రాంచాయిస్ ఫీజు చెల్లించి తదుపరి వారు Mining Franchise Fee విషయమై హైకోర్టులో ఛాలెంజ్ చేయడం జరిగింది. హైకోర్టువారు విన్నపాన్ని కొట్టివేయగా, వారు సుప్రీంకోర్టుకు వెళ్ళడం

జరిగింది. వివిధ కంపెనీలలో ఉండే బకాయిలు రూ.2 కోట్ల 51 లక్షలు ఉన్నాయి. ఈ మధ్య కాలంలో వాల్యూ యాడెడ్ పరిశ్రమలను ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో, గ్లోబల్ టెండర్లని పిలవాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. ఈ ప్రక్రియపై కంపెనీలు సుప్రీంకోర్టులో కేసు వేయగా, థర్డ్ పార్టీ రైట్స్‌ని క్రియేట్ చెయ్యవద్దని సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడంతో ఈ కంపెనీలు కోర్టు బయట సెటిల్‌మెంటుకు రావడం జరిగింది. సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్‌ను ఉపసంహరించుకోవాలనే కండిషన్ తో ది.20.03.2007 న రాష్ట్ర ప్రభుత్వం వడ్డీని మాఫీ చేస్తూ, Mining Franchise Fee రూ.2 కోట్ల 51 లక్షలను చెల్లించాలని తెలపడంతో, వారు ఫీజును చెల్లించడం జరిగింది. సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ ఉపసంహరించుకున్నారు. కొత్త ఒప్పందాలపై జూన్, 2007వ సంవత్సరంలో సంతకం చేయడం జరిగింది.

11.00AM

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, సి.ఏ.జీ. తాలుకూ ఇన్‌స్పెక్షన్ రిపోర్ట్స్ ఈ సభ జరిగే లోపల, సభలో పెడతారా?

శ్రీమతి గల్లా అరుణ కుమారి ః అధ్యక్షా, ఇంతవరకు డిటేల్డ్ రిపోర్టు మాకు రాలేదు, సభ జరిగే లోపల మేము పెట్టలేము.

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, హై పవర్ కమిటీ రిపోర్టు ఉంది. మంత్రి గారిని హై పవర్ కమిటీ రిపోర్టు పెట్టమనండి.

మిష్టర్ ఛైర్మన్ ః హై పవర్ కమిటీ రిపోర్టు పెడతారా? అని గౌరవ సభ్యులు శ్రీ దాడి వీరభద్ర రావు గారు అడుగుతున్నారు.

శ్రీమతి గల్లా అరుణ కుమారి ః అధ్యక్షా, హై పవర్ కమిటీ రిపోర్టు కూడా మా దగ్గర లేదు.

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, మంత్రి గారి దగ్గర హై పవర్ కమిటీ రిపోర్టు లేదని అంటే, ప్రభుత్వం దగ్గర లేదన్నట్టు. కాబట్టి, ఆ రిపోర్టు తెప్పించుకొని సభలో పెట్టమని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః అధ్యక్షా, ప్రభుత్వమే అపాయింట్ చేసింది హై పవర్ కమిటీనీ, ఆ కమిటీ యొక్క రిపోర్టు కూడా మంత్రి గారు లేదని చెప్పడం బాగా లేదండి.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, హై పవర్ కమిటీ రిపోర్టు లేదు. కాని మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ వారు గ్రానైట్‌లో ప్రాఫిట్స్ పై స్టడీ చేస్తున్నారు. అది రాగానే మీ ముందు పెడతాను.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, కనీసం వీటన్నింటి మీద ఒక చర్చ జరపడానికి ఒక సమావేశం పెట్టడానికి గాని, ఆ రిపోర్ట్సు తెప్పించుకోడానికి గాని అధికారుల దగ్గర పెడతామని గాని మంత్రిగారిని చెప్పమని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మిష్టర్ ఛైర్మన్ : రిపోర్ట్సు వచ్చిన తరువాత పెడతామన్నారు కదా.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు అసలు లేనే లేదని చెబుతున్నారు. ఆ మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ తాలూకూ రిపోర్టు మాకెందుకండి. మేము అడిగింది మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ తాలూకూ రిపోర్టు కాదండి. మేము అడుగుతుంది, హై పవర్ కమిటీ రిపోర్టు ఓపెన్‌గా ప్రెస్‌లో వచ్చింది. సి.ఏ.జి. వారు కూడా దీనిలో చాలా తప్పులున్నాయని, అవకతవకలున్నాయని చెప్పడం జరిగింది. దాని మీద మంత్రి గారు దృష్టి పెట్టి ఒక హైయ్యర్ అఫీషల్స్‌తో ఏమైనా ఎంక్వయిరీ చేయిస్తారా? అని మంత్రిగారిని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, హై పవర్ కమిటీ సెలెక్షన్ 2007లో ఏర్పాటయింది. అవసరమైతే, తప్పకుండా ఇస్తాము.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, సభ జరిగే లోపల మంత్రి గారు ఇస్తారా అని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, తప్పకుండా ఇస్తాము.

MR. CHAIRMAN: Question No.16, Durgesh Prasad Garu, please put your question.

## మినరల్ వాటర్ ప్లాంట్ల విద్యుత్ ఛార్జీలు

ప్రశ్న నెం.6051 (16)

సర్వశ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్, రుద్రరాజు పద్మరాజు ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) తూర్పు గోదావరి జిల్లాలోని అనేక గ్రామాలలో కొన్ని స్వచ్ఛంద సంస్థలు మినరల్ వాటర్ ప్లాంట్‌లను స్థాపించిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, వాణిజ్య కేటగిరీ క్రింద వారి నుండి విద్యుత్ చార్జీలను వసూలు చేస్తున్న విషయం కూడా

వాస్తవమేనా;

ఇ) అయితే, విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించేందుకు వీలుగా వాటిని V లేక VI కేటగిరీలలో చేర్చే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి

**(శ్రీ కె. జానారెడ్డి )**

ఇ) కొన్ని స్వచ్ఛంద సంస్థలు గ్రామీణ ప్రాంతాలలో వాటర్ ప్లాంట్‌లను స్థాపించి, నీటిని సరఫరా చేస్తున్నారన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చింది. అయితే, ఇది ఒక ప్రైవేటు కార్యకలాపం, ఆర్‌డబ్ల్యుఎస్&ఎస్ శాఖకు ఇందులో ఎలాంటి ప్రమేయం లేదు.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ ( అసెంబ్లీ ) : అధ్యక్షా, ప్రభుత్వం చేయవలసిన ఒక ప్రధానమైనటువంటి కార్యక్రమాన్ని కొన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు చేపట్టాయి. ముఖ్యంగా మంచి నీటి

సరఫరా అనేది మన ప్రధాన కర్తవ్యము. ఎక్కడైతే మనము మంచినీటిని ఇవ్వలేకపోతున్నామో, ముఖ్యంగా ఎస్.సి., ఎస్.టి. వారు నివసించే ప్రాంతాలలో అక్కడ స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు వచ్చి, ఆర్.ఓ. ప్లాంట్లను నిర్మించడం జరిగింది. ఆ నీటిని అమ్మడం ద్వారా వచ్చే కొద్దో, గొప్పో డబ్బుల ద్వారా వాటి మెయింటనెన్స్‌ని చూడడం జరుగుతుంది. అటువంటి సంధర్భాలలో మనము దానిని కమర్షియల్ యాక్టివిటీ స్ క్రింద తీసుకున్నట్లయితే ఆ కొద్దిపాటి సహాయం కూడా ఎస్.సి., ఎస్.టి. వర్గాలకు చేసే అవకాశం ఉండదు. దీనికి ఉదాహరణ తూర్పు గోదావరి జిల్లాలోని తొర్రేటి గ్రామంలో " స్రవంతి'' అనే ఒక స్వచ్ఛంధ సంస్థ మండల నిధులతో కలిపి జాయింట్‌గా ఒక ఆర్.ఓ. ప్లాంట్‌ను నిర్మించడం జరిగింది. దానివల్ల ముఖ్యంగా అక్కడ ఉన్నటువంటి ఎస్.సి., వెనికబడిన వర్గాల వారికి మంచి నీటి సరఫరా చేయడం జరుగుతుంది. కనీసం ఇటువంటి ప్రాంతాలలోనైనా దీనిపై కమర్షియల్ టారిఫ్ పడకుండా చూసినట్లయితే, ఎక్కువ మందికి వెసులుబాటు కల్పించే అవకాశం కలుగుతుంది. దీనిని ప్రైవేటు కార్యకలాపాలు అనే విధంగా చూడకుండా, దీనికి ప్రభుత్వం తరపునా మినహాయింపు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మారాజు ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లాలో బైర్రాజు ఫౌండేషన్, నాంది ఫౌండేషన్ గాని, వేఘేష్ ఫౌండేషన్ వారు మంచినీటి ఆర్.ఓ. సిస్టమ్స్‌ను ఏర్పాటు చేసి మంచినీటిని సరఫరా చేస్తున్నారు. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలు తీర ప్రాంతాలకు దగ్గరగా ఉండటం వల్ల ఉప్పునీరు వస్తుంది కాబట్టి సలైన్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది అలాగే కంటామినేటెడ్ వాటర్ కూడా వేసవిలో ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రాంతాలలో ఈ స్వచ్ఛంద సంస్థలు ఈ మంచినీటి ప్లాంట్స్‌ను ఏర్పాటు చేసి చాలా తక్కువ డబ్బులు చార్జి చేయడం జరుగుతుంది. ఉదాహరణకు 20 లీటర్ల మంచినీటికి రూ.2 మాత్రమే చార్జి చేయడం జరుగుతుంది. అక్కడ పని చేస్తున్నటువంటి వారు కూడా బలహీన వర్గాలకు దళిత వర్గాలకు చెందినటువంటి వారు. కాబట్టి, వీరికి అందించే విద్యుత్‌పై కమర్షియల్ ట్యారిఫ్‌కాకుండా, 5, 6 కేటగిరీల క్రింద చూసినట్లయితే కాస్త ఊరట కలుగుతుందని ప్రభుత్వం పెద్ద మనస్సుతో ఆలోచన చేసి ఈ అవకాశాన్ని స్వచ్ఛంధ సంస్థలకు ఇవ్వాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి ( నాగార్జునసాగర్ ) ః అధ్యక్షా, ఈ ఆర్.ఓ. ప్లాంట్స్ విషయమై ప్రభుత్వం అధ్యయనం చేస్తోంది. ఇందులో ఉన్నటువంటి మంచి, చెడులు లేదా ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలు వీటన్నింటి మీద అధ్యయనానికి మేము పంపించాము. అది త్వరలో వస్తుంది. అసలు ఆర్.ఓ. ఫాంట్సు విషయం ఎంత వరకు సబబు, ఎక్కడ పెట్టాలి, ప్రజల ఆరోగ్యానికి ఇది లాభమా? నష్టమా? అనే విషయం మీద తర్జన, భర్జనలు జరుగుతున్నాయి. అదే విధంగా ఇప్పుడు నడుపుతున్నటువంటి వారు కేవలం ఎలక్ట్రిసిటి అంశానికి మాత్రమే పరిమితం అయ్యారు కాబట్టి, మొత్తంగా ఈ ఆర్.ఓ. విషయంలో మినరల్స్

అన్నీ లేకుండా పోయి, అన్ని మినరల్స్ కలవకపోవడం వల్ల, మనిషికి కావలసిన లవణాలు అందలేకపోవటం మూలానా, లాంగ్‌టర్మ్‌లో మనిషి ఆరోగ్యానికి హాని జరిగే ప్రమాదముందని ప్రాథమికంగా మా శాఖ తరపున అధ్యయనము జరిగింది. అందులో భాగంగానే ఈ విషయాన్ని గుడ్ గవర్నెన్స్‌కు అప్పజెప్పడం జరిగింది. ఈ సందర్భంలోనే ఉన్న ఫాంట్స్ కు ఉపయోగపడండి అనేది గౌరవ సభ్యులందరి విజ్ఞప్తి. కాని ఇది ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వారు ఇవ్వాల్సినటువంటి రాయితీలు. గ్రామీణ ప్రాంతాలలో నడుపుతున్నటువంటి పథకాలన్నీ కూడా ఒక్క రూపాయి రాయితీ తోటి నడుస్తున్నాయి. కాని ప్రైవేటు వారు నడుపుతున్నటువంటి ఈ అంశాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉంది. కాబట్టి సంబంధిత శాఖ వారితో, ముఖ్యమంత్రి గారితో సంప్రదించి పూర్తి అధ్యయనము అయిన తరువాత తగిన నిర్ణయం తీసుకుంటాము.

MR. CHAIRMAN: Next question. Question No.113. George Victor garu, please put your question.

**ఫీ-రీయింబర్స్‌మెంట్ స్కీములో మార్పులు**

ప్రశ్న నెం.6094 (113)

సర్వశ్రీ కచ్చా జార్జి విక్టర్, బాల సుబ్రమణ్యం విటపు, కె.ఎస్. లక్ష్మణ రావు, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

ఇ) విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంటుపై వేసిన మంత్రివర్గ ఉప-సంఘం ప్రస్తుతమున్న ఫీజు రీయింబర్స్ మెంట్ విధానంలో మార్పులు తేవాలని నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి;

ఇ) అన్ని కేటగిరీల విద్యార్థులకు 2010-11, 2011-12 సంవత్సరాలకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంటును పూర్తిచేయడమయిందా;

ఈ) లేనట్లయితే, కోర్సువారీగా, సంవత్సరంవారీగా రీయింబర్స్ చేయవలసివున్న మొత్తం ఫీజు పూర్తి వివరాలేమిటి?

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి

**(శ్రీ పితాని సత్యనారాయణ)**

ఊ) అవునండీ.

ఎ) మంత్రివర్యుల బృందం ఈ క్రింది ప్రధాన నిర్ణయాలను తీసుకుని, 08-9-2010 తేదీగల సాంఘిక సంక్షేమ (విద్య.2) శాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం.66 ద్వారా ఉత్తరువులు జారీ చేసింది.

1. కన్వీనర్ కోటా విద్యార్థులకు మాత్రమే స్కాలర్ షిప్పులను మంజూరు చేయాలని నిర్ణయించడమయింది.
2. ఎంబిఎ, ఎంసిఎ, బి.టెక్, బి.ఫార్మసీ, ఎంబిబిఎస్, బిడిఎస్ మున్నగువంటి స్వీయ ఆర్థిక స్వావలంబన కోర్సులకు ఎఎఫ్ ఆర్ సి నిర్ణయించినట్లుగా పూర్తి ఫీజును రీయింబర్స్ చేయడం.
3. ఆదాయ ధృవపత్రం కోసం ఆదాయ ప్రకటన అఫడవిట్ ను సమర్పించడం.
4. 75 శాతం హాజరును అనుసరించడం.
5. ప్రమోట్ అయిన విద్యార్థులకు మాత్రమే స్కాలర్ షిప్పులను నవీకరించడం.
6. స్కాలర్ షిప్పులను ఆన్ లైన్ విధానం ద్వారా మాత్రమే పంపిణీ చేయడం.
7. కళాశాలలు ఇ-ఉత్తీర్ణత వెబ్ సైట్ లో నమోదై ఉండాలి.
8. తాజా, నవీకరణల కోసం విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేయడం.
9. నవీకరణ నమోదును తప్పనిసరి చేయడం.
10. స్కాలర్ షిప్పులు పొందేవారికి ప్రత్యేక ఐడి-ఎస్ ఎస్ సి ఐడి, ఉత్తీర్ణత పొందిన సంవత్సరం.
11. బిల్లుల ఆన్ లైన్ ప్రాసెసింగ్, కార్పొరేట్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ సిస్టం (సిఐఎన్ బి) ద్వారా విద్యార్థుల కళాశాల బ్యాంకు ఖాతాలకు పంపిణీచేయడం.
12. కళాశాలలు, విద్యార్థుల, సంక్షేమ శాఖల కోసం సమగ్ర ఎంఐఎస్ విధానం.
13. ఫీజు వ్యవస్థను నమోదు చేయడానికి ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ ను అధీకృతం చేయడం.
14. నకిలీ క్లెయిములను నివారించడానికి వీలుగా మైనారిటీ సంక్షేమ శాఖ సర్వర్ ను, ఇ-పాస్ సర్వర్ ను అనుసంధానించడం.
15. ఆదాయ గరిష్ట పరిమితిని రూ.1.00 లక్ష నుండి రూ.2.00 లక్షకు పెంచాలని, ఎస్.సి/ఎస్.టి విద్యార్థులకు నిర్వహణ ఖర్చులను పెంచాలని నిర్ణయించడమయింది.
16. స్కాలర్ షిప్పుల కోసం దరఖాస్తుచేయడానికి సిఫారసు చేసిన వయస్సు నిబంధన ఈ క్రింది విధంగా ఉన్నది.

-3-

| అధ్యయనం స్థాయి | 1-7-2011 నాటికి ఇబిసి/మైనారిటీ/వికలాంగులు | 1-7-2011 తేదీనాటికి ఎస్.సి, ఎస్.టి, బి.సి. |
|---|---|---|
| ఇంటర్మీడియట్ | 20 సంవత్సరాలు | 24 సంవత్సరాలు |
| గ్రాడ్యుయేట్ | 25 సంవత్సరాలు | 29 సంవత్సరాలు |
| పిజి, అంతకు పైబడిన అధ్యాయనం | 30 సంవత్సరాలు | 34 సంవత్సరాలు |

17. ఫీజు రీయింబర్స్ మెంటుపై స్పష్టమైన అంగీకారాన్ని జారీచేయడం ద్వారా ఉమ్మడి ప్రవేశపరీక్ష కౌన్సిలింగ్ కార్యవిధానాన్ని మెరుగుపరచాలని నిర్ణయించడమయింది.

18. విద్యార్థుల ఫలితాలు, సమర్థ నిర్వహణను నిరంతరం అంచనావేయాలని సిఫారసు చేయడమయింది.

సి) 2010-11 సంవత్సరానికి ఫీజు రీయింబర్సుమెంటును పూర్తి చేయడమయింది. సరిచూసిన రూ.3487 కోట్ల మొత్తం డిమాండ్ కు గాను రూ.3466 కోట్ల మొత్తాన్ని విడుదల చేయడమయింది.

2011-12 ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను , ఈ క్రింది సూత్రాల ఆధారంగా ప్రస్తుత 2011-12 సంవత్సరంలో బోధనా రుసుం రీయింబర్సు మెంటును చేపట్టాలని మంత్రుల బృందంను సిఫారసు చేసింది.

- ఎస్ సి ,ఎస్ టి , డిడబ్ల్యు లకు సంబంధించి ఆర్ టి ఎఫ్ ను నూటికి నూరుశాతం విడుదల చేయడం.
- బి.సి, ఇబిసి , ఎండబ్ల్యు లకు సంబంధించి ఆర్ టి ఎఫ్ చేసిన మొత్తం డిమాండులో 25 శాతాన్ని విడుదల చేయడం.
- ఎస్ సి ,ఎస్ టి , డిడబ్ల్యు విద్యార్థులకు సంబంధించి ఎం.టి.ఎఫ్ ను నూటికి నూరుశాతం విడుదల చేయనగును.

- బి.సి, ఎండబ్ల్యు విద్యార్థులకు సంబంధించి ఎం.టి.ఎఫ్ లో 50 శాతాన్ని విడుదల చేయనగును.
- ఎస్ సి ,ఎస్ టి, బిసి, ఎండబ్ల్యు, డిడబ్ల్యు లకు సంబంధించిన అన్ని కేటగిరీలకు నూటికి నూరు శాతం డి.ఎ.హెచ్.
- ఎస్ సి, ఎస్ టి లకు సంబంధించి బట్వాడా చేసే మాసం వరకు నూటికి నూరు శాతం సి.ఎ.హెచ్.
- బి.సి, ఎండబ్ల్యు డిడబ్ల్యు లకు సంబంధించి 50 శాతం సి.ఎ.హెచ్.

పై సూత్రాల ఆధారంగా, 12-3-2012 నాటికి రూ. 2323.62 కోట్ల పరిశీలించిన మొత్తం డిమాండుకు గాను, 2011-12 సంవత్సరానికి సంబంధించి బోధనా రుసుం రీఇంబర్స్ మెంటు (ఆర్.టి.ఎఫ్), నిర్వహణ ఫీజు (ఎం.టి.ఎఫ్) మంజూరును చేపట్టేందుకు 6-2-2012 తేదీనాటికి ఎస్.సి, /ఎస్.టి/ బిసి/ ఇబిసి/ ఎండబ్ల్యు /డిడబ్ల్యు శాఖల వద్ద రూ. 1260 కోట్ల మొత్తాన్ని అందుబాటులో ఉంచడమయింది.

2011-12 సంవత్సరానికి సంబంధించి నిధుల అవసరత, విడుదల చేసిన బడ్జెట్ విడుదల చేయవలసిన మిగులును కేటగిరీ వారీగా వివరాలను కింద తెలియజేయడమయింది.

(రూ.కోట్లలలో)

| శాఖ | పరిశీలించిన దరఖాస్తులపై డిమాండు | | | ఇప్పటి వరకు విడుదల చేసిన బడ్జెట్ | | |
|---|---|---|---|---|---|---|
| | ఆర్.టిఎఫ | ఎంటిఎఫ | మొత్తం | ఆర్.టిఎఫ | ఎంటిఎఫ | మొత్తం |
| ఎస్ డబ్ల్యు | 335.79 | 157.41 | 493.20 | 275.00 | 146.68 | 421.68 |
| ఎస్ టి | 91.80 | 50.40 | 142.20 | 119.29 | 57.38 | 176.67 |
| బిసి | 923.09 | 258.20 | 1181.29 | 291.00 | 148.03 | 439.03 |
| డి డబ్ల్యు | 4.37 | 1.09 | 5.46 | 3.00 | 0.00 | 3.00 |
| ఇబిసి | 501.44 | 0 | 501.44 | 135.00 | 0.00 | 135.00 |
| ఎం డబ్ల్యు | 167.15 | 41.93 | 209.08 | 63.00 | 21.81 | 84.81 |
| మొత్తం | **2023.64** | **509.03** | **2532.67** | **886.29** | **373.90** | **1260.19** |

| విడుదల చేయవలసిన మిగులు | | | |
|---|---|---|---|
| శాఖ | ఆర్.టిఎఫ్ | ఎంటిఎఫ్ | మొత్తం |
| ఎస్ డబ్ల్యు | 60.79 | 10.73 | 71.52 |
| ఎస్ టి | 0.00 | 0.00 | 0.00 |
| బిసి | 632.09 | 110.17 | 742.26 |
| డి డబ్ల్యు | 1.37 | 1.09 | 2.46 |
| ఇబిసి | 366.44 | 0.00 | 366.44 |
| ఎం డబ్ల్యు | 104.15 | 20.12 | 124.27 |
| మొత్తం | **1164.84** | **142.11** | **1306.95** |

మార్చి నెలలో మరో రూ. 600 కోట్లు విడుదల చేయడానికి సంబంధించిన ప్రతిపాదన ప్రాసెసులో ఉన్నది. 2012 ఏప్రిల్ / మే నెలలో మిగులు మొత్తాలను విడుదల చేయడమవుతుంది. ఏవైనా బకాయిలుంటే వాటన్నింటిని 2012 జూన్ నెలలో లోపల చెల్లించడమవుతుంది. కోర్సు వారీగా వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

**LCQ.NO.6094 (STARRED)**

**Course Wise balances to be paid under Post Matric Scholarships for the Year:2011-12**

| S.No | Course Group | No. of Students | Demand on Verified applications | | | Balance to be paid | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | RTF | MTF | Total | RTF | MTF | Total |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | INTERMEDIATE | 917400 | 103.66 | 233.37 | 337.03 | 69.01 | 173.44 | 242.44 |
| 2 | DEGREE ACADEMIC | 640742 | 235.06 | 174.07 | 409.13 | 154.53 | 124.85 | 279.37 |
| 3 | DEGREE ENGINEERING | 410950 | 1059.73 | 142.97 | 1202.70 | 662.58 | 89.08 | 751.66 |
| 4 | POLYTECHNIC | 121396 | 78.74 | 22.37 | 101.11 | 56.50 | 14.51 | 71.01 |
| 5 | PG MANAGEMENT | 69058 | 127.93 | 21.99 | 149.93 | 87.36 | 17.05 | 104.41 |
| 6 | PG ACADEMIC | 67217 | 42.74 | 20.82 | 63.57 | 29.94 | 16.47 | 46.40 |
| 7 | ITI | 66963 | 15.08 | 14.01 | 29.09 | 11.58 | 12.23 | 23.81 |
| 8 | DEGREE EDUCATION | 38458 | 8.74 | 3.17 | 11.91 | 8.33 | 3.16 | 11.50 |
| 9 | DEGREE PHARMACY | 36177 | 86.60 | 14.89 | 101.49 | 51.07 | 9.92 | 60.99 |
| 10 | PG MCA | 33214 | 77.17 | 10.12 | 87.29 | 54.25 | 6.89 | 61.14 |
| 11 | DEGREE NURSING | 32343 | 47.11 | 19.19 | 66.31 | 41.59 | 17.18 | 58.78 |
| 12 | DIPLOMA EDUCATION | 17706 | 7.97 | 2.73 | 10.69 | 5.76 | 2.06 | 7.82 |
| 13 | INTEGRATED ENGINEERING | 14978 | 25.93 | 9.85 | 35.77 | 10.07 | 4.46 | 14.53 |
| 14 | PG Engineering | 12255 | 24.70 | 2.57 | 27.27 | 23.07 | 2.44 | 25.50 |
| 15 | PARAMEDICAL | 10241 | 5.74 | 2.54 | 8.28 | 5.71 | 2.54 | 8.25 |
| 16 | DEGREE MEDICAL | 8024 | 17.96 | 4.04 | 22.00 | 12.76 | 2.93 | 15.69 |
| 17 | DEGREE LAW | 5834 | 2.42 | 2.11 | 4.53 | 2.10 | 2.00 | 4.09 |
| 18 | PG Pharmacy | 5274 | 12.56 | 0.52 | 13.08 | 10.28 | 0.45 | 10.74 |
| 19 | DEGREE PARAMEDICAL | 3203 | 4.68 | 1.29 | 5.98 | 3.96 | 1.10 | 5.06 |
| 20 | DEGREE MANAGEMNET | 2817 | 1.78 | 0.57 | 2.35 | 1.50 | 0.47 | 1.98 |
| 21 | DIPLOMA COURSE | 2437 | 0.46 | 0.56 | 1.01 | 0.44 | 0.55 | 0.98 |
| 22 | PG DIPLOMA | 1977 | 1.26 | 0.32 | 1.58 | 1.26 | 0.31 | 1.57 |
| 23 | INTEGRATED PG | 1520 | 0.75 | 0.77 | 1.53 | 0.53 | 0.58 | 1.11 |
| 24 | DEGREE FINEARTS | 1464 | 1.81 | 0.57 | 2.38 | 1.15 | 0.46 | 1.62 |
| 25 | DEGREE AGRICULTURE | 1337 | 0.62 | 0.90 | 1.52 | 0.35 | 0.67 | 1.02 |
| 26 | PG EDUCATION | 1271 | 1.26 | 0.53 | 1.78 | 1.17 | 0.51 | 1.68 |
| 27 | DEGREE HORTICULTURE | 750 | 0.33 | 0.55 | 0.88 | 0.33 | 0.55 | 0.88 |
| 28 | INTEGRATED PHARMACY | 747 | 1.20 | 0.14 | 1.34 | 1.20 | 0.14 | 1.34 |
| 29 | VETERINARY SCIENCE | 733 | 0.17 | 0.34 | 0.51 | 0.09 | 0.21 | 0.31 |
| 30 | PHD | 640 | 0.07 | 0.25 | 0.32 | 0.07 | 0.25 | 0.32 |
| 31 | PG LAW | 370 | 0.17 | 0.14 | 0.31 | 0.15 | 0.12 | 0.27 |
| 32 | PG Medical | 284 | 2.95 | 0.10 | 3.05 | 1.88 | 0.08 | 1.96 |
| 33 | MPHIL | 213 | 0.02 | 0.06 | 0.07 | 0.02 | 0.06 | 0.07 |
| 34 | DUEL DEGREE PROGRAMME | 203 | 0.19 | 0.05 | 0.24 | 0.19 | 0.05 | 0.24 |
| 35 | PG NURSING | 184 | 0.36 | 0.05 | 0.41 | 0.25 | 0.04 | 0.30 |
| 36 | PG PARAMEDICAL | 94 | 0.43 | 0.04 | 0.47 | 0.42 | 0.04 | 0.46 |
| 37 | PG FINEARTS | 40 | 0.11 | 0.03 | 0.14 | 0.04 | 0.02 | 0.06 |
| 38 | Others | 10 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 |
| 39 | MEDICAL DIPLOMA | 3 | 0.01 | 0.00 | 0.01 | 0.01 | 0.00 | 0.01 |
| 40 | CERTIFICATE COURSE | 1 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 |
| 41 | PG AGRICULTURE | 1 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 |
| Totals | | 2528529 | 1998.48 | 708.58 | 2707.06 | 1311.50 | 507.86 | 1819.36 |

**PITHANI SATYANARAYANA**
**MINISTER FOR SOCIAL WELFARE**

11.10 a.m.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ( ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు ) ః అధ్యక్షా, మంత్రిగారు చాలా డీటెయిల్డ్ జవాబు ఇచ్చారు, వారికి అభినందనలు . అదే సందర్భంలో 18వ పాయింటులో – విద్యార్థుల ఫలితాలు, సమర్థ నిర్వహణను నిరంతరం అంచనా వేయాలని సిఫారసు చేయడం జరిగిందని ఉంది. ఆ రకంగా నిజంగా విద్యార్థులు ఫలితాలు సాధిస్తున్నారా, ఈ కళాశాలలు ఎంత సమర్థంగా పని చేస్తు న్నాయి, ఇందులో పాసైన వారికి ఎంతమందికి ఉపాధి కలిగే పరిస్థితి కనబడుతోంది, ఈ ఫీజు రీయింబర్స్ మెంటు మొత్తం ఎంత సద్వినియోగం కాబడుతోందనే దానికి సంబంధించి ఏదైనా అంచనా వేయాలని అనుకున్నామని చెబుతున్నారు. ఏదైనా అంచనా వేశారా? ఆ రకమైన అధ్యయనం ఏదైనా జరిగిందా? ఉంటే మాకేమైనా అందజేయగలరా? అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

మొన్న ఆర్థికశాఖా మంత్రి గారు ఒక పేపర్లో ప్రకటన చేస్తూ – ఈ ప్రైవేటు కళాశాలలు దాదాపుగా రూ.1200కోట్ల అవినీతికి పాల్పడ్డాయని అన్నారు. ఈ ప్రైవేటు కాలేజీలు అవినీతికి పాల్పడినట్లు ఏవైనా ఆధారాలు దొరికాయా? అవి ఏమిటి? వాటి మీద ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పాలని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

ఫీజు రీయింబర్స్మెంటు చేసేటపుడు ప్రభుత్వ కళాశాలలకు ఏమైనా ప్రాధాన్యత ఇవ్వగలరా? ఒక ఇన్‌స్టాల్‌మెంటులో మీరేదో మూడో వంతో, నాలుగో వంతో రిలీజ్ చేస్తున్నారు, దీన్ని కాస్తా ప్రైవేటు వాళ్లు తన్నుకపోతున్నారు. ట్రెజరీస్ వాళ్లను గానీ, మిగతా వాళ్లను గానీ ఈ ప్రైవేటు వాళ్లు మేనేజ్ చేసినట్లుగా ప్రభుత్వ సంస్థలు చేయలేకపోతున్నాయి. కాబట్టి ప్రభుత్వ సంస్థలకు ఏమైనా ముందుగా చెల్లించే చర్యలు ఏవైనా తీసుకున్నారా? మీరిచ్చిన రిపోర్టు చూస్తే 2010-11 లో రూ.3487కోట్లు డిమాండ్ అయితే, 2011-12లో రూ.2323కోట్ల డిమాండ్ మాత్రమే వుంది. అంటే రూ.1164కోట్ల డిమాండ్ తగ్గింది. తగ్గిందని సంతోషపడమంటారా? ముఖ్యంగా ఏజ్‌కు సంబంధించి మీరు పెట్టిన నిబంధనల వల్ల – కొంత న్యాయమే, దీన్ని మేము కాదనడం లేదు గానీ, దీని వల్ల మైనారిటీ వర్గానికి చెందిన అమ్మాయిలు నష్టపోయారా అనే విషయాన్ని మీరు పరిశీలించారా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ ( ఆచంట ) ః అధ్యక్షా, గౌరవ సభ్యులు బాలసుబ్రహ్మణ్యంగారు మాట్లాడుతూ – 2010-11, 2011-12 సంవత్సరాలకు సంబంధించి విద్యార్థులు గానీ, ఆ సంవత్సరాలకు సంబంధించిన వ్యయం గానీ బేరీజు వేసుకున్నపుడు తేడా వుందని చెప్పారు. అది వాస్తవం కాదు, ఎందుకంటే 2010-11 సంవత్సరానికి సంబంధించినంత వరకు డిమాండ్ రూ.3487కోట్లు, అది కరెక్టే.

2011-12కి సంబంధించి  నేటి వరకు వెరిఫై చేసిన వాటి వరకే మేము డీటెయిల్స్ ఇవ్వగలిగాం, ప్రభుత్వ నియమాల ప్రకారం ఈరోజు వరకు వెరిఫై కానిది ఎకౌంటులోకి రాదు.  డిమాండ్ రూ.3700కోట్లు same, as it is గా కంటిన్యూ అవుతోంది.   విద్యార్థుల సంఖ్య ఎక్కడా తగ్గలేదు.   విద్యార్థుల సంఖ్య 2009-10లో 24.52లక్షలు వుంది, 2010-11లో  24.44 లక్షల మంది విద్యార్థులున్నారు. 2011-12లో రూ.25.27లక్షల మంది విద్యార్థులున్నారు.   విద్యార్థులు గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 మరియు గ్రూప్-4 కేటగిరీలుగా వుంటారు.  గ్రూప్-1 క్రింద ఎంసిఏ, ఎంబిఏ, ఇంజినీరింగ్ విద్యార్థులు వస్తారు. దానికి సంబంధించిన స్టూడెంట్స్ పర్సంటేజీ 2009-10లో  19శాతం వచ్చింది, value of the amount/expenditure  62% గా నమోదు చేశాం .  అంటే most of the expenditure is going to the Engineering, MCA and MBA students.  గ్రూప్-1కి సంబంధించి 2010-11 లో ఒక శాతం పర్సంటేజి పెరిగి 20శాతానికి వచ్చింది, ఎమౌంటు ఆరు శాతం పెరిగి 68శాతంగా నమోదు అయింది. 2011-12 లో పర్సంటేజీ .. ఇంకా గణాంకాలు పూర్తిగా వెరిఫై కాలేదు గనుక ఈ డేటా ఇవ్వలేకపో తున్నాం .  విద్యార్థుల సంఖ్య 27.25లక్షలున్న మాట వాస్తవం .  కారణమేమంటే - ఎక్కడా కూడా విద్యార్థులను తగ్గించాలనే ఆలోచన కాదు గానీ, కేబినెట్ సబ్‌కమిటీ తీసుకున్న నిర్ణయాలను పూర్తిగా పారదర్శకంగా, ఎక్కడా కూడా అవకతవకలు జరగకూడదు, విద్యార్థుల భవిష్యత్తును ప్రధానంగా తీసు కుని ఉద్యోగావకాశాల కోసం ఆలోచన చేయాలని ఈ ఫీజు రీయింబర్స్‌మెంటు పెట్టామే తప్ప మరొకటి కాదు.  ఉద్యోగం చేస్తూ గానీ, రిటైర్ అయిన తర్వాత, నైట్ కాలేజీలలో చదువుకునే వారికి, ఒక ఉద్యోగం చేస్తూ చదువుకునే విద్యార్థులకు ఈ అవకాశం ఇవ్వకూడదని,  నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశా లను క్రియేట్ చేయాలని ఈ ఫీజు రీయింబర్స్‌మెంటు పెట్టాలనే ప్రధానమైన ఉద్దేశ్యంతో కేబినెట్ సబ్‌క మిటీ కొన్ని ప్రధానమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.   ఐటి ని బేస్ చేసుకుని లీకేజీలను అరెస్ట్ చేయాలని కేబినెట్ సబ్‌కమిటీ ప్రధానంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది.  లీకేజీలను కంట్రోల్ చేయ డానికి ప్రయత్నం చేస్తున్నాం .  మైనారిటీ ఇండివిడ్యువల్ క్వార్టర్‌లో వుంటే దాన్ని కూడా లింక్ చేయడం జరిగింది .  మైనారిటీ కేటగిరీ వచ్చేసరికి - ఒక విద్యార్థి అటు మైనారిటీలో ఇటు బిసిలో రెండూ కూడా క్లెయిమ్ చేసే పద్ధతిని నియంత్రించడానికి, ట్రాన్స్‌పరెంటుగా చేయడానికి దాన్ని ఇంటర్‌లింక్ చేసి, కొలా బరేట్ చేసి కొంత అరికట్టడం జరిగింది.

గవర్నమెంటు కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంటు విషయంలో  ప్రొటెక్షన్, ప్రాధాన్యత ఇవ్వాలని ప్రధానంగా క్వశ్చన్ అడిగారు.  I am appreciating that.  అయితే ప్రభుత్వ విధానం ప్రకారం ఎవ్వరినీ కూడా నెగ్లెక్ట్ చేయాలనే ఆలోచన మాకు లేదు.   ఈ సంవత్సరం తీసుకున్న గైడ్‌లైన్స్ ప్రకారం, యస్సీ యస్టీ విద్యార్థులకు సంబంధించినంత వరకు అన్ని సంవత్సరాలకు పూర్తిగా ఫస్ట్ ఫేజులో ఇవ్వాలని, ప్రభుత్వ కళాశాలల్లో , ప్రైవేటు కళాశాలల్లో ఎక్కడ చదివినా కూడా  టోటల్‌గా 100శాతం పేమెంటు చేయాలని నిర్ణయించడం జరిగింది.  అలాగే ఫైనల్ ఇయర్‌లో అన్ని కులాలకు సంబంధించి - యస్సీ,

యస్టీ, బిసి, మైనారిటీ, ఎకానమికల్లీ బ్యాక్‌వర్డ్ వాళ్లకు పూర్తిగా పే చేయాలని నిర్ణయం తీసుకుని దానికి సంబంధించినంత వరకు చేయడం జరిగింది. మిగిలిన 25శాతం విద్యార్థులకు సంబంధించి అన్ని సంవత్సరాలకు పే చేయడానికి ఈ సంవత్సర కాలంలో దాన్ని చేయడానికి ప్రయత్నం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దాంట్లో భాగంగా ఈ సంవత్సరం ఇప్పటి వరకు రూ.1260కోట్లు చెల్లించడం జరిగింది. దానికి సంబంధించినంత వరకు ఇంకా రూ.600కోట్లు డిమాండ్ ప్రభుత్వం దగ్గర వుంది. ఈ సంవత్సర కాలంలో దాన్ని చెల్లించి, మిగిలినది 2012-13 బడ్జెటులో కేటాయించి చెల్లించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. మెరిట్‌ను బేస్ చేసుకుని విద్యార్థులకు సౌకర్యం కల్పిస్తున్నారా అని అడిగారు. దాని మీద స్టడీ చేస్తున్నాం . దాని మీద చాలా డిబేట్ జరుగుతోంది. ఇది విద్యార్థుల కోసం పెడుతున్నారా? లేక విద్యా సంస్థల కోసం పెడుతున్నారా? అని పబ్లిక్‌లో ఒక డిబేట్ జరుగుతోంది. ఈ కార్యక్రమం మీద ప్రజాప్రతినిధుల దగ్గర కూడా చర్చ జరుగుతోంది.

MR. CHAIRMAN: Have a meeting with the Floor Leaders atleast.

SRI PITHANI SATYANARAYAN: Definitely Sir, we will call for it. We will take suggestions from the Floor Leaders and Members. ఫ్లోర్ లీడర్స్, సభ్యులను పిలుస్తాం. Definitely we will interact with the Floor Leaders. మాకు కూడా ఫీడ్‌బ్యాక్ కావాలి, మంచి సలహాలు వస్తే ఉపయోగకరంగా వుంటుంది. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ విధానంలో మార్పులు అవసరమని అనేకమంది సభ్యులు చెబుతున్నారు. Definitely we will call for a meeting.

MR. CHAIRMAN: Question No.20, Vasireddy Varada Rama Rao garu, please put your question.

**విజయనగరం జిల్లా, బాడంగి యం.పి.డి.ఓ. ఆస్తుల వేలం**

ప్రశ్న నెం.6076 (20)

శ్రీ వాసిరెడ్డి వరదరామారావు, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) విజయనగరం జిల్లా, బాడంగి వద్ద ఎంపిడిఓకు చెందిన ఆస్తులను ముందస్తు అనుమతి లేకుండా విక్రయించిన విషయం వాస్తవమేనా;

ఆ) సదరు విక్రయంలో అవకతవకలు చోటు చేసుకున్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ) ఈ విషయంలో ఏదైనా విచారణను నిర్వహించడమయిందా;

ఈ) అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి; ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి

**(శ్రీ కె. జానారెడ్డి )**

ఏ) అవునండీ. బాడంగీ, ఎంపిడిఓకు చెందిన ఉపయోగించని పాత ఫర్నీచర్‌ను విక్రయించడమయింది.

ఐ) అవునండీ.

ఒ) ఈ కేసులో ప్రాధమిక విచారణను నిర్వహించడమయింది.

ఓ) ప్రాధమిక విచారణ ఆధారంగా, ఎంపిడిఓ వివరణ కోరడమయింది. ఎటువంటి సమాధానం అందలేదు. సిసిఏ నియమాల ప్రకారం ఎంపిడిఓ పై ఖచ్చితమైన ఆరోపణ నింబంధనలను జారీ చేయడమయింది. విచారణ పూర్తయిన మీదట ఎంపిడిఓ పై తదుపరి చర్య చేపట్టడమవుతుంది. ఇదే సమయంలో ఎంపిడిఓ శ్రీమతి ఆర్.వి. పద్మజను హైదరాబాదులోని పంచాయతీరాజ్, గ్రామీణ ఉపాధికల్పన శాఖ కమీషనరుకు సరెండరు చేయడమయింది.

ఉ. 11.20

శ్రీ వాసిరెడ్డి వరదరామారావు (స్థానిక సంస్థలు ) : అధ్యక్షా, మంత్రిగారు ఈ ఆరోపణలను అంగీకరించి ఎమ్‌పిడివోని సరెండర్ చేయడమనేదానిపై మేము మా హర్షాన్ని తెలియపరుస్తున్నాము. కానీ, సదరు ఎమ్‌పిడివో లాంగ్ స్టాండింగ్‌గా అక్కడ ఉన్నారు. ప్రాపర్టీస్ అమ్మడంపై తప్పుడు సమాచారాన్ని ప్రభుత్వానికి పంపించారు. అయితే, ఫర్నిచర్ మాత్రమే కాదండీ, బిల్డింగ్ కట్టడానికి కొత్త ఐరన్ తెస్తే, దానిని అమ్మేశారు. టేకు మొక్కలను కూడా అమ్మేయడం జరిగింది. ఎస్టీలకు సంబంధించిన లోన్ల విషయంలో బ్యాంకుకు వెళ్లి రావాలంటే ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు తీసుకోవడం జరిగింది. కొత్తగా లోన్లు పెట్టుకున్నవారికి కూడా రెండువేల చొప్పున యాభై మందికి గాను లక్ష రూపాయలు తెస్తే లోన్ ఇస్తామనడం ఈ విధంగా చాలా నిధులు దుర్వినియోగమయ్యాయి. ఇప్పుడు పార్వతీపురం ఆర్‌డివో గారిని వేశారు. ఆయన వచ్చి అక్కడ నిజాలను తెలుసుకోవడం జరిగింది. ఆరు మాసాలైనా ఇప్పటికీ

ఎన్క్వైరీ రిపోర్టు పంపించలేదు. నిజాయితీ గల జాయింట్ కలెక్టరుని పెట్టి త్వరగా రిపోర్టుని తెప్పించవలసిందిగా కోరుతున్నాము.

మిస్టర్ ఛైర్మన్ః ఇవన్నీ మీరు జిల్లా సమీక్షా సమావేశంలో అడగవచ్చు.

శ్రీ కె. జానారెడ్డి ః అధ్యక్షా, సభ్యులు వేసిన ప్రశ్న ఫర్నీచర్కు సంబంధించింది కాబట్టి నేను అదే చెప్పాను. కానీ, ప్రశ్న వచ్చిన తరువాత పూర్వాపరాలు తెలుసుకొని ఆ అధికారి చేసిన ఇతర అవకతవకలను నేను పరిశీలించడం జరిగింది. సభ్యులు చెప్పే ఇతర అంశాలైన చెట్లు, ఇనుము మొత్తం అంశాలపై ఎన్క్వైరీ చేసి తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

**విశాఖపట్టణం జిల్లాను కేంద్ర సాధికార కమిటీ దర్శించుట**

ప్రశ్న నెం.6171 (47)

సర్వశ్రీ దాడి వీరభద్రరావు, నిమ్మకాయల చినరాజప్ప, బొడ్డు భాస్కరరామారావు, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

ఈ) బాక్సైట్ గనుల త్రవ్వకం గురించి గిరిజనుల నుండి ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికి, కేంద్ర అటవీ శాఖ నియమించిన సాధికార కమిటీ 2011, అక్టోబరు నెలలో విశాఖపట్నం జిల్లాను సందర్శించిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రి ః **(శ్రీమతి గల్లా అరుణకుమారి)**

ఔ) ఏవిధమైన సాధికార కమిటీని నియమించలేదు. అయినప్పటికీ, విశాఖపట్నం జిల్లాలో బాక్సైట్ గనుల త్రవ్వకానికి సంబంధించి వివిధ అంశాలను పరిశీలించడానికి, 3-10-2011 తేదీ గల నెం.11-201/2010-ఎఫ్‌సి ఉత్తరువు ద్వారా కేంద్ర ప్రభుత్వ పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ (ఎం.ఒ.ఇ.ఎఫ్) ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ 20-12-2011 నుండి 22-12-2011 వరకు విశాఖపట్నం జిల్లాను సందర్శించింది.

ఆ) ఉన్నతస్థాయి కమిటీలోని సభ్యులు ఈ క్రింది విధంగా ఉన్నారు ః-

1) శ్రీ జె.సి.కళ, ఐ.ఎఫ్.ఎస్ (రిటైర్డ్), అటవీ శాఖ మాజీ డైరెక్టర్ జనరల్, కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి

2) డా. కమల్‌నాయుడు, ఐ.ఎఫ్.ఎస్ (రిటైర్డ్), అటవీ శాఖ మాజీ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్, ఆంధ్రప్రదేశ్

3) డా. వి.ఎన్.వి.కె. శాస్త్రి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ, గిరిజన సంస్కృతి పరిశోధన & శిక్షణా సంస్థ, మాజీ డైరెక్టర్

4) డా. ఎస్.కె.రావ్, హైదరాబాదులోని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా, డైరెక్టర్

ఏజెన్సీ ప్రాంతంలో బంద్ పాటించి కొనసాగిన కారణంగా 20-12-2011 నుండి 22-12-2011 తేదీల మధ్య విశాఖపట్నం జిల్లాలోని చింతపల్లి, జెర్రెల, అరకు ప్రాంతాలలో నిర్ణయించిన ఉన్నతస్థాయి కమిటీ స్థల పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టడానికి వీలుకాలేదు. విశాఖపట్నంలోని సర్క్యూట్ హౌస్ వద్ద 22-12-2011 తేదీన ఉన్నత స్థాయి కమిటీ నిర్వహించిన సమావేశంలో, ప్రజలలోని ఆసక్తి గల వ్యక్తుల నుండి, ఎన్.జి.ఓ.లు, ప్రజా ప్రతినిధులు, గుర్తింపు పొందిన రాజకీయపార్టీల నుండి విజ్ఞాపనలు స్వీకరించడమయింది.

ఇది ప్రజా విచారణకాదనీ, వాస్తవాలను అంచనా వేయడానికి ప్రతిపాదిత గనుల త్రవ్వకం ప్రాంతాలను సందర్శించి, ప్రభుత్వానికి వాస్తవ నివేదికను సమర్పించాలని కమిటీ భావిస్తున్నదని, ఉన్నత స్థాయి కమిటీ అధ్యక్షుడు వివరించడమయింది.

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, గిరిజనుల తాలూకు హక్కులకు సంబంధించిన సంస్థ ఇది. తమకు తెలుసు – ఇటీవల గౌరవ స్పీకర్ గారి అధ్యక్షతన విశాఖపట్టణం చుట్టుపక్కల ఏజెన్సీ ప్రాంతాల సందర్శనకు ఎం.ఎల్.ఏలు, ఎం.ఎల్.సీలు రావడం జరిగింది. అక్కడ వారికి బాక్సైట్ త్రవ్వకాలపై బాధితులు ఫిర్యాదు చేశారు. స్పీకర్‌గారి దృష్టికి తీసుకువచ్చిన ఈ అంశాలపై వారు కూడా హామీ ఇచ్చారని మాకు తెలిసింది. బాక్సైట్ త్రవ్వకాలను నిలుపుదల చేస్తాము, గిరిజనులకు న్యాయం చేస్తామని కూడా హామీ ఇచ్చారు. అయితే, అందరూ హామీలైతే ఇస్తున్నారు కానీ, అమలు కావడం లేదు. బాక్సైట్ త్రవ్వకాలకు సంబంధించిన అన్ని పనులు కొనసాగించబడుతున్నాయి. ముఖ్యంగా కేంద్ర గిరిజన శాఖా మంత్రి కిశోర్ చంద్రదేవ్‌గారు దీనిని ఆపు చేసి తీరతామని చెబుతున్నారు. ఇటీవల జై రాం రమేష్ గారు వచ్చి కూడా దీనిని మేము ఆపుతామని చెప్పడం జరిగింది. వారు కూడా మేమిద్దరమూ మంత్రులుగా ఉన్నంత సేపూ బాక్సైట్ త్రవ్వకాలను జరగనివ్వమని స్పష్టంగా చెప్పడం జరిగింది. నేను తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేదేమంటే – మంత్రులుగా ఉన్నంతకాలం అని కాకుండా దీనికి ఫుల్‌స్టాప్ పెట్టవలసిన అవసరమున్నది. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ సంబంధిత శాఖామంత్రులు అదే అభిప్రాయంతో ఉన్నారు ఇదెందుకు ఆగడం లేదు అనేది మా ప్రశ్న. కేంద్రగనుల శాఖామంత్రిగారు ఈశ్వర చంద్రదేవ్ గారికి ఒక లెటర్ వ్రాయడం జరిగింది. అందులో వారు – గతంలో పది లైసెన్స్‌లను అప్రూవల్ చేయడం జరిగింది, పది రకాల అప్రూవల్స్‌ను మేము అమలు జరగకుండా చేస్తామని, మొత్తం రెవ్యూ చేస్తామని కూడా చెప్పడం జరిగింది. 2010, అగస్ట్ నాలుగవ తేదీనాడు ఉత్తరం కూడా వ్రాయడం జరిగింది. అందులో "A committee is being formed to MOEF to look into the issues regarding impact of Bauxite Mining on the water table, catchments, reservoirs, forests, flora and fauna. The commencement of mining operations of Bauxite in Visakhapatnam

District will be on hold till this exercise has been completed." అని చెప్పడం జరిగింది. ఇంత స్పష్టంగా చెప్పిన తరువాత అక్కడ పనులు మామూలుగా జరిగిపోతున్నాయి. Without the knowledge of the State Government కేంద్ర ప్రభుత్వం నుండి శ్రీ కళ అనే ఆయన అధ్యక్షతన ఒక కమిటీ రావడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి తెలియకుండా ఆయన వచ్చి కేంద్రప్రభుత్వ మైన్స్ శాఖ వారు కూడా దీనిని ఆపివేయమంటే మరి రాష్ట్రప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంది? ఆయన వచ్చినప్పుడు ఏపిఎమ్‌డిసి సకల మర్యాదలు చేసి, నోవాటెల్ హోటల్‌లో ఆ కమిటీని ఉంచి, రాచమర్యాదలు చేశారు. ఆయన వచ్చినప్పుడు హెలికాప్టర్ పెట్టి ట్రైబల్ ఏరియాలను సందర్శించే ఏర్పాటు చేయడమైనది. మూడు రోజులు బంద్ ప్రకటిస్తే వెళ్లడం మానివేయాలి. అలాకాకుండా, విశాఖపట్టణం సర్క్యూట్ హౌజ్‌లో కూర్చొని రిప్రజెంటేషన్లు స్వీకరిస్తామన్నారు. అర్బన్ ప్రాంతాలలోవారు రిప్రజెంటేషన్లు ఇవ్వడానికి వచ్చారు. మేము కూడా అపోజ్ చేశాము. ఇదేమి విధానమో మాకు అర్థం కాలేదు. గిరిజన ప్రాంతాలకు వెళ్లాలి, అక్కడ వారి ఇబ్బందులేమిటో తెలుసుకోవాలి, కానీ ఇటువంటి పరిస్థితి ఏమిటి? ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వం కూడా ఇంటర్‌ఫియర్ కాలేదు. ఈ రకంగా కేంద్ర మంత్రులకు తెలియకుండా, రాష్ట్ర ప్రభుత్వానికి తెలియకుండా ఒక శాఖకు తెలియకుండా మరో శాఖవారు వస్తే ఎలాగండీ? నేను తమద్వారా మంత్రిగారిని కోరేదేమంటే – ఆల్రెడీ ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్సులు ఇచ్చేశారు. తప్పుడు నివేదికలమీద ఆధారపడి వాటిని ఇచ్చేశారు. దాదాపు ఆరున్నర కోట్ల రూపాయలు ఫీజుకింద కట్టించారు. అది కూడా నేషనల్ అసోసియేషన్ లెటర్ హెడ్‌మీద వేరే పేరు ఉందికానీ, విశాఖపట్టణంలో ఉన్న సైంటిస్ట్ చేత చేయించారు. టింబర్ తాలూకు విషయాలను అసెస్ చేసే సైంటిస్ట్ చేత మైనింగ్ తాలూకు సర్టిఫికేట్ ఇప్పించారు. దాని ఆధారంగా లైసెన్సులు ఇవ్వడం జరిగింది. నేను తమద్వారా మంత్రిగారిని అడిగేదేమంటే, ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్సులను నిలుపుదల చేయిస్తారా, లేదా? రాష్ట్రంలో ఎక్కడైనా సరే ఈ విధమైన చర్యలు తీసుకోవాలి. రెండవ విషయమేమంటే – ఫారెస్ట్ క్లియరెన్సులు జరగకుండా కేంద్రప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వం నుండి నివేదికలు పంపిస్తారా, లేదా? మూడవది – పీసా యాక్టు ప్రకారం భారీ పరిశ్రమలు పెట్టదల్చుకుంటే గ్రామ సభల అనుమతి తీసుకోవాలి. అల్యూమినియం ఫ్యాక్టరీకి సంబంధించి గ్రామ సభల అనుమతి ఏ మాత్రం తీసుకోలేదు. అందుకు గ్రామ సభల అనుమతి జరిపిస్తారా, లేదా? ట్రైబల్ అడ్వయిజరీ కమిటీలో దీనిని వ్యతిరేకిస్తూ, తీర్మానం జరిపిస్తారా లేదా అనేది మంత్రిగారిని అడుగుతున్నాను.

మ. 11.30

శ్రీమతి గల్లా అరుణ కుమారి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు, శ్రీ కిషోర్ చంద్రదేవ్ వ్రాసిన లేఖ మేరకు తేది.14.07.2010 నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర అటవీ పర్యావరణ మంత్రిత్వ శాఖ గిరిజన సంక్షేమ శాఖలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మైనింగ్ వలన పర్యావరణ పరంగా,

సామాజిక పరంగా ఆ ప్రాంతంపైబడే ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఏ విధంగా మైనింగ్ చేయాలనే విషయంపైన విధాన నిర్ణయాన్ని తీసుకోవడానికి, విధాన రూపకల్పన కోసం చర్చించడం జరిగింది. మైనింగ్ శాఖ యిచ్చిన అనుమతులకు సంబంధించి అటవీ, పర్యావరణ శాఖ అనుమతులు ప్రాసెస్‌లో ఉన్నాయి. అరకు రీజియన్‌కు సంబంధించి రూపొందించిన ఎన్విరానమెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ రిపోర్టు రీవాలిడేట్ చేస్తామని తెలిపారు. విశాఖపట్టణం జిల్లాలో బాక్సైట్ తవ్వకాల వల్ల గిరిజనులపై పర్యావరణం తీవ్ర ప్రభావం చూపుతున్న విషయంలో పలు ప్రజా సంఘాలు, గిరిజన సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్వచ్ఛంధ సంస్థల ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ శ్రీ జె.సి.కళ గారి అధ్యక్షతన నలుగురు సభ్యుల కమిటీని నియమించడం జరిగింది. ఆ కమిటీ డిసెంబర్ 20,21,22 తేదీలలో విశాఖపట్టణంలో పర్యటించడం కూడా జరిగింది. ఈ బృందం అరకు, చింతపల్లి ప్రాంతాలలో పర్యటించవలసి ఉన్నప్పటికీ అక్కడ బంద్ పాటించడం వల్ల కమిటీ ఆ ప్రాంతాలకు వెళ్లలేదు. డిసెంబర్ 21 వ తేదీన హెలికాప్టర్ ద్వారా ఈ కమిటీ పర్యటించడం జరిగింది. డిసెంబర్ 22 వ తేదీన ఆ కమిటీ ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని ప్రజలనుంచి అభ్యంతరాలను కూడా స్వీకరించడం జరిగింది. ఈ కమిటీ కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖకు ఒక నివేదికను సమర్పిస్తుంది. దాని ఆధారంగా కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ తీసుకున్న నిర్ణయం మేరకు మైనింగ్ శాఖ చర్యలు చేపట్టడం జరుగుతుంది. ఆ చర్యలకనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని సభకు తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, విశాఖపట్టణం జిల్లాలో జరిగిన శాసనసభ్యులు మరియు శాసన పరిషత్తు సభ్యుల సదస్సులో గిరిజన ప్రాంతాల్లో ఎటువంటి మైనింగు జరగకుండా, బాక్సైట్ నిక్షేపాలను త్రవ్వకుండా తప్పనిసరిగా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఆ రోజు ముఖ్యమంత్రిగారు అక్కడకు రాలేదు. ఈ విషయంలో ముఖ్యమంత్రి గారు కూడా సుముఖంగా ఉన్నారని, ఎలాంటి బాక్సైట్ త్రవ్వకాలు జరగవనే విషయాన్ని స్పీకర్ గారు సదస్సులో అందరి ముందూ తెలియజేయడం జరిగింది. కాబట్టి అదే రీతిలో తగిన చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వానికి వదలిపెడితే అది పరిష్కారం కాదు. దీనిని కోఆర్డినేట్ చేసేటటువంటి భాధ్యతను మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలి. శ్రీ జె.సి.కళ ఒక ఎన్విరాన్‌మెంటల్ కమిటీకి ఛైర్మన్‌గా ఉంటూ గత 12 సంవత్సరాలలో ఒక్క రిపోర్టును కూడా ప్రజలకు గానీ పర్యావరణ శాఖకు గానీ అనుకూలంగా యివ్వడం జరగలేదు. పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా రిపోర్టులను యివ్వడం జరిగింది. ఆయనకు అటువంటి చరిత్ర ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కూడా ఈ విషయంలో ఉత్సాహంగా ఉన్నప్పుడు, రాష్ట్రంలో మైనింగ్ శాఖ మంత్రిగారు, అటవీ శాఖ మంత్రిగారు, పంచాయితీ రాజ్ శాఖా మంత్రిగారూ

ముగ్గురూ కలసి పనిచేస్తేగానీ ఈ సమస్య పరిష్కారం కాదు. రాష్ట్రంలోని మైనింగ్ శాఖ మంత్రిగారు వీరందరినీ ఆర్గనైజ్ చేయవలసిని అవసరం ఉంది. ఆయన ఏరియల్ సర్వే మాత్రమే చేశారు తప్ప ఏ గిరిజన ప్రజలనూ స్వయంగా కలవలేదు. ఆయన మైనింగుకు అనుమతి యివ్వవచ్చని ఒక రిపోర్టు యిచ్చేస్తారు. మనం యిచ్చేస్తామా? ఎట్టి పరిస్థితులలోనూ ఈ మైనింగును అనుమతించడం జరగదని మంత్రిగారు ఒక హామీ యివ్వాలని నేను కోరుతున్నాను. రెండవ విషయం ఏమిటంటే, అక్కడ ఉన్న ట్రైబల్ అడ్వైజరీ కమిటీ కూడా అభ్యంతరం తెలుపుతూ ఒక తీర్మానాన్ని మరియు బాక్సైట్ త్రవ్వకాలు జరగడానికి ఆమోదించే ప్రసక్తే లేదనే విషయాన్ని వారు వ్రాతపూర్వకంగా యివ్వాలి. యివన్నీ జరిగితేనే తప్ప బాక్సైట్ త్రవ్వకాలు ఆగవు. గిరిజన ప్రజలను సంరక్షించే వాతావరణం ఈ రాష్ట్రంలో కనిపించడం లేదు. దీనిపై స్పందించి మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా తమద్వారా కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, గిరిజనులను సంరక్షించే బాధ్యత అందరిపైనా ఉంది. ఆ బాధ్యత వారికన్నా మాకే ఎక్కువగా ఉంది. ఒకటి నుంచి వంద ప్రశ్నలు వేసినా మేము చెప్పవలసిన ఒకే ఒక్క జవాబు, ఈ బాక్సైట్ మైనింగ్ లీజులలో ప్రయివేటు కంపెనీలకు అనుమతులు యివ్వలేదు. ఎ.పి.ఎం.డి.సి.కి మాత్రమే అనుమతిని యివ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుండి అటవీ అనుమతులు యింకా రావలసి ఉంది. కేంద్ర ప్రభుత్వం నియమించిన శ్రీ జె.వి. కళా కమిటి రిపోర్టు ప్రకారం, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటాము. అన్‌రాక్, జిందాల్ కంపెనీలు తమ పరిశ్రమలను నాన్ ట్రైబల్ ఏరియాలలో ఏర్పాటు చేస్తున్నారు. కేంద్రం నుంచి వచ్చిన అనుమతుల ప్రకారమే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అదే విధంగా, కేంద్ర ప్రభుత్వం నుంచి రిపోర్టు వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో తగు చర్యలు చేపడుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మైనింగు లీజును ఎ.పి.ఎం.డి.సి.కి యివ్వడం జరిగిందని చెబుతూ మంత్రిగారు మళ్లీ ఒరిజినల్ స్థితికి వెళుతున్నారు. దాని గురించి మాట్లాడాలంటే చాలా ఉంది. సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఎ.పి.ఎం.డి.సి.ని మధ్యవర్తిగా చూపించి ఇరువురు ప్రయివేటు పారిశ్రామిక వేత్తలకు లాభం చేకూరేలా చేశారు. ఈ విషయంలో ఎ.పి.ఎం.డి.సి.కి గానీ, రాష్ట్ర ప్రభుత్వానికి గానీ వచ్చేటటువంటి రాబడి ఏమాత్రం లేదు. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన లక్ష కోట్ల రూపాయల వ్యవహారం. ఈ లక్ష కోట్ల రూపాయలు ఇరువురి ప్రయివేటు పారిశ్రామికవేత్తలకు వెళ్లిపోతున్నాయి. మైనింగు త్రవ్వకాలు జరగడనికే వీల్లేదనే అంశమే గిరిజనుల యొక్క ప్రధాన డిమాండని కేంద్ర గిరిజనుల శాఖ మంత్రిగారు చెబుతున్నారు. దీనిని ఎవరు కోఆర్డినేట్ చేస్తారు? మేము ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి ఎలా చేయగలుగుతాము ? దీనిని ఏ మంత్రిగారు కోఆర్డినేట్ చేస్తారు? స్పీకర్‌గారు కోఆర్డినేట్ చేస్తారా ? శాసనపరిషత్తు ఛైర్మన్‌గారు కోఆర్డినేట్ చేస్తారా ? మేము కూడా

గిరిజన ప్రజల యొక్క ఇంటెరెస్ట్‌ను ప్రొటెక్ట్ చేస్తామని చెప్పడం జరిగింది. ఈ సమస్యను ఒక పద్ధతిలో పరిష్కరించేవారు కనబడడం లేదు. ఈ సమస్య పరిష్కారానికై భూగర్భ శాఖామంత్రిగారు సంబంధిత మంత్రులతో సమావేశాన్ని నిర్వహించి తగిన చర్యలు తీసుకోగలరా అనే విషయం తెలియజేయవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

Mr. CHAIRMAN : Minister garu, kindly examine this suggestion.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, తప్పకుండా. గౌరవ సభ్యులు ఆందోళన చెందుతున్న రీతిలో గిరిజనుల భూములలో ఎక్కడా ఇండస్ట్రీలు పెట్టలేదు. బాక్సైట్ త్రవ్వకాలు జరిపే చోట కాకుండా బయటనే పెట్టడం జరిగింది. అక్కడ ఉన్న అందరినీ కోఆర్డినేట్ చేసి మళ్లీ మేము ఒక రిపోర్టును ప్రభుత్వానికి కూడా పంపడం జరుగుతుందనీ, ఏ విషయంలోనైనా కేంద్ర ప్రభుత్వం నుంచి రిపోర్టు వచ్చిన తరువాతనే రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియజేస్తున్నాను. ఇక సభ్యులు ఏ ప్రశ్నలడిగినా ఇదే మా సమాధానం.

(సభలో నవ్వులు)

శ్రీ దాడి వీర భద్రరావు : అధ్యక్షా, మంత్రిగారు ఈ సబ్జెక్టును సరిగా ఫాలో అవ్వవలసినదిగా కోరుతున్నాను. అల్యూమినియం ఫాక్టరీని ఈ ప్రాంతంలో పెట్టలేదని మంత్రిగారు చెబుతున్నారు. అల్యూమినియం ఫ్యాక్టరీ నాన్‌షెడ్యూల్డ్ ఏరియాలో పెట్టవలసిందిగా నిర్ణయం తీసుకున్నారు, ఆ విధంగానే నాన్ షెడ్యూల్డ్ ఏరియాలోనే పెట్టడం జరిగింది. మరో అంశం ఏమిటంటే, అల్యూమినియం ఫ్యాక్టరీని పెట్టిన తరువాత ఐదు సంవత్సరాలలోపు దాని అనుమతులు వస్తేనే ఆ ఫ్యాక్టరీ ఉండాలి, లేదంటే ఎం.ఒ.యు. రద్దవుతుందని చెప్పడం జరిగింది. ఒప్పందం ప్రకారం ఈ ఫిబ్రవరితో ఐదు సంవత్సరాల కాలం కూడా పూర్తయింది. కాబట్టి ఎ.పి.ఎం.డి.సి.తో ఉన్న ఒప్పందాన్ని రద్దు చేసుకోవలసిన అవసరం ఉంది. ముందుగా మన రాష్ట్రానికి సంబంధించినటువంటి ఎ.పి.ఎం.డి.సి. ఆ విధంగా ఒప్పందాన్ని రద్దు చేసుకోవడానికి ఆలోచన చేస్తుందా? ఎ.పి.ఎం.డి.సి. తన ఒప్పందాన్ని రద్దు చేసుకోవలసిందిగా డిమాండు చేస్తున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, మొదటి దశలో కేంద్ర అటవీ పర్యావరణశాఖ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అనుమతి వచ్చింది. రెండవ దశలో అనుమతి యింకా రాలేదు. పీసా యాక్ట్ ప్రకారం మేజర్ మినరల్స్‌కు గ్రామ సభల అనుమతి అవసరం లేదు. కేవలం మైనర్ మినరల్స్‌కు మాత్రమే గ్రామ సభల అనుమతి అవసరం అవుతుంది. జిందాల్ సంస్థకు మైనింగు లీజు వచ్చిన ఐదు సంవత్సరాలకు కూడా ఇండస్ట్రీ పెట్టడానికి ఎటువంటి అటవీ పర్యావరణ అనుమతులు వారికి రాలేదని తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

ఉ.11.40

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ పీసాయాక్ట్-2011 గురించి మంత్రిగారు పొరపాటు పడుతున్నారు. మొన్న కూడా పీసా యాక్ట్ చాలా స్పష్టంగా చదవడం జరిగింది. ఆమోస్‌గారు అడిగిన ప్రశ్నకి సమాధానం చెప్పిన పంచాయతీరాజ్ మంత్రిగారు దీనిమీద పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తామని హామీ ఇవ్వడం కూడా జరిగింది. భారీ పరిశ్రమలు పెట్టదలచుకున్నపుడు తప్పనిసరిగా గ్రామ సభల అనుమతి తీసుకోవాలని పీసా యాక్ట్‌లో ఉంది. గ్రామ సభల అనుమతి తీసుకోనందున పీసా యాక్ట్ ప్రకారంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇంకా లైసెన్స్ ఇవ్వలేదు కాబట్టి అల్యూమినియం ఫ్యాక్టరీకి ఇవ్వాల్సిన లెసెన్స్ రద్దు చేయాలి. లైసెన్స్ లేకపోయినా ఆ ఫ్యాక్టరీ నడిచిపోతోంది. సుమారు పదివేల ఎకరాల స్థలం అది. గిరిజనులు ఎంజాయ్ చేసే ఆ స్థలాన్ని బైండింగ్ ఆపరేషన్స్ కోసం ఉపయోగించడం జరుగుతోంది కాబట్టి గిరిజనులకు సంబంధం లేదనడానికి వీలులేదు. వాళ్ళకి ఇవ్వాల్సిన పట్టాలను కూడా ఇవ్వకుండా నిలిపేశారు. గిరిజనుల సర్వైవ్‌కు సంబంధించిన విషయం ఇది. ఇద్దరు గిరిజన శాఖా మంత్రులు ఇందులో కుతూహలంగా ఉన్నారు. ఎపియండిసితో ఉన్న ఒప్పందాన్ని రద్దు చేస్తారా? లేదా స్పష్టంగా మంత్రిగారిని చెప్పమనండి.

శ్రీమతి గల్లా అరుణకుమారి ః అధ్యక్షా, కేంద్రం నుండి అనుమతి రానిదే రాష్ట్రం ఏమీ చేయడానికి వీలులేదని నేను ముందే చెప్పాను. అదే విధంగా భారీ మినరల్స్‌కు గ్రామ సభల అనుమతి అవసరం లేదనీ, చిన్న తరహా మినరల్‌కు మాత్రమే అనుమతి అవసరమని ఆంధ్రప్రదేశ్ పీసా యాక్ట్-2011లో చెప్పడం జరుగుతోంది. దీనిని రద్దు చేస్తారా అని గౌరవ సభ్యులు అడుగుతున్నారు. ఈ అంశంపై నేను ఒక్కదానినే నిర్ణయం తీసుకోలేను. అందరితో విచారించి రాష్ట్రం నుండి కేంద్రానికి ఒక నివేదికను పంపడం జరుగుతుంది. ఆ అనుమతి వచ్చాకనే ఏ నిర్ణయమైనా తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, మంత్రిగారిపై గౌరవంతో ఎక్కువగా ఖండించడం లేదు. పరిశ్రమలు పెట్టేటప్పుడు తప్పనిసరిగా గ్రామ సభల అనుమతి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ పీసా యాక్ట్-2011లో ఉంది. దాని ప్రకారం ఇవ్వాలి. మొన్న సభలో చర్చించాము. చదివి కూడా వినిపించాము. ఈ రోజు అవసరం పడదని దానిని తీసుకురాలేదు. మంత్రిగారు దానిని పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఏది ఏమైనా సరే గిరిజనుల గురించి కేంద్ర మంత్రిగారు, రాష్ట్ర మంత్రిగారు చెబుతున్నారు కానీ ఎక్కడా ఏదీ ఆగడం లేదు కాబట్టి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని స్పష్టం అవుతోంది. జిందాల్, అనురాగ్ ఇద్దరూ కేపిటలిస్ట్‌లు. రస్-ఆల్‌గైమా అనే దేశం పేరు చెప్పుకొని ఇద్దరు వ్యాపారస్థులు గిరిజనులకు వ్యతిరేకంగా దీనిని ఎంజాయ్ చేస్తున్న పరిస్థితి ఉంది. ఇద్దరు కేపిటలిస్టులకు అనుకూలంగా ఉండే విధానంతఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. ఎపియండిసి పేరు పెట్టి ఆ ఇద్దరు

కేపిటలిస్టులకు కూడా సహాయం చేసే ఉద్దేశ్యంతో, గిరిజనులకు హాని కలిగే విధంగా ప్రవర్తిస్తున్నందుకు, సరియైనటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(సర్వశ్రీ దాడి వీరభద్రరావు, బోడకుంటి వెంకటేశ్వర్లు, చిన రాజప్ప నిమ్మకాయల, వైవిబి రాజేంద్ర ప్రసాద్, అరికెల నర్సారెడ్డి, పోట్ల నాగేశ్వర్ రావు, వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి తదితర తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ పి.జె.చంద్రశేఖర్ : దీనిని వ్యతిరేకిస్తూ భారతీయ కమ్యూనిస్ట్ పార్టీ తరపున మేము కూడా వాకౌట్ చేస్తున్నాము.

(భారతీయ కమ్యూనిస్ట్ పార్టీ సభ్యులు శ్రీ జెల్లీ విల్సన్, శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : పిడిఎఫ్ తరపున మేము వ్యతిరేకిస్తున్నాము. మేము కూడా వాకౌట్ చేస్తున్నాము.

(పి.డి.ఎఫ్ సభ్యులు శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం సభ నుండి వాకౌట్ చేశారు)

**బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన**

**ప్రశ్న నెం.6251 (50)**

శ్రీ పీర్ షబ్బీర్ అహ్మద్, ఎం.ఎల్.సి

**గౌరవనీయులైన కార్మిక, ఉపాధి కల్పన, శిక్షణ, ఫ్యాక్టరీల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;**

అ) బాలకార్మికులుగా పిల్లలను నియమించుకోవడం నేరం అనే విషయం వాస్తవమేనా ;

ఆ) సంరక్షించిన బాలకార్మికుల వివరాలు, వారి పునరావాసం కోసం తీసుకున్న చర్యల వివరాలు ఏమిటి;

ఇ) బాలకార్మిక నిర్మూలనకు చేసిన శాసన పరమైన వివరాలు ఏమిటి?

## సమాధానం

## గౌరవనీయులు కార్మిక, ఉపాధి కల్పన, శిక్షణ, ఫ్యాక్టరీల శాఖ మంత్రి
## (శ్రీ దానం నాగేందర్)

అ) అవునండీ, నిషిద్ధ వృత్తుల్లో నేరంగా పరిగణించడమవుతుంది.

ఆ) 1996 నుండి 2011 వరకు కార్మిక శాఖ 36,621 మంది బాలకార్మికులను గుర్తించి, కాపాడి విడుదల చేయడమయింది. బాలకార్మికుల పునరావాసం & సంక్షేమ నిధి కొరకు రూ.51,75,000/ల మొత్తాన్ని వసూలు చేయడమయింది. 13,774 మంది బాలకార్మికులకు పునరావాసం కల్పించడమయినది. 17,713 ప్రాసిక్యూషను కేసులను దాఖలు చేయడమయింది. వీటిలో 11,447 కేసులలో నేర నిర్ధారణ చేసి, రూ.12,02,596/ల జరిమానా విధించడమయింది. ఇదే కాలంలో కనీస వేతనాలలో వ్యత్యాసాల నిమిత్తం 34,773 కేసులలో రూ.4,89,41,529/ల మొత్తంను ఇవ్వడమయింది. అంతేగాక, 2006 నుండి 2011 వరకు గల కాలంలో ఎన్‌సిఎల్‌పి సంఘాలు సుమారు 51,191 మంది బాలలకు పునరావసం కల్పించి, ప్రధాన జీవన స్రవంతిలోకి తీసుకొనిరావడమయింది.

ఇ) అవునండీ. బాలకార్మిక నిర్మూలనకు భారత ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం క్రింది చట్టాలను చేయడమయినది.

1. బాలకార్మిక (పి & ఆర్) చట్టం – 1986.
2. ఫ్యాక్టరీల చట్టం, 1948.
3. గనుల చట్టం, 1952.
4. మోటర్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ చట్టం, 1961.
5. ఎపి షాప్స్ & ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం, 1988.
6. బీడి, సిగరెట్ కార్మికుల చట్టం, 1966.
7. ప్లాంటేషన్ లేబర్స్ చట్టం, 1951.
8. అప్రెంటీస్ చట్టం, 1961.
9. వెట్టిచాకిరి వ్యవస్థ (రద్దు) చట్టం, 1976.
10. బాల నేరస్తుల న్యాయ చట్టం, 2000.
11. బాలల ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం, 2009.

శ్రీ దానం నాగేందర్ ( ఖైరతాబాద్ ) : అధ్యక్షా, రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ చట్టాన్ని అనుసరిస్తూ బాలకార్మికుల వ్యవస్థ నిర్మూలన కోసం 14.11.2009వ తేదీన రాష్ట్ర కార్యాచరణ ప్రణాళిక, కార్మికశాఖ అమలుచేస్తోంది. జిల్లాల వారీగా జాతీయ బాలకార్మిక ప్రాజెక్టు పాఠశాలలు శ్రీకాకుళంలో 13, విజయనగరంలో 23, విశాఖపట్నంలో 7, తూర్పుగోదావరిలో 40, పశ్చిమగోదావరిలో 26, గుంటూరులో 30, నెల్లూరులో 21, చిత్తూరులో 9, కడపలో 30, కర్నూలులో 9, అనంతపురంలో 11, వరంగల్‌లో 60, ఆదిలాబాద్‌లో 8, కరీంనగర్‌లో 31, ఖమ్మంలో 35, రంగారెడ్డిలో 77, మహబూబ్‌నగర్‌లో 35, నిజామాబాద్‌లో 16 ఉండగా, కృష్ణా, ప్రకాశం, మెదక్, నల్గొండ, హైదరాబాద్ జిల్లాలలో వీటిని ఇంకా గుర్తించలేదు.

ఉ. 11.50

అధ్యక్షా, పిల్లల సంఖ్యను చూసుకుంటే, శ్రీకాకుళంలో 540 మంది, విజయనగరంలో-1,150, విశాఖపట్టణం - 280, తూర్పుగోదావరి-1,964, పశ్చిమగోదావరిలో-1,300, గుంటూరు-1,500, పశ్చిమగోదావరి-1,022, చిత్తూరులో 345, కడప-1,327, కర్నూలు- 436, అనంతపురం - 447, వరంగల్- 2,999, ఆదిలాబాదు - 2,277, కరీంనగరు-1,443, రంగారెడ్డి-3,341, మహబూబ్‌నగర్-823, నిజామాబాదు - 713 మొత్తం అన్నీ కలిపి సుమారుగా 21,347 మంది విద్యార్థులు ఈ ఉపాధిని పొందుతున్నారు.

శ్రీ కనుకుల జనార్ధన రెడ్డి ( నామినేటెడ్ ) : అధ్యక్షా, బాలకార్మికులకు సంబంధించి జిల్లాలవారీగా, పకడ్బందీగా అన్ని లెక్కలను పేపర్ మీద బాగానే చెప్పారు. ఈ రోజు మన రాష్ట్రంలో ఉన్నటువంటి బాల కార్మికుల గురించి చెప్పారు, కానీ బయట రాష్ట్రాల నుండి బాలకార్మికులు వచ్చి, మన రాష్ట్రంలో పని చేస్తున్న మాట వాస్తవమా కాదా, వారిని అరికట్టడానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? మరొక విషయం ఈ రోజున గ్రేటర్ హైదరాబాదు పట్టణంలో చౌరస్థాల దగ్గర భిక్షాటన చేసుకుంటున్న వారికి సంబంధించి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె.ఆర్. అమోస్ ( అసెంబ్లీ ) : అధ్యక్షా, బాలకార్మికులకు సంబంధించి ఇంతమందికి రక్షణ కల్పించామని, స్కూళ్లు పెట్టామని మంత్రిగారు చెప్పారు. సాధారణంగా, హైదరాబాదు చుట్టుప్రక్కల కనుక చూసినట్లయితే, ఎక్కువ మంది మైనారిటీలు బాలకార్మికులుగా ఉంటున్నారు. వారికి సంబంధించి ఇనిస్టిట్యూషన్లను పెట్టడమే కాకుండా, హాస్టల్సు పెట్టడం, ఐటిఐలను పెట్టడం ద్వారా వారికి ఉపాధి కల్పించినవారవుతారు. కాబట్టి, వీరికి సంబంధించి ఏమైనా ట్రైనింగ్ కోర్సులను ఏర్పాటు చేసినట్లయితే

బాగుంటుంది, లేకపోతే తిరిగి వాళ్లు బాలకార్మికులు అయ్యే అవకాశం ఉంది, కాబట్టి ఈ విషయమై మంత్రిగారు తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ( ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు ) ః అధ్యక్షా, ప్రభుత్వం బాలకార్మికుల పాఠశాలలను నడపడం ఒక ఎత్తు అయితే, అవి ఎంత సమర్థవంతంగా నడుస్తాయో అందరికీ తెలిసిన విషయమే. కానీ, మన రాష్ట్రంలో చాలా ప్రెస్టేజియస్ ఆర్గనైజేషన్లు బాలకార్మిక వ్యవస్థకు కొరకు పాఠశాలలు, పునరావాస కేంద్రాలను నడుపుతున్నాయి. ఉదాహరణకు విజయవాడలో భారతదేశంలోనే అనాథ బాలలు ఎక్కువగా ఉన్న నగరం క్రింద ఉంది. అందులో లండన్ నుంచి ఒక వ్యక్తి వచ్చి నవజీవన్ బాల భవన్ అనే సంస్థను నడుపుతున్నాడు. అందులో సుమారు 1500 మంది బాలకార్మికులు ఉంటున్నారు. అటువంటి సంస్థలకు ప్రభుత్వ సహకారం అందిస్తోందా? అటువంటి సంస్థలకు తప్పకుండా ప్రభుత్వ సహకారం అందించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకరరావు ( రంగారెడ్డి, హైదరాబాదు )ః అధ్యక్షా, బాలకార్మికులకు సంబంధించిన యాక్టు సక్రమంగా ఇంప్లిమెంటు కాలేదన్నది మా ఆవేదన. ముఖ్యంగా జిల్లాల వారీగా చూసినట్లయితే ఇందులో ఎక్కువగా జిల్లా కలెక్టర్లు మానిటర్ చేయాలని ఈ యాక్టులో పెట్టడం జరిగింది. కానీ, ఇప్పటికే జిల్లా కలెక్టర్లు రెవెన్యూ మొదలైన అంశాలలో అందరూ ఓవర్ బర్డెన్ అయ్యి, ఈ అంశాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదు. కాబట్టి దీనికి సంబంధించి పర్మనెంటుగా ఒక లెజిస్లేటివ్ బాడీ మానిటరింగ్ చేసే ఆలోచన ఏమైనా ఉందా? మరొక విషయం చైల్డ్ లేబర్‌కు సంబంధించి కొన్ని క్యాటగిరీలు ఉన్నాయి, అందులో పెట్రోలు బంకులో పనిచేసేవారికి సంబంధించి కొంత ఎగ్జమ్షన్ ఇచ్చారు. చైల్డ్ లేబర్ అంటే, ఎక్కడైనా ఒకటే కదా, అందులో ఎక్కడ పని చేసినా ఒకే విధంగా వస్తారు కాబట్టి, ఇందులో కూడా ఇన్‌క్లూడ్ ఉన్నదా, లేదా అన్న విషయం చెప్పాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

అదేవిధంగా, 14 సంవత్సరాలలోపు ఉన్న వీధి బాలలకు సంబంధించి వారికీ, వీరికీ ఒక ప్రదేశంలో వేయడం వలన అక్కడ ఉన్నటువంటి వాతావరణం చెడిపోవడానికి ఆస్కారం ఉంటుంది కాబట్టి, వీరిని సెపరేట్ చేసే అవకాశం ఏదైనా ఉందా అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః ప్రభాకరు గారు, మీకు మంత్రిగారు, లేబరు ఆఫీసు అన్నీ తెలుసు. మీరు ఎప్పుడైనా ఈ విషయాల మీద ఎంక్వైరీ చేశారా? You will take action...

శ్రీ ఎం.ఎస్. ప్రభాకరరావు ః అధ్యక్షా, వారు చాలా సిన్సియరుగా పనిచేస్తున్నారు...

మిస్టర్ ఛైర్మన్ ః ఒక అంశానికి సంబంధించి సీరియసుగా ఉన్నప్పుడు, దానికి ఒక రిప్రజెంటేషన్‌ను ఇచ్చి, సంబంధిత ఆఫీసరు చేత ఎగ్జామిన్ చేయించి, తరువాత వాటిమీద యాక్షన్

చేయిస్తే బాగుంటుంది కానీ, అలా కాకుండా అన్నీ ఇక్కడే అంటే ఎలా? ఇంతకుముందు బాలసుబ్రహ్మణ్యం గారూ, మీరు చెప్పిన విషయాలు చాలా మంచివి ఉన్నాయి. కాబట్టి వీటన్నింటికి సంబంధించి ఏమైనా చర్యలు తీసుకుంటే బాగుంటుంది. ఒక వేళ అవి ఫెయిల్ అయినట్లయితే, you can raise such issues in the House.

SRI M.S. PRABHAKARA RAO: O.K. Sir, next time I will do accordingly.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, 18 సంవత్సరముల వయస్సు వరకూ బాల బాలికలు వారు పనులలోకి వెళ్ళకపోయినా, చదువుకోకపోయినట్లయితే, ఇంటిదగ్గర ఉన్నప్పటికీ వాళ్ళను బాలకార్మికులుగానే వ్యవహరించాలని ఉన్నది. ఈ విషయాన్ని మన ప్రభుత్వం ఎంతవరకూ దృష్టిలో ఉంచుకున్నదో తెలియజేయాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ దానం నాగేందర్ : అధ్యక్షా, ఈ పథకం క్రింద జిల్లాకు 2,000 మంది బాలకార్మికులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. సభ్యులు శ్రీ ప్రభాకరు గారు చెప్పినట్లుగా వీధి బాలలు, అనాధలకు సంబంధించి చైల్డ్ లేబర్ క్రింద సుమారు 81 కేంద్రాలలో వీరికి శిక్షణ ఇచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అదేవిధంగా, Inter-State Migrate Labour Act చట్టం క్రింద సమగ్రంగా అమలు చేయడానికి రంగారెడ్డి జిల్లాలో సింబాలిక్‌గా ఒక కార్యక్రమాన్ని కూడా చేపట్టడం జరిగింది. దానికి ప్రత్యేకంగా ఎన్.జి.ఓ.ల సహకారంతో ఈ కార్యక్రమం అమలు అయ్యేలా చేస్తున్నాము. చాలామంది చైల్డ్ లేబర్లు ఫన్‌క్షన్ హాల్స్‌లోనూ, సికింద్రాబాదు చుట్టుప్రక్కల, మొదలైన చోట్ల అనేక మంది పనిచేస్తున్నారు. కాబట్టి, బాలకార్మికులు ఎక్కడెక్కడ ఉంటున్నారో, వారందరినీ ఒక దగ్గరకు తీసుకువచ్చే విధంగా తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఈ బాలకార్మికులకు సంబంధించి ప్రైవేటు సంస్థలు నిర్వహిస్తున్నవారికి ప్రభుత్వం నుండి ఏదైనా సహకారం అందిస్తారా అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఎన్.జి.ఓ.లు కానీ, మరెవరైనా బాలకార్మికులకు సంబంధించి చాలా సీరియస్‌గా పనిచేసేవారు ఉన్నారు. నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా ఒక వ్యక్తి లండన్ నుండి వచ్చి విజయవాడలో నవజీవన్ బాలభవన్ అనే సంస్థను నిర్వహిస్తున్నారు. అతను గతంలో బ్రిటీష్ దేశంలో బాలకార్మికుడు. అతను అక్కడ చదువుకొని, పైకి వచ్చి, మన దేశం వచ్చి, విజయవాడలో ఈ సంస్థను నెలకొల్పి అనేకమంది బాలకార్మికుల సంక్షేమానికి కృషిచేస్తున్నాడు. ఆ సంస్థకు గతంలో సబ్సిడీ బియ్యం ప్రభుత్వం ద్వారా ఇచ్చేవారు. ప్రస్తుతం వాటిని రద్దు చేశారు. అతని క్రింద సుమారు 1,500 మంది బాలకార్మికులు ఉంటున్నారు. కాబట్టి, ప్రభుత్వం అటువంటి సంస్థకు సహకారం అందిస్తారా అని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ దానం నాగేందర్ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశానికి సంబంధించి సాంఘికంగానూ, ఓరియెంటెడ్‌గానూ, ఎన్.జి.ఓ.లకు సంబంధించిన సంస్థలు మొదలైన వాటిని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వ పరంగా కావలసిన సహకారం అందించడం జరుగుతోంది. ఎవరికైనా అటువంటి సహకారం అందకపోతే ఆ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినట్లయితే, తప్పకుండా వాటిని ఎగ్జామిన్ చేస్తాము. We will definitely examine it and whatever best possible that can be done on behalf of the Government.

**ప్రభుత్వ శాఖలలో నియామకాలు**

ప్రశ్న నెం. 6186(49)

డా. కె. నాగేశ్వర్, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కొరకు వివిధ నోటిఫికేషన్లను జారీ చేసిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, భర్తీ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయడానికి చేపట్టిన చర్యలు ఏమిటి ;

ఇ) ప్రభుత్వ శాఖలలో ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఖాళీలను భర్తీ చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారి తరపున వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ)

అ) అవునండీ.

ఆ) సంబంధిత శాఖలు నోటిఫికేషన్ల సమయంలోనే వ్రాత పరీక్షల తేదీలను ప్రకటిస్తూ, నిర్ణయించిన తేదీల ప్రకారంగా పరీక్షలను నిర్వహిస్తున్నాయి.

ఇ) ఆవశ్యకత ఖాళీల ఆధారంగా పదవులను భర్తీ చేయడానికి సంబంధించి తగిన సమయంలో నిర్ణయం తీసుకోవడమవుతుంది.

డా. కె. నాగేశ్వర్ ( మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ) : అధ్యక్షా, శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత చాలా నోటిఫికేషన్లు వచ్చాయి. చాలామంది నిరుద్యోగ విద్యావంతులు సంతోషపడుతున్నారు. ముఖ్యమంత్రిగారిని మేము కూడా అభినందిస్తున్నాము. కానీ, ఈ నోటిఫికేషన్లు అన్నీ ఒకే సంవత్సరంలో వస్తున్నాయి. అవి కూడా రాజకీయ అనిశ్చిత లేదా ఎన్నికల ముందర వస్తున్నాయి. ఇవి కాకుండా, మేము అనేది ఏమిటంటే, మీకు ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ ఉండదు కాబట్టి, కానిస్టేబుల్ నుండి డిఎస్‌పి వరకూ, డెప్యూటీ కలెక్టరు నుండి టీచరు వరకూ ఆ సంవత్సరంలో ఎన్ని ఉద్యోగాలు ఖాళీలు అయితే, అన్ని ఖాళీలను కానీ లేకపోతే మీరు ఎన్ని ఖాళీలను భర్తీ చేయాలనుకుంటే అన్నింటినే భర్తీ చేయండి. మేము ఎన్ని అని కూడా అనము. యుపిఎస్.సి. సర్వీసు మాదిరిగా ఎప్పుడు ప్రిలిమ్స్ ఉంటాయి, ఎప్పుడు మెయిన్స్, ఎప్పుడు సెలెక్షన్స్ ఉంటాయనేది వివరంగా ఒక టైంటేబుల్ ప్రకారం ఉంటుంది. కాబట్టి, ఆ విధంగా మీరు కూడా దీనికి సంబంధించి ఒక టైం టేబులును పెట్టుకుంటే బాగుంటుంది. అలా చేయడం వల్ల, నిరుద్యోగ విద్యావంతులకు ఒక కాన్ఫిడెన్స్ వస్తుంది. రెండు, మూడు సంవత్సరాలకు అయినా ఉద్యోగం వస్తుందనే కాన్ఫిడెన్స్ ఉంటుంది, కావున వారు ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రయత్నాలు చేస్తారు. అందులో వచ్చిన వారికి ఉద్యోగాలు వస్తాయి, రాని వారు ఏదో ఒక ప్రైవేటుగా పని చేసుకుంటారు. ఈరోజు 2008లో నోటిఫికేషన్ ఇస్తే, అది దాదాపు 2011లో పూర్తి అవుతోంది. దీనివల్ల దీర్ఘకాలం జాప్యం జరగడం వలన ప్రభుత్వానికి అటు విద్యావంతులకు కూడా మంచిది కాదు. దీనిని పరిశీలించమని నేను మూడవ ప్రశ్న అడిగితే, దానికి మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో అవునన్నారా! కాదన్నారా! ఈ ప్రశ్న ఉత్పన్నం కా దా ! అన్న విషయం నాకు అర్థం కాక నేను ఎక్కువ సప్లిమెంటరీలు అడగడం లేదు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ( గుంటూరు వెస్ట్ ) : అధ్యక్షా, ప్రభుత్వ శాఖలలో ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఖాళీలను భర్తీ చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా అని అడిగిన ప్రశ్నకు అవసరాన్ని బట్టి ఖాళీల ఆధారంగా పదవులను భర్తీ చేస్తామని చెప్పడం జరిగింది. గౌరవ సభ్యులు డా. కె. నాగేశ్వర్ గారు చెప్పిన సూచనలను పరిగణనలోనికి తీసుకుని, పరిశీలిస్తాము.

MR. CHAIRMAN: **LCQ No. 5904 (114) – Abolition of Department of Small Savings -** is postponed at the request of the Member.

**కాకినాడ సెజ్ కొరకు ప్రైవేటు భూమిని సేకరించుట**

ప్రశ్న నెం. 6166 (39)

సర్వశ్రీ నిమ్మకాయల చినరాజప్ప, బొడ్డు భాస్కర రామారావు, దాడి వీరభద్ర రావు, ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) "ఓఎన్‌జిసి" పేరిట కాకినాడ "సెజ్" కోసం దాదాపు 10,000 ఎకరాల ప్రభుత్వ, అసైన్డ్, ప్రైవేటు భూమిని సేకరించడం జరిగిందా;

ఆ) దరిమిలా ఆ భూమిని ప్రైవేటు డెవలపరుకు కేటాయించడం జరిగిందా;

ఇ) భూ సేకరణ నిమిత్తం చెల్లించిన నష్టపరిహారం మొత్తం ఎంత; భూమి నిమిత్తం "సెజ్" డెవలపరు చెల్లించిన మొత్తం ఎంత;

ఈ) "సెజ్" పురోగతి, పెట్టిన పెట్టుబడులు, నెలకొల్పిన పరిశ్రమలు, కల్పించిన ఉపాధికి సంబంధించిన వివరాలను సభాసమక్షంలో ఉంచడమవుతుందా?

గౌరవనీయులైన భారీ పరిశ్రమలు, చక్కెర, వాణిజ్య, ఎగుమతుల అభివృద్ధి శాఖ మంత్రి (డా. జె. గీతారెడ్డి)

అ) రిఫైనరీ, ఇతర పరిశ్రమల కోసం కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలిని ఏర్పాటు చేయడానికి 2005,

డిసెంబరు, 2006, జనవరి మాసాలలో యు. కొత్తపల్లి, తొండంగి మండలాల్లో 8120 ఎకరాల 92

సెంట్ల విస్తీర్ణం కోసం భూ సేకరణ చట్టంలోని 4 (1) విభాగం క్రింద ప్రకటనను జారీ చేయడమయింది. చమురు, సహజ వాయు కమీషను (ఓఎన్‌జిసి)కు సబ్సిడరీ సంస్థ అయిన

మంగళూరు రిఫైనరీ, పెట్రో కెమికల్స్ ప్రైవేటు లిమిటెడు (ఎంఆర్‌పిఎల్), కాకినాడ సీ పోర్ట్స్ లిమిటెడు (కెఎస్‌పిఎల్), ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లీజింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడు (ఐఎల్‌అండ్‌ఎఫ్ఎస్) మొదలైన సంస్థలు కలిసి కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి (కెఎస్ఇజెడ్)ను ఏర్పాటు చేశారు.

ఆ) ప్రైవేటు డెవలపరు అయినట్టి కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి ప్రైవేటు లిమిటెడ్ తరపున భూసేకరణను చేపట్టడమయింది.

ఇ) ఎకరాకు రూ.1,50,000/ల నుండి రూ.2,25,000/-ల వరకు మార్కెటు విలువను నిర్ణయిస్తూ తూర్పుగోదావరి జిల్లా కలెక్టరు 3400 ఎకరాల 13 సెంట్ల విస్తీర్ణాన్ని సేకరించడం జరిగింది. ఈ విస్తీర్ణానికి గానూ, 2007-08లో 2491.59 ఎకరాల విస్తీర్ణాన్ని స్వాధీనం చేయడం జరిగింది. 2010, డిసెంబరులో గౌరవ హైకోర్టు స్టే ఎత్తివేసిన తరువాత, 2011, జనవరి, ఫిబ్రవరిలో మిగిలిన 908.54 ఎకరాల విస్తీర్ణాన్ని స్వాధీనం చేయడం జరిగింది. అన్ని బూ సేకరణ కేసులలోనూ, లోక్ అదాలత్ ఆదేశాలననుసరించి, భూ సేకరణ సమయంలో నిర్ణయించిన పరిహారమునకు లోక్ అదాలత్‌లో ఆమోదించిన రూ.3.00 లక్షల మిగిలిన వ్యత్యాసాన్ని కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి అవార్డీలకు తిరిగి చెల్లిస్తున్నది. ఎకరాకు రూ.3.00 లక్షల పరస్పర అంగీకార ధర చొప్పున రైతుల నుండి నేరుగా 4563 ఎకరాల 06 సెంట్ల విస్తీర్ణాన్ని కొనుగోలు చేసినట్లు కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి తెలియజేసింది.

ఈ) కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి మౌలిక సదుపాయాలను కల్పించడం కోసం భూమిని అభివృద్ధి చేస్తున్నది.

*మ.12.00*

శ్రీ చిన రాజప్ప నిమ్మకాయల ( స్థానిక సంస్థలు ) : అధ్యక్షా! తూర్పుగోదావరి జిల్లా, కాకినాడలో సెజ్ నిమిత్తం 2005వ సంవత్సరంలో ఓఎన్‌జిసి కోసం పదివేల ఎకరాలు అక్వైర్ చేయాలని నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. మూడు మండలాలలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ప్రభుత్వ పరంగా కార్యక్రమం చేపడతామని జి.ఓలో పేర్కొని, అప్పటి ముఖ్యమంత్రిగారి సమక్షంలో ఓఎన్‌జిసి అగ్రిమెంటు అయింది. ఆ తరువాత కె.వి.రావు అనే ఒక ప్రయివేటు వ్యక్తి కాకినాడ సీపోర్టుకు సంబంధించి 4500 ఎకరాలను ప్రయివేటు రిజిస్ట్రేషన్ చేయించడం, ఆ రిజిస్ట్రేషన్‌కు రాయితీ ఇవ్వడం జరిగింది. అంటే ఒక ప్రయివేటు వ్యక్తికి రాయితీ ఇచ్చారు. ఓఎన్‌జిసి బ్యాక్ వెళ్ళిందని మంత్రిగారు చెపుతున్నారు. అలాంటప్పుడు ఈ భూములను తిరిగి రైతులకు వెనక్కు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే రెండు పంటలు పండే మంచి భూమి ఇది. అక్కడ మత్స్యకారులు కూడా ఉన్నారు. రెతులందరూ కూడా భూమిని అప్పగించమని గొడవ చేస్తున్నారు. దీనిమీద చాలా గొడవలు జరిగి ఇప్పటికే దాదాపు 67 మంది మీద కేసు పెట్టడం జరిగింది. ఖచ్చితంగా భూమిని రైతులకు వెనక్కు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. ఓఎన్‌జిసి మంచి ప్రాజెక్టు అని జిల్లా వాసులందరూ కూడా భూమిని ఇచ్చారు.

డా జె.గీతారెడ్డి: అధ్యక్షా! ఎంఒయులో సంతకం చేసినపుడు ఒక్క ఓఎన్‌జిసి మాత్రమే లేదు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లీజింగ్ అండ్ ఫైనాన్సెస్ ఒకటి, కాకినాడ సీ పోర్ట్ లిమిటెడ్ ఈ మూడు కంపెనీలతో ఎంఒయు ఎంటర్ అయ్యారు. ఒఎస్‌జిసి, ఐఎల్ఎఫ్ఎస్, కె.ఎస్.పి.ఎల్ తో మెమొరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ వచ్చింది. ఆ తరువాత ఎస్.పి.వి ఫాం అయింది. అంటే ఇన్ని కంపెనీలు ఒక దగ్గరకు వచ్చినపుడు స్పెషల్ పర్పస్ వెహికిల్ – కాకినాడ సెజ్ లిమిటెడ్ అనేది ఒకటి ఫాం అయింది. I want to reiterate once again, in the year 2002 Government of Andhra Pradesh vide G.O.MS. No. 197, Dt.23.04.2002 of General Administration Department has recommended the proposal of Kakinada Sea Ports Limited (KSPL) to the Ministry of Commerce and Industries, New Delhi for establishment of Special Economic Zone Project under private sector investment. అంటే టిడిపి హయాంలోనే డైరెక్టుగా కె.ఎస్.పి.ఎల్‌కి అప్రూవల్ ఇవ్వాలని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి రెకమండ్ చేసిన విషయాన్ని నేను గుర్తుచేస్తున్నాను. ఆ రోజు ఉన్నటు వంటి టిడిపి గవర్నమెంటు చేత...... on 27.11.2002 approval was accorded by the Government of India. కాబట్టి ఈ ఇస్యూ అంతా స్టార్ట్ చేసింది ఎవరండీ? ఒక ప్రయివేటు వ్యక్తికి ఇస్తామన్నది మేము కాదుకదా? గతంలో టిడిపి హయాంలో ఒప్పందం జరిగింది. వారు (టిడిపి) రెకమండ్ చేయడం, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అప్రూవ్ చేయడం జరిగింది. మా గవర్నమెంటు వచ్చిన తరువాత ది. 31.08.2004 న ఒఎస్‌జిసి, ఐఎల్ఎఫ్ఎస్, కె.ఎస్.పి.ఎల్ లను కలిపి ఒక ఎస్.పి.వి (స్పెషల్ పర్పస్ వెహికిల్) ఫాం అయింది. లోక్ అదాలత్‌కు రూ.3 లక్షలు కట్టి భూమిని తీసుకోవడం

జరిగింది. ప్రయివేటు సంస్థలకు చెందిన వారు కొంత వరకు భూమిని డైరెక్టుగానే తీసుకోవడం జరిగింది. ఇందులో for whatever reasons known to them, we have pursued it relentlessly. డా వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు, అప్పుడు ఉన్నటువంటి నాచురల్ గ్యాస్ మినిస్టర్ శ్రీ మురళీదేవరాతో ఒఎన్‌జిసి విషయంలో ఒత్తిడి తెచ్చి పార్టిసిపేషన్ తప్పనిసరిగా ఉండాలని కన్విన్స్ చేసి, ప్రధానమంత్రిని కలవడం, పదే పదే లెటర్లు రాయడం చేసి ఒఎన్‌జిసి ఉండాలనే ప్రయత్నం చేసారు. ఆ తరువాత ఎస్.పి.వి వారి బోర్డు మీటింగులో, ఒఎన్‌జిసి వారు, మేము బ్యాక్ అవుట్ అవుతున్నామని చెప్పడంతో, ఇంకొక పార్టీ ఎంటర్ అయిందని సభకు మీద్వారా తెలియచేస్తున్నా ను.

శ్రీ చిన రాజప్ప నిమ్మకాయల: అధ్యక్షా! ఈ ఒప్పందం 2005వ సంవత్సరంలో జరిగింది. ఒఎన్‌జిసి వెనక్కి వెళ్ళింది కాబట్టి ఆ భూమిని రైతులకు వెనక్కి ఇవ్వాలని కోరుతున్నాము. థర్డ్ పార్టీకి కాదు, రైతుకు ఇవ్వమని కోరుతున్నాను. కొత్తగా జి.ఎం.ఆర్ కి ఇవ్వడానికి ప్రపోజల్ ఒకటి తయారయింది అంటున్నారు. రైతులు భూమిని ఇవ్వడానికి ఒప్పుకోవడం లేదు కనుక వారికి భూమిని వెనక్కు ఇవ్వమని కోరుతున్నాము. అలాగే సెంట్రల్ గవర్నమెంట్ ఈ సెజ్ ని యాక్సప్ట్ చేయలేదు, ప్రపోజల్ ని వెనక్కు పంపింది అనేది వాస్తవమా, కాదా అని అడుగుతున్నాము.

డా జె.గీతారెడ్డి: అధ్యక్షా! ఎస్.పి.వి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మీటింగులో వారు నిర్ణయం తీసుకొని, జి.ఎం.ఆర్ వారిని కలుపుకున్నారు. బోర్డు లెవల్ లోనే డెసిషన్లు అయిపోయాయి. జి.ఎం.ఆర్‌కి ఇచ్చిన భూములను రైతులకు వెనక్కి ఇవ్వాలి అని అంటున్నారు. భూమికి సంబంధించి రైతులకు డబ్బులు కట్టేయడం జరిగింది. We have to study that aspect. ఇందుకోసం లీగల్‌గా కూడా ఒపీనియన్ తీసుకోవాల్సి ఉంటుంది. కాకినాడ సెజ్ ఎవరికైతే అలాట్ చేశామో, జి.ఎం.ఆర్ కని ప్రత్యేకంగా చెప్పడం లేదు. As I told it is a Special Purpose Vehicle (S.P.V). కాకినాడ సెజ్ అలాట్‌మెంట్ జరిగిందని చెప్పాము కానీ ఒక ప్రత్యేకమైన వ్యక్తికి అని చెప్పడం లేదు. It's a combined decision. ఆ డెసిషన్లు బోర్డు లెవల్లో వారు తీసుకుంటున్నారు. We are taking the responsibility of resettlement and rehabilitation అని చెప్పి ఇళ్ళు కట్టడం, స్కూళ్ళు కట్టడం లాంటివన్నీ చేయడం జరిగిందని చెపుతున్నారు. They will certainly go ahead అనే నమ్మకాన్ని క్రియేట్ చేసుకొని ముందుకు వెళ్ళాలి. అపనమ్మకం ఉంటే ఇన్వెస్టర్లను డిస్కరేజ్ చేసినట్లుగా ఉంటుంది కాబట్టి It is a Special Purpose Vehicle form, GMR alone cannot take a decision in this issue.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా! ఒఎన్‌జిసి అనేటు వంటి పేరు చెప్పడం వల్ల ఒక మంచి ప్రెస్టేజియస్ ఇనిస్టిట్యూషన్ వస్తుంది కదా అనే ఉద్దేశ్యంతో రైతులు కూడా ల్యాండు అక్విజిషన్‌కు సహకరించారు. తరువాత ఒఎన్‌జిసి మీద ఒత్తిడి తీసుకువచ్చి, ఒఎన్‌జిసి వెనక్కు వెళ్ళేలా చేసారు. ఒఎన్‌జిసి వాళ్ళు మొత్తం భూమి కాకపోయినా కనీసం సగమైనా ఇవ్వమని అడిగారు. అదికూడా జరగలేదు. కె.వెంకటేశ్వరరావు అనే బినామీ పేరుతో భూమిని తీసుకున్నారు. ఈయన విశాఖపట్నంకు

సంబంధించిన వ్యక్తి, మాకు పరిచయం ఉన్న వ్యక్తే. ఒక పరిశ్రమ పెట్టేంత స్థోమత ఉన్న వ్యక్తి కాదు. కేవలం ఆయన పేరు వాడుకున్నారు. అసలు వ్యక్తి వేరొకరు ఉన్నారు. ఒ.ఎన్.జి.సి ఎప్పుడైతే వెనక్కు వెళ్ళిపోయిందో, ఆ భూమిని వెంటనే రైతులకు ఇవ్వాలికదండీ? అలా ఇవ్వకుండా ఆ భూమి ఇంకొకరికి కేటాయించి వారు వేరే వేరే పనులకోసం వినియోగించుకునేలా చేస్తే రైతులను మోసం చేసినట్లే కదా. కేంద్ర ప్రభుత్వం తాలూకు సంస్థలకు ఇస్తే ఎవరికీ అభ్యంతరం లేదు. ఆ అగ్రిమెంటు ఎప్పుడైతే ఫెయిల్ అయి, నోటిఫికేషన్ అమలు పరచలేదో, ఆ భూమిని వెంటనే రైతులకు ఇవ్వాలి. అంతేకాకుండా ప్రయివేటు వ్యక్తులు ఇంకొక 4000 ఎకరాలను సెజ్ క్రింద ఎక్వైర్ చేసుకున్నారు. రియల్ ఎస్టేట్ బిజినెస్ కింద తీసుకుని అమ్ముకుంటారు. అందులో రైతుల భూములను కలిపేస్తున్నారు. రెండు లక్షలకు తీసుకొని, యాభైలక్షలకు అమ్ముకుంటారు. రైతులకు ఇస్తే వారు బాగుపడతారు. దానిమీద తగినటువంటి చర్యలు తీసుకుని, రైతుల దగ్గర నుంచి తీసుకున్న భూమిని తిరిగి రైతులకు ఇచ్చే విధంగా ఏమైనా చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందా?

12.10PM

డా. జె. గీతారెడ్డి : అధ్యక్షా, అక్కడి రైతులతో మాట్లడి కోర్టులకి వెళ్లద్దని చెప్పాను. అయినా కూడా లోక్ అదాలత్‌కు వెళ్లారు. దానికి లోక్ అదాలత్ వారు చెప్పింది ఏమిటంటే, వారికి లక్ష న్నర, రెండు లక్షలు కాదండి. మూడు లక్షలు ఇవ్వాలి అని చెప్పడం జరిగింది, దానికి వారికి మూడు లక్షలు ఇవ్వడం జరుగుతోంది. లోక్ అదాలత్ చెప్పినా, హైకోర్టు వారు చెప్పినా, It is going as per the permitted legal rules అన్న మాట. అలాగే గౌరవ ప్రతిపక్ష సభ్యులు అడిగినట్లు, ఒక వ్యక్తికి ఇవ్వడం జరిగింది. దాడి వీరభద్ర రావు గారూ 2002లో టి.డి.పి. టైములో మీరు డైరెక్టుగా ఒక వ్యక్తికి ఇవ్వడం జరిగింది. కె.ఎస్.పి.ల్. ఎవరండి? కె.వి. రావు గారేనా? కె.వి. రావు గారికి ఇవ్వమని అప్పుడు మీరు డైరెక్టుగా You have recommended the proposal of Kakinada Sea Ports Limited (KSPL) to the Ministry of Commerce and Industries, New Delhi for establishment of Special Economic Zone Project under private sector investment, that is what you have mentioned in the Question and the Government of India అప్రూవు చేసి పంపంచడం కూడా జరిగింది. మేము వచ్చిన తరువాత ఒక Oil and Natural Gas Commission (O.N.G.C) కాదు, Last time Oil and Natural Gas Commission (ONGC), showed some interest, Kakinada Sea Ports Limited (KSPL) and Infrastructure Leasing and Financial Services Limited (IL&FS) ఈ ముగ్గురిని పిలిచి ఒక Special Purpose Vehicle (S.P.V) form చేసిన తరువాత we went forward. ఎన్నిసార్లు ప్రధాన మంత్రి గారిని అలాగే మంత్రి గారిని కలవడం, లేఖలు కూడా వ్రాయడం జరిగినా, Yet for whatever the reasons known Oil and Natural Gas Commission (ONGC) has gone back అనే విషయాన్ని మళ్లీ మీకు రిపీట్ చేస్తున్నాను. The land has been allotted to Kakinada Special Economic Zone (KSEZ) which is developing and if at all the land gets diverted for any other purpose then we can take back the land as per the legal norms.

MR. CHAIRMAN: Now, the House is adjourned for 15 Minutes for tea break.

(The House then adjourned at 12.12 P.M for 15 minutes)

12.40 p.m.

(తేనీటి విరా అనంతరం – మధ్యాహ్నం 12.40గంటలకు సభ పునఃప్రారంభమైనది. గౌరవ చైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )

Dr. J. GEETHA REDDY: Chairman Sir, I would like to stand corrected one comment which I have made. I have said that last year 2002లోనే అప్పుడున్నటువంటి టిడిపి గవర్నమెంటు – గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు ప్రపోజల్స్ పంపించిందని చెప్పాను. అప్పుడు ఒక వ్యక్తి గురించి మాట్లాడుతుంటే కె.వి.రావు అనే పేరు మెన్షన్ చేశాను. K.V.Rao has come later on 2005. అప్పుడు వాళ్ల ప్రయత్నం చేసేటపుడు some relation company వాళ్లున్నారని కరెక్షన్.

శ్రీ చేరుపల్లి సీతారాములుః సార్, పిటిషన్స్ వున్నాయి.

MR. CHAIRMAN: Calling Attentions కు సంబంధించి deemed to have been answered అని అందామా? Now, item No.2 Call Attentions.

**శారీరకంగా వికలాంగులైన చెవిటి, మూగ, అంధులకు కల్పిస్తున్న హాస్టలు సదుపాయాల గురించి ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలోని కార్యవిధాన నిర్వహణ నియమావళిలోని 70వ నియమం క్రింద శాసనమండలి సభ్యులు శ్రీ చుక్కా రామయ్య, శ్రీ దాడి వీరభద్రరావు, శ్రీ జల్లి విల్సన్, శ్రీ చెరుపల్లి సీతారాములు గారలు ఇచ్చిన నోటీసు (సిఎనెం.182) కు సమాధానంగా గౌరవనీయులైన ఇందిరా క్రాంతి పథం, మహిళల, శిశువుల, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రిగారు చేయు వివరణ.**

---

**వివరణ / సమాధానం :**

ప్రస్తుతం రాష్ట్రంలో మంజూరు చేసిన 4215 మంది ప్రవేశ సామర్థ్యంతో 40 హాస్టళ్ళు, 3 సదనాలు పని చేస్తున్నాయి. ఈ హాస్టళ్ళు, సదనాల స్వరూపాన్ని ఈ క్రింద చూపడమయింది.

**హాస్టళ్ళు :**

| | | | |
|---|---|---|---|
| 1. | శారీరక వికలాంగులైన బాలురు | - | 16 |
| 2. | శారీరక వికలాంగులైన బాలికలు | - | 8 |
| 3. | శారీరక వికలాంగులైన పురుషులు | - | 4 |
| 4. | శారీరక వికలాంగులైన మహిళలు | - | 1 |
| 5. | దృష్టిలోపం గల బాలురు / పురుషులు | - | 7 |
| 6. | దృష్టిలోపం గల బాలికలు | - | 2 |
| 7. | వినికిడి లోపం గల బాలురు | - | 1 |
| 8. | వినికిడి లోపం గల బాలికలు | - | 1 |

**సదనాలు :**

| | | | |
|---|---|---|---|
| 1. | పురుషులు / మహిళలు | - | 2 |
| 2. | మహిళలు | - | 1 |
| | మొత్తం | - | 43 |

-2-

వినికిడి లోపం గల విద్యార్థుల కోసం తూర్పు గోదావరి జిల్లాలో ఒకటి బాలుర కోసం, మరొకటి బాలికల కోసం రెండు హాస్టళ్ళు పని చేస్తున్నాయి.

| | | |
|---|---|---|
| 1. | తూర్పు గోదావరి | ప్రభుత్వ బధిరుల బాలుర హాస్టలు, కాకినాడ.<br>ప్రభుత్వ బధిరుల బాలికల హాస్టలు, కాకినాడ. |

అంతేకాక, వికలాంగుల సంక్షేమ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ నియంత్రణ క్రింద ఆంధ్రప్రదేశ్ లోని దృష్టిలోపంతో వికలాంగులైన వ్యక్తుల కోసం 9 హాస్టళ్ళు / సదనాలు పని చేస్తున్నాయి. ఆ వివరాలు క్రింది విధంగా వున్నాయి :-

| | | |
|---|---|---|
| 1. | చిత్తూరు | ప్రభుత్వ అంధుల సదనం, తిరుపతి. |
| 2. | కడప | ప్రభుత్వ అంధుల బాలుర హాస్టలు, కడప. |
| 3. | గుంటూరు | అంధుల కోసం ప్రభుత్వ హాస్టలు, నరసారావు పేట. |
| 4. | హైదరాబాదు | దృష్టిలోపం గల బాలికల కోసం ప్రభుత్వ హాస్టలు, బి-బ్లాక్, మలక్‌పేట.<br>దృష్టిలోపం గల బాలుర కోసం ప్రభుత్వ హాస్టలు, దారుషిఫా.<br>దృష్టిలోపం గల పురుషుల కోసం ప్రభుత్వ సదనం, నానల్‌నగర్.<br>దృష్టిలోపం గల పురుషుల కోసం ప్రభుత్వ సదనం, భవానీ నగర్ (మూసారంబాగ్).<br>దృష్టిలోపం గల పురుషుల కోసం ప్రభుత్వ సదనం, సాలార్జంగ్ కాలనీ.<br>కళాశాలలకు వెళ్లే దృష్టిలోపం గల బాలికల కోసం ప్రభుత్వ హాస్టలు, శాలివాహన నగర్. |

హాస్టలు విద్యార్థులకు ఈ క్రింది సౌకర్యాలను సమకూర్చడమవుతున్నది. అవి ఈ క్రింది విధంగా వున్నాయి.

బోర్డర్లు, ఇన్‌మేట్స్‌కు ఉచిత బోర్డింగు, లాడ్జింగు సౌకర్యాలను సమకూర్చడమయింది. వారికి ఉచితంగా కాస్మోటిక్ ఛార్జీలు, దుస్తులు, బెడ్డింగు మెటీరియల్, ప్లేట్లు, గ్లాసులు, ట్రంక్ పెట్టెలు, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, మందులు మొదలైనటువంటి సౌకర్యాలను కూడా సమకూర్చడమయింది.

| | | | |
|---|---|---|---|
| 1. | బెడ్డింగు మెటీరియల్ | - | 10 శాతం పెంపుతో ప్రతి సంవత్సరం రూ. 300/-ల చొప్పున ఒక జత బెడ్డింగు మెటీరియల్. |
| 2. | దుస్తులు | - | సంవత్సరానికి 4 జతల యూనిఫారమ్ దుస్తులు. |
| 3. | దుస్తులు కుట్టించుకోవడానికి ఛార్జీలు | - | సంవత్సరానికి ప్రతి విద్యార్థికి ( 40X4 జతలు) రూ. 160/-లు. |
| 4. | కాస్మోటిక్ ఛార్జీలు | - | నెల ఒక్కింటికి రూ. 62/-లు (బాలురకు), రూ. 75/-లు (బాలికలకు). |

## 2. వికలాంగుల కొరకు నైవాసిక పాఠశాలలు :

రాష్ట్రంలో 11 నైవాసిక పాఠశాలలు ( 5 దృష్టిలోపం గల విద్యార్థులకు, ఆరు వినికిడి లోపం గల విద్యార్థులకు), 2 జూనియర్ కళాశాలలను బాపట్లలో ఒకటి వినికిడి లోపం గల విద్యార్థుల కోసం, మహబూబ్‌నగర్‌లో మరొకటి దృష్టిలోపం గల విద్యార్థుల కోసం పనిచేస్తున్నాయి. ఆ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

-4-

**బధిరుల కోసం నైవాసిక పాఠశాలలు :**

| వరుస సంఖ్య | పాఠశాల పేరు | | |
|---|---|---|---|
| 1. | బధిరుల నైవాసిక పాఠశాల | - | మిర్యాలగూడ. |
| 2. | బధిరుల నైవాసిక పాఠశాల | - | బాపట్ల. |
| 3. | బధిరుల నైవాసిక పాఠశాల | - | హైదరాబాదు. |
| 4. | బధిరుల నైవాసిక పాఠశాల | - | కరీంనగర్. |
| 5. | బధిరుల నైవాసిక పాఠశాల | - | ఒంగోలు. |
| 6. | బధిరుల నైవాసిక ప్రాథమిక పాఠశాల | - | విజయనగరం. |
| 7. | బధిరుల నైవాసిక జూనియర్ కళాశాల | - | బాపట్ల. |

**అంధుల కోసం నైవాసిక పాఠశాలలు :**

| వరుస సంఖ్య | పాఠశాల పేరు | | |
|---|---|---|---|
| 1. | అంధుల నైవాసిక పాఠశాల | - | విశాఖపట్నం. |
| 2. | అంధుల నైవాసిక పాఠశాల | - | హిందూపూర్. |
| 3. | అంధుల నైవాసిక పాఠశాల | - | మహబూబ్‌నగర్. |
| 4. | అంధుల నైవాసిక పాఠశాల | - | కరీంనగర్. |
| 5. | అంధుల నైవాసిక ప్రాథమిక పాఠశాల | - | విజయనగరం. |
| 6. | అంధుల నైవాసిక జూనియర్ కళాశాల | - | మహబూబ్‌నగర్. |

నైవాసిక పాఠశాలలలో విద్యార్థులకు ఉచిత విద్యను సమకూర్చడమవుతుంది. అంతేగాక బోర్డర్లకు, ఇన్‌మేట్స్‌కు ఉచిత బోర్డింగు, లాడ్జింగు సౌకర్యాలను సమకూర్చడమయింది. ఉచితంగా కాస్మోటిక్ ఛార్జీలు, దుస్తులు, బెడ్డింగు మెటీరియల్, ప్లేట్లు, గ్లాసులు, ట్రంక్ పెట్టెలు, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, మందులు మొదలైన వాటిని కూడా సమకూర్చడమయింది.

-5-

| | | | |
|---|---|---|---|
| 1. | బెడ్డింగు మెటీరియల్ | - | 10 శాతం పెంపుతో ప్రతి సంవత్సరం రూ. 300/-ల చొప్పున ఒక జత బెడ్డింగు మెటీరియల్. |
| 2. | దుస్తులు | - | సంవత్సరానికి 4 జతల యూనిఫారమ్ దుస్తులు. |
| 3. | దుస్తులు కుట్టించు కోవడానికి ఛార్జీలు | - | సంవత్సరానికి ప్రతి విద్యార్థికి ( 40X4 జతలు) రూ. 160/-లు. |
| 4. | కాస్మొటిక్ ఛార్జీలు | - | నెల ఒక్కింటికి రూ. 62/-లు (బాలురకు), రూ. 75/-లు (బాలికలకు). |

**ఎన్‌జిఓల నియంత్రణలో పని చేస్తున్న సంస్థలు :**

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో వినికిడి లోపం గల వ్యక్తుల కోసం ఎన్‌జిఓల నియంత్రణలో (38) సంస్థలు పని చేస్తున్నాయి. అనేక రకాల సంస్థలు అంటే నైవాసిక పాఠశాలలు, ఉపాధ్యాయుల కోసం శిక్షణ సంస్థ, వినికిడి లోపం గల వ్యక్తుల కోసం పునరావాస కేంద్రాలు, ప్రత్యేక పాఠశాలలు, ఎర్లీ ఇంటర్‌వెన్షన్ ప్రోగ్రాం, వృత్తి విద్యా శిక్షణ కేంద్రాలను ఈ సంస్థలలో నిర్వహించడమవుతున్నది. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఈ సంస్థలలో సౌకర్యాలను సమకూర్చడమవుతున్నది.

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ఎన్‌జిఓల నియంత్రణలో అంధుల కోసం (11) సంస్థలు పని చేస్తున్నాయి. వివిధ రకాల సంస్థలు అంటే అంధుల కోసం నైవాసిక పాఠశాలలు, వసతి గృహాలు, అంధుల కోసం వృత్తి విద్యా శిక్షణ కేంద్రాలను ఈ సంస్థలలో నిర్వహించడమవుతున్నది. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఈ సంస్థలలో సౌకర్యాలను సమకూర్చడమవుతున్నది.

తదుపరి, స్థానిక లోకోపకారుల దయతో బధిరులు, అంధులు జీవిస్తున్నారన్న విషయం వాస్తవం కాదని తెలియజేయడమయింది. ఎన్‌జిఓల నియంత్రణలో పని చేస్తున్న వసతి గృహాలు, సంస్థలలో ఉండే బధిరులు, అంధులకు కేంద్ర ప్రభుత్వం కూడా ఆర్థికంగా సహాయం చేస్తున్నది. ఏదేని ప్రైవేటు సంస్థలు లేదా లోకోపకారుల దయతో చెవిటి, మూగ, అంధులలో ఎవరేని వ్యక్తి నివసిస్తున్నట్లయితే అట్టి వారిని వికలాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ నియంత్రణలో పని చేస్తున్న హాస్టళ్లు, సదనాలలో చేర్చడమవుతుంది.

SRI M.V.S.SARMA: Sir, We will take it as read and go for clarification.

ఛైర్మన్ః పూర్తిగా చదవనవసరం లేదు గానీ summary of the Statement చెబితే సరిపో తుంది.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి ( నర్సాపూర్ ) ః అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్నటువంటి వికలాంగులంద రికీ అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం దాదాపు 40 హాస్టల్స్‌ను నడిపించడం జరుగుతోంది. అలాగే మూడు హోమ్స్‌ను నిర్వహించడం జరుగుతోంది. అదే విధంగా 11 రెసిడెన్షి యల్ స్కూల్స్ వున్నాయి. రెండు జూనియర్ కాలేజీలను వారి కోసం ఏర్పాటు చేయడం జరిగింది. మొన్న జరిగిన ఒక సమావేశంలో – సెపరేటుగా డిఫరెంటు కాలేజీలు నడిపించే బదులు ఉన్నటువంటి

కాలేజీల్లోనే వీళ్లకు సెపరేటు సెక్షన్స్ స్టార్ట్ చేస్తే బాగుంటుందని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచన చేశారు. ఆవిధంగా వారికి కొన్ని జూనియర్ కాలేజీలలో సెపరేటు సెక్షన్స్ పెట్టడం కోసం ప్రయత్నం చేయడం జరుగుతోంది. జూనియర్ కాలేజీలు, రెసిడెన్షియల్ స్కూల్స్, హోమ్స్ కి సంబంధించి మొత్తం 56 హాస్టల్స్ వున్నాయి. వీటిల్లో వారికి అన్ని సదుపాయాలు కల్పించడం జరిగింది. On par with SCs, STs, BCs and minorities, వీళ్లకు కూడా డైట్/మెస్ ఛార్జెస్ ఇవ్వడం జరుగుతోంది. సంవత్సరానికి నాలుగు జతల యూనిఫార్మ్స్, వాటికి కుట్టుకూలీ, కాస్మొటిక్ ఛార్జీలు ఇవ్వడం జరుగుతోంది. హాస్టల్స్‌లో disabled friendly environment కల్పించడం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపట్టడం జరిగింది. వారికి ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ ఇవ్వడం జరుగుతోంది. ఇంతకు ముందు పెన్షన్ ఇవ్వడానికి 18ఏళ్ల వయస్సును నిర్ధారించి పెన్షన్ ఇచ్చేవాళ్లు, అది కూడా నెలకు రూ.75లు మాత్రమే ఇవ్వడం జరిగింది. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి నిర్ణయం తీసుకుని అటువంటి వారికి రూ.500లు ప్రతినెలా పెన్షన్ క్రింద వచ్చేలా చేయడం జరిగింది. రాష్ట్రంలో దాదాపుగా 13,64,981 మంది వికలాంగులను గుర్తించడం జరిగింది. వారికి సంబంధించి అన్ని విధాలుగా ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరిగిందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ చుక్కా రామయ్యః అధ్యక్షా, రూల్-70 క్రింద ఈ అంశాన్ని మీరు అనుమతించినందుకు ముందుగా మీకు మూగ వారి తరపున, అంధుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. దేశం యొక్క పరిస్థితులు మారాయి, ప్రజల ఉద్యమాల వల్ల ..

ఛైర్మన్ః వీరభద్రరావు గారూ, నోరున్న వాళ్లదే ఊరు అని అంటారు. వీళ్లకు నోరు లేదు కదా, రామయ్యగారు వచ్చి ప్రయారిటీలో దీన్ని ఎలౌ చేయమన్నారు . అందరూ ఒప్పుకుంటారు కదా అని దీన్ని ఎలౌ చేశాను.

శ్రీ చుక్కా రామయ్యః అందుకోసమే నేను మీకు కృతజ్ఞతలు చెప్పాను సార్. నోరు లేని వాళ్ల గురించే అడిగాను. వారి దీవెనలు మీకు చాలా పనికి వస్తాయి.

మిస్టర్ ఛైర్మన్ః మీరు అడగడం ముఖ్యం .

శ్రీ చుక్కా రామయ్యః అధ్యక్షా, మారిన పరిస్థితులకు అనుగుణంగా మన యొక్క దృక్పథం కూడా మారితే చాలా బాగుంటుంది. ఇప్పటి వరకు మనం అంధులను, చెవిటి వారిని దాన ధర్మాలకు వదలి పెట్టాం . దాతలు వచ్చి వారిని ఆదరించి, వారి పోషకత్వాన్ని తీసుకున్నారు. కానీ ప్రజా ఉద్యమాలు రావడం వల్ల ఆర్థికపరమైన లొసుగులు ఉన్న వారికి కొన్ని రైట్స్ ఇచ్చాం . అదే మాదిరిగా socially weaker section వాళ్లకు మనం కొన్ని అవకాశాలు ఇచ్చాం . ఇప్పుడు physically

challenged people, నోరు లేని వాళ్లు వున్నారు. Socially backward వాళ్లకు రైట్స్ ఇచ్చినందుకు నేను ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాను. అదే విధంగా culturally backward వాళ్లకు కూడా ఇచ్చినందుకు నేను ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాను. దాంతో బాటు మూగవాళ్లు కూడా వున్నారు. మనం Right of education, right of sight, right of listening ఇచ్చాం, ఇన్ని రైట్స్ ఇచ్చి అదే పాత పద్ధతిలో దాతల యొక్క దయాదాక్షిణ్యాల మీద బతకండని చెప్పి వదలేయడం సరైన దృక్పథం కాదని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

నల్గొండ జిల్లాలో ఒక అంధుడు 15 సంవత్సరాల నుంచి నిధుల కోసం బిక్షం ఎత్తుకుంటూ హాస్టల్ నడిపిస్తున్నాడు. సెంట్రల్ గవర్నమెంటు వాళ్లు నిన్నటి వరకు రూ.11లక్షలు ఇచ్చారు. దాన్నిప్పుడు రూ.6లక్షలకు తీసుకొచ్చారు. మిగతా డబ్బును బిక్షమెత్తుకోమన్నారు. ఒక అంధుడు ఎక్కడికి వెళ్లి బిక్షం ఎత్తుకుంటాడు? ఇన్ని రోజులు అంధులకు సేవ చేసినందుకు అతనికి – చొక్కారావుకు కృతజ్ఞతలు చెప్పడానికి బదులుగా నువ్వే బిక్షమెత్తుకుని వాళ్లను పోషించమని చెప్పడం ఎంతవరకు భావ్యమో సభ వారు గుర్తించాలని మనవి చేస్తున్నాను.

నేను కడప కు వెళ్లాను. అక్కడ ఒక మసీదు పక్కన ఒకతను ముందు బట్ట పరుచుకుని కూర్చుని వున్నాడు. అందరు పైసలు వేస్తున్నారు అతనికి. ఆయన ఎందుకు మాట్లాడడం లేదని అడిగాను, అతనికి నోరు లేదని చెప్పారు. నోరు లేదని తెలిసి అక్కడికి వచ్చిన వాళ్లు పైసలు వేస్తున్నారు. ఆ ఊరిలో ఒక ముస్లిం ఆర్గనైజేషన్ వాళ్లు మూగ, గుడ్డి వాళ్ల కోసం ఒక హాస్టల్ నడిపిస్తున్నారు. అంటే వీళ్లను వారి దయాదాక్షిణ్యాలకు వదలేయాల్సిందేనా? వీళ్లను రోడ్డు మీద పడేయాల్సిందేనా? నేను రాజమండ్రికి వెళ్లాను. ఠాకూర్ హరిప్రసాద్ ఇక్కడ వుండే వారు. గుడ్డి వాళ్లకోసం అతను చాలా సంవత్సరాలుగా సేవ చేశారు. అతను రాజమండ్రిలో ప్రియదర్శిని అనే ఒక హాస్టల్‌ను పెట్టారు. పది సంవత్సరాలు నడిచిన తర్వాత ఆ ల్యాండ్‌కు వ్యాల్యూ వచ్చింది. ఆ ల్యాండుకు వ్యాల్యూ రాగానే రాజకీయ ప్రాబల్యం గల వ్యక్తులు వాళ్లను రోడ్డుమీదకు తోసేశారు. వీళ్ల దయనీయమైన పరిస్థితిని చూసి, ఒక జంట ఎంతో సహృదయంతో ఒక ఇళ్లను కిరాయికి తీసుకుని ఈ ప్రియదర్శిని హాస్టల్‌ను నడిపిస్తున్నారు. ఈ సమాజాన్ని కేవలం దయాదాక్షిణ్యాలకు వదలేయాల్సిందేనా? ఏవిధంగానైతే వీళ్లకు హక్కు ఇచ్చామో , ఆవిధంగా వాళ్లను ఎన్‌రోల్ చేయాలనే భావన ప్రభుత్వానికి ఉండాలా లేదా? అని అడుగుతున్నాను.

మ.12.50

అధ్యక్షా, రాష్ట్రంలో అంగ వైకల్యం కలిగి ఉన్న వారందరినీ రిజిస్టర్ చేయమనండి. వాళ్లను రోడ్డు మీద పడేయకుండా ఏదో ఒక హాస్టల్ లోపల వారికి ఆశ్రయం ఇవ్వమని మీ ద్వారా ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈనాడు దానం చేసేవారు చాలా తక్కువ అయిపోతున్నారు. దానం మీద ఆధారపడకుండా,

ప్రభుత్వం ఎంతో మంది సోషల్ డిప్రైవ్‌డ్ సెక్షన్ల వారికి సహాయం చేస్తున్నది. అంగ వైకల్యం కలిగిన వాళ్లకు కూడా సహాయం చేస్తే, అటు ప్రజాస్వామ్యం లోపల నెగ్లెక్టెడ్ మార్జినల్లీ సెక్షన్స్‌కు కూడా ఈ ప్రభుత్వం సహాయం చేసినదవుతుంది. పాత పద్దతిలోనే మేము వారి కోసం హాస్టళ్లను పెట్టాం లేకుంటే.. దాతల దయాదాక్షిణ్యాల మీద యన్.జి.ఓలు వీరి కోసం వసతి గృహాలను నడిపిస్తున్నారనే కాలాలు పోయాయి. రైట్ ఆఫ్ సైట్, రైట్ ఆఫ్ లిజెనింగ్ ఇచ్చాం. రైట్ ఇచ్చిన తరువాత కూడా దయాదాక్షిణ్యం మీద బ్రతకమని చెప్పడం ప్రజాస్వామిక ప్రభుత్వం యొక్క లక్షణం కాదని మనవి చేస్తూ, ప్రభుత్వం దీనిని చేపట్టాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, రామయ్య గారు ఒక మంచి సబ్జెక్ట్‌ను ఇనీషియేట్ చేశారు.

మిస్టర్ ఛైర్మన్ ః రామయ్య గారు ఉపన్యాసం చేశారు. మీరు క్లారిఫికేషన్లు ఏమైనా ఉంటే అడగండి.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, రామయ్య గారు వదిలేసిన పాయింట్లు ఏమైనా ఉంటే అడుగుతాను.

బడ్జెట్‌లో 3 శాతం నిధులను వికలాంగుల కోసం కేటాయించవలసిన అవసరం ఉంది. అలాగే ప్రభుత్వ ఉద్యోగాలలో వీరికి 3 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఉంది. ఈ రెండు అన్ని ప్రభుత్వ శాఖలలో సక్రమంగా అమలు జరగడం లేదు. రాష్ట్రంలో ఇప్పుడు దాదాపు 3లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని భర్తీ చేసేటప్పుడు 3 శాతం రిజర్వేషన్లను అమలుపరిస్తే, దాదాపు 10వేల మంది వికలాంగులకు ఉద్యోగాలు కల్పించవచ్చు. వాటిని అమలుపరచడానికి తగిన చర్య మంత్రి గారు తీసుకుంటారా?

రెండవది, మాకున్న అంచనా ప్రకారం, రాష్ట్ర స్థాయిలో ఇప్పుడు 13లక్షల మంది వికలాంగులున్నారు. వీరిలో ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలకు అర్హత పొందిన 3 లక్షల మంది నిరుద్యోగులుగా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేసినట్లయితే, వారిలో చాలా మందికి ఉద్యోగాలు వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది.

మూడవది, ఏజ్ రెస్ట్రిక్షన్స్ పెట్టడం వల్ల, 18 సంవత్సరాలు దాటిన వారికి మాత్రమే వికలాంగ పెన్షన్లు ఇవ్వడం వల్ల, చాలా జిల్లాలలో 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వికలాంగులకు పెన్షన్లు ఇవ్వడం లేదు. విశాఖ పట్టణం జిల్లాలో కూడా ఇవ్వడం లేదని తెలిసింది. కొన్ని సందర్భాలలో మూడు, నాలుగు సంవత్సరాలున్న పిల్లలను వారి తల్లిదండ్రులు కూడా చూడలేనటువంటి

పరిస్థితులుంటున్నాయి. అటువంటి వారు రాష్ట్రంలో చాలా మంది ఉన్నారు. వికలాంగులకిచ్చే పెన్షన్ చిన్న పిల్లలకు అప్లయ్ అవ్వదు అనే ఉద్దేశంతో జిల్లాలలో ఇవ్వడం లేదు. దీనిమీద సరైన ఇన్‌స్ట్రక్షన్స్‌ను ప్రభుత్వం కలెక్టర్లకు ఇవ్వాల్సిన అవసరం ఉంది. There is some confusion. అందువల్ల, వయస్సుతో సంబంధం లేకుండా దీనిని అమలు చేయాలనే ఇన్‌స్ట్రక్షన్స్‌ను పూర్తి స్థాయిలో ఇవ్వాల్సిన అవసరం ఉందని మేము అభిప్రాయపడుతున్నాం.

అదే విధంగా, పాండిచ్చేరిలాంటి రాష్ట్రాలలో వికలాంగులకు నెలకు రు.1250లు పెన్షన్‌గా ఇస్తున్నారు. మన రాష్ట్రంలో వికలాంగులకు ఇస్తున్న రు.500లు పెన్షన్ సరిపోనటువంటి పరిస్థితి ఉంది. అందుచేత, ఈ రు.500లను పెంచడానికి తగిన ప్రయత్నం చేస్తారా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, రెండు క్లారిఫికేషన్లు.

ఒకటి, ప్రభుత్వం నడుపుతున్న హాస్టళ్లలో స్పీచ్ ఇంపైర్డ్ హాస్టల్ ఒక్కటి కూడా లేదు. రాష్ట్రం మొత్తం మీద ఆ భాగాన్ని ఎందుకు ఇగ్నోర్ చేశారో తెలియదు కాని దానికి సంబంధించి ప్రభుత్వం ఇప్పుడు ఏమి చేయబోతుందో తెలియజేయాలని కోరుతున్నాను.

రెండవది, ప్రభుత్వం వికలాంగుల పట్ల ఇప్పుడు ఎంత శ్రద్ధ తీసుకుంటుందనేది ఒక భాగం. వీరి సమస్యల పట్ల జనరల్ ప్రజానీకాన్ని సెన్సిటైజ్ చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి? దళితులు, గిరిజనుల మీద అత్యాచారాలు జరిగినప్పుడు ఈ తరగతుల పట్ల జనరల్ ప్రజానీకానికి ఎటువంటి సెన్సిటివిటీ ఉండాలనే దాని మీద కొంత ప్రత్యేకమైన ప్రచారం ఇప్పుడు చేస్తున్నారు. వీళ్లు అంతకన్నా ఎక్కువగా ప్రత్యేకమైన ఇబ్బందులలో ఉన్నవారే. “మేము ఏ విషయంలోనూ ఎవరికీ తీసిపోం, కాకపోతే మాకు తగిన అవకాశం కల్పించాలనే ఉద్దేశం వికలాంగులలో చాలా బలంగా ఉంటుంది“. కాని, సమాజం వారి పట్ల జాలి ప్రదర్శిస్తుంది తప్ప తమతో సమానంగా వాళ్లను డీల్ చేయాలనే కోణం నుండి ప్రత్యేకంగా స్పందించడం లేదు. జిల్లాకు లక్షకు పైగా ఇటువంటి వాళ్లు ఉన్నారు. వీరందరూ సమాజంలోని కామన్ స్ట్రీమ్‌లో భాగం కావాలంటే.. సాధారణ ప్రజానీకాన్ని సెన్సిటైజ్ చేసే దిశగా ప్రభుత్వం ఆలోచించాలి. ఈ నివేదికలో అటువంటి ప్రయత్నం తీసుకుంటున్నట్లు ఎక్కడా కనపడడం లేదు. అటువంటి చర్యలు చేపట్టే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? అనే విషయాన్ని చెప్పాలని కోరుతున్నాను.

మూడవది, దృష్టిలోపించిన బాలికల కోసం విశాఖ పట్టణంలో ఒక రెసిడెన్షియల్ స్కూల్‌ను పెట్టారు. ఆ స్కూల్ వార్డెనే దృష్టి లోపించిన ఆడపిల్లలను పాడుచేసిన సంఘటనలు గతంలో జరిగాయి.

కళ్లు కనపడని ఆడపిల్లల కోసం అక్కడ ప్రత్యేకమైన సెక్యూరిటీ అరేంజ్‌మెంట్స్ ఏమైనా చేస్తున్నారా అనేది తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, నల్గొండ జిల్లా మిర్యాలగూడలో కూడా బధిరుల కోసం నైవాసిక పాఠశాల ఒకటి ఉంది. ఒక సందర్భంలో నేను కూడా ఆ పాఠశాలను సందర్శించడం జరిగింది. అప్పుడు అక్కడ లెట్రిన్, బాత్‌రూంలు, త్రాగునీటి వంటి అనేక తీవ్ర సమస్యలున్నట్లు మా దృష్టికి రావడం జరిగింది. ఈ హాస్టళ్లకు సంబంధించినటువంటి సమస్యలు అధికారుల దృష్టికి ఏమైనా వచ్చాయా? వస్తే, ఆ సమస్యలను ఏమైనా పరిష్కారం చేశారా అని తమరి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. అదే విధంగా, రాష్ట్రంలో ఉన్న జనరల్ హాస్టళ్ల పరిస్థితి గందరగోళంగా ఉంది. మీరు అన్నట్లుగా.. నోరు లేని వారి హాస్టళ్ల విషయంలో వారు మాట్లాడే పరిస్థితి కూడా లేదు. అందుకని, బధిరుల హాస్టళ్లకు సంబంధించి మంత్రి గారు చొరవ తీసుకుని రెగ్యులర్‌గా తనిఖీలు చేయడం ద్వారా అక్కడున్న లోపాలను సవరించడానికి ఆలోచన ఏమైనా ఉందా? తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

అదే విధంగా, వికలాంగ పిల్లలలో చాలా మందిని పాఠశాలలకు పంపించడం లేదు. అంధులు కాని, రకరకాల వికలాంగుల తరగతులకు చెందిన వారిలో చాలా మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన పేద కుటుంబాల వారే. ఎందుకంటే.. వారిలో పోషకాహారం సరిగా లేక ఆ విధంగా అంగవైకల్యం ఏర్పడిన పరిస్థితి ఉంది. ఏ వర్గాల నుండి వీళ్లు వచ్చారని లెక్కలు తీస్తే.. చాలా మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ తరగతులకు చెందిన పేద కుటుంబాలకు చెందిన వారున్నారు. అంత దౌర్భాగ్యమైన పరిస్థితి ఉంది కాబట్టి ఆ పిల్లలు ఎక్కడెక్కడ ఉన్నారో గుర్తించి వాళ్లను స్కూళ్లలో చేర్పించడానికి ప్రభుత్వం ఏమైనా ప్రయత్నం చేస్తుందా? ప్రభుత్వం దృష్టికి వచ్చిన అలాంటి వారి సంఖ్య ఎంత? వాళ్ల కోసం చేసిన ప్రయత్నం ఏమిటి? ఈ విషయాలన్నింటి గురించి చెప్పాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, చెవిటి, మూగ, గుడ్డి పిల్లలయొక్క పరిస్థితులను చక్కబరచడానికి ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ, ఇంకా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా, ఎక్కడైతే ఈ పాఠశాలలు నిర్వహిస్తున్నారో, అక్కడ ఉపాధ్యాయుల కొరత ఉంది. మేము ఆ స్కూళ్లకు వెళ్లినప్పుడు అక్కడ అనేక సమస్యలున్నట్లు మా దృష్టికి వచ్చింది. వాటిని పరిష్కరించవలసిన అవసరం ఉంది.

రెండవది, మూగ, చెవిటి, గుడ్డి వాళ్లకు డాక్టర్లతో ప్రతి నెల వైద్య పరీక్షలు చేయించడం జరుగుతుందా? పరీక్షలు చేయించినప్పుడు.. వినికిడి మిషన్లు పెడితే కొంత వినిపించే అవకాశం ఉంటే వారికి వినికిడి మిషన్లను సరఫరా చేస్తున్నారా? గుడ్డి పిల్లలకు పరీక్షలు చేయించి కాస్త చూపు వచ్చే

అవకాశం ఉంటే అద్దాలు కొని ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నారా? ఇప్పుడు మనం కనుక రోడ్డు మీద వెళుతుంటే రెడ్ లైట్ దగ్గర చేతులు విరిగిన పిల్లలు, కళ్లు కనపడని పిల్లలు బిచ్చమెత్తుకోవడం చూస్తున్నాం. వాళ్లను పాఠశాలల్లో చేర్పించే ప్రక్రియను ప్రభుత్వం చేపడుతుందా? ఈ విధంగా వాళ్లకు భగవంతుడు శాపమిస్తే, వాళ్ల ఆత్మకు ధైర్యమిచ్చి సమసమాజంలో అన్ని అవయవాలు ఉన్నటువంటి మానవుడు ఏ విధంగానైతే ధైర్యంతో బ్రతుకుతాడో అలాంటి ధైర్యాన్ని వారికి కల్పించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మ.1.00

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ ః అధ్యక్షా, ప్రభుత్వ పరంగా బధిరులకు, ఇతరత్రా వైకల్యం ఉన్న పిల్లలకు చేస్తున్నటువంటి కార్యక్రమాలను సోదాహరణంగా వివరించారు. అయితే, వికలాంగులకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పెద్దలు రామయ్యగారు చెప్పినట్లు కొన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది. అన్నీ పూర్తిగా ప్రభుత్వమే చేపట్టలేని పరిస్థితులలో కొన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు ఈ కార్యక్రమాలు చేపడుతున్నాయి. ఈ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి సెంట్రల్ సోషల్ వెల్ఫేర్ బోర్డు గానీ, రాష్ట్ర సోషల్‌వెల్ఫేర్ బోర్డు నుండి వస్తున్నటువంటి నిధులు స్వచ్ఛంద సేవాసంస్థలకు ఎంతవరకూ ఉపయోగపడుతున్నాయి? ఇవి కాకుండా ప్రభుత్వమే ప్రత్యేకంగా హోంలను నిర్వహించాలంటే మనకు ఉన్న బ్యూరోక్రటిక్ సిస్టమ్‌లో అందరికీ జీతాలు ఇచ్చి చేయలేరు గనక, స్వచ్ఛంద సేవా సంస్థలు కొన్ని కార్యక్రమాలు చేపడుతున్నప్పుడు అక్కడ వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడంలో ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు ఏమిటి? ప్రభుత్వం చేసున్న కార్యక్రమాలే కాకుండా, ప్రభుత్వ గ్రాంటుతో అనేక సంస్థలు పలు కార్యక్రమాలు చేస్తున్నాయి. ఎన్‌జివోలు చేస్తున్న పనితీరును సమీక్షించే విధానం మన దగ్గర ఏదైనా ఉన్నదా? ఆ విధంగా వివిధ ఎన్‌జివోలు, ఫిలాంత్రఫిస్ట్‌లు చేసే కార్యక్రమాల వివరాలు ప్రభుత్వం వద్ద ఉన్నాయా? వాటిని ప్రభుత్వ కార్యక్రమాలను కలిపి ఇంటిగ్రేటెడ్ అప్రోచ్‌లో ముందుకు వెళ్లే అవకాశం ఏమైనా ఉన్నదా? వీటిపై వివరాలు ఇవ్వవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

SRI SYED AMINUL HASAN JAFRI (Assembly) : Chairman Sir, I would like to ask the Hon'ble Minister with regard to the restrictions to the groups mentioned for obtaining the scholarship and fee reimbursement under which they have imposed the age restriction to the disabled persons those who were pursuing Intermediate, Degree and various other courses. The Government have enforced the age restriction for Intermediate students. The Minority Community which comes under the category of EBC

(Economically Back Ward) and disabled persons, the age limit for Intermediate students were 20 years and for SC/ST/ BC categories it is 20 years and for the Graduate Students the age restriction is also 20 years. For Physically Challenged students, it is put by 30 years. This Memo issued by the Principal Secretary, Social Welfare Department, resulting that students belonging to the Disabled and Minority Community categories, they are not able to avail the scholarships as soon as they try to file their application through online by mentioning the date of birth the applicants' applications are not accepted.

Sir, one more important issue I would like to bring to your kind notice is that in Hyderabad City only there are six hostels meant for the physically challenged, and for disabled only one Residential School is there. In order to avail the disabled pension the persons are required to obtain the Disability Certificate from the Government Hospital. But, the Osmania General Hospital is not issuing the Disability Certificate to them. Therefore, I would like to know from the Minister that the number of persons who are availing Disabled pension and the number of disabled jobs only under 3% quota. I would also like to know as to why this age restriction has been imposed on the disabled persons. Why the Social Welfare Department imposed this condition ?

డా. రాయపాటి శ్రీనివాస్ ( స్థానిక సంస్థలు ) ః అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని ఒక్క విషయం అడగదల్చుకున్నాను. ఇతర దేశాలలో బస్సులలో, ట్రైన్స్‌లో ప్రత్యేకంగా వికలాంగులకు సౌకర్యాలు ఉంటాయి. అదే విధంగా పబ్లిక్ ప్లేసెస్‌లో కూడా వీరికి ప్రత్యేకించి టాయిలెట్స్‌లో కూడా ఇయర్‌మార్క్ చేసి ఉంటాయి. అటువంటి కార్యక్రమాలు మన రాష్ట్రంలో కూడా చేస్తే బాగుంటాయి. అటువంటిదేమైనా ఆలోచన చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః విదేశాలలో పబ్లిక్ కోపరేట్ చేసి వికలాంగులకు చేయూత నిచ్చి సహాయం చేస్తారు. మనదగ్గర అలా ఉండదు.

శ్రీ పాలడుగు వెంకట్రావు ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, వికలాంగుల పట్ల సింపతీ కావాలని మేము అనుకోవడం లేదు. వారికి మేము ఇది చేస్తామని ప్రభుత్వం నుండి గట్టి వాగ్దానం రావాలి. మంత్రిగారిని

తమద్వారా నేను కోరేదేమంటే, సంబంధిత శాఖ కింద దాదాపు 15, 20వేల మంది ఉద్యోగులు పనిచేస్తారు. కనీసం ఫిజికల్ డిజేబుల్డ్ వారికి కుల, మత సంబంధం లేకుండా రెండు, మూడు శాతం మార్కులు కలిపితే నవోదయ, ఇతర రెసిడెన్షియల్ పాఠశాలల్లోకి ఆయా విద్యార్థులు చేరడానికి అవకాశం ఉంటుంది. దీనిని మనం మాన్‌డేటరీగా పెట్టుకుంటే బాగుంటుంది. ఈ విధంగా కొన్ని ప్రముఖ ఇనిస్టిట్యూషన్లకు ఖచ్చితంగా రెండు శాతం గానీ, నాలుగు శాతం గానీ వారికి సీట్లు ఇచ్చి తీరాలి అనే విధంగా మనం పెట్టలేమా? దానివల్ల మనకు ప్రయోజనం ఉంటుంది గానీ, సింపతీ చూపించడం వల్ల ఉపయోగం ఉండదు.

మిస్టర్ ఛైర్మన్ ః సొసైటీలో కూడా కొంత మార్పు రావాల్సిన అవసరమున్నది.

శ్రీ పాలడుగు వెకట్రావుః మీరు చెప్పినదానికి నేను అంగీకరిస్తున్నాను. కానీ, ఈ సంఘం నా వెంట ఉందనే భావం వారికి కలగాలి. ఇక్కడ విద్యాశాఖ మంత్రిగారు కూడా ఉన్నారు. కాబట్టి ఈ విషయాన్ని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. డిజేబుల్డ్ వారికి టాలెంట్ ఎక్కువగా ఉంటుంది. మెమరీ, స్పీచ్ తదితర అంశాలపై వారికి టాలెంట్ ఉంటుంది. మనదగ్గర నవోదయ స్కూల్సు ఉన్నాయి, అనేక ఇనిస్టిట్యూషన్లు ఉన్నాయి. కాబట్టి, వారికి కొంత శాతం మార్కులు ఇచ్చి వారిని పైకి తీసుకురావలసిన అవసరమున్నది. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరమున్నది.

శ్రీ వై. శివరామిరెడ్డి ( స్థానిక సంస్థలు ) ః అధ్యక్షా, కళ్లు లేని వారికోసం, ఎవరైనా యాక్సిడెంట్‌లో చనిపోతే వారి కళ్లు తీసి పెట్టే అవకాశం ఉన్నదా అని మంత్రిగారిని అడుగుతున్నాను. అలాగే, వీరికై ప్రత్యేక క్యాంపులు పెట్టడం వల్ల గతంలో వికలాంగులుగా గుర్తించినవారిని కూడా, ప్రస్తుతం కొంతమందిని వికలాంగులుగా గుర్తించడం లేదు. అలాగే, 60 ఏళ్ల తరువాత ఎవరికైనా అంగవైకల్యం సంభవిస్తే వారిని కూడా వికలాంగులుగా గుర్తించడం లేదు. ఈ విధంగా మధ్యలో అంగవైకల్యం సంభవించినవారికి కూడా వికలాంగులకు ఇచ్చే పెన్షన్ ఇచ్చే అవకాశాలేమైనా ఉన్నాయా అనే విషయాలను పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

డా. ఎం. గేయానంద్ ( కడప, అనంతపూర్, కర్నూలు ) ః అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారికి ఒక విన్నపం చేయదల్చుకున్నాను. శారీరకంగా వికలాంగులైనవారి గురించి మనం మాట్లాడుకుంటున్నాము. మానసికంగా తీవ్ర సమస్యలున్నవారు కూడా మన సమాజంలో చాలామంది ఉన్నారు. ఇది కూడా చాలా తీవ్రమైన సమస్య. ఉదాహరణకు ః డిప్రెషన్, స్కీజోఫీనియా వంటి సమస్యలు ఉన్నవారు సమాజంలో చాలామంది ఉన్నారు. వారు తమ కుటుంబాలకే బరువుగా తయారవుతారు. అటువంటి వారికోసం ప్రతిజిల్లాలోనూ ప్రత్యేకంగా ఒక వసతి గృహం ఏర్పాటు చేసి, అక్కడ సైకాలజీ కౌన్సిలర్లను ఏర్పాటు

చేయవలసిన అవసరమున్నది. కాబట్టి, తీవ్రమైన మానసిక సమస్యలు ఉన్నవారికోసం తాత్కాలికంగా వసతి గృహాలను ఏర్పాటు చేసే దిశగా మంత్రిగారిని ప్రతిపాదనలు చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీతాలక్ష్మారెడ్డి ః ఈ రోజు ఈ సభలో చాలామంది గౌరవ సభ్యులు వికలాంగులపై చర్చించడం చాలా సంతోషం.

మిస్టర్ చైర్మన్ ః అందరిదీ ఏకాభిప్రాయమే.

శ్రీమతి వి. సునీతాలక్ష్మారెడ్డి ః అందరూ వీరిపట్ల జాలి, దయ చూపించడం కాదు, వారి హక్కులను కాపాడే విధంగా సమాజంలో వారికి సమానత్వం ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. పెద్దలు చుక్కా రామయ్య గారు అడిగినట్లు వీరికోసం ప్రత్యేక సంస్థలు కూడా ఉన్నాయి. వికలాంగుల కోసమే ప్రత్యేకంగా 55 హోమ్స్, స్కూల్స్, హాస్టల్స్ వికలాంగులకోసం నడిపించడం జరుగుతున్నది. హాస్టల్స్, హోమ్స్ దాదాపు 43 ఉన్నాయి. రెసిడెన్షియల్ స్కూల్స్ 11 ఉన్నాయి. జూనియర్ కాలేజీలు 2 ఉన్నాయి. వీటన్నింటినీ వికలాంగులకోసం ప్రత్యేకంగా నడిపించడం జరుగుతున్నది.

మ. 1.10

వికలాంగులకు సంబంధించి ప్రభుత్వం నడిపిస్తున్నటువంటి వసతిగృహాలలో దాదాపు 6,000 నుంచి 8,000 మందిని మాత్రమే అకామడేట్ చేయగలుగుతున్నాము. ఈ గృహాల అవసరం అందరికీ ఉండదు. కొంతమంది శారీరక వికలాంగులైన పిల్లలు రెగ్యులర్ పాఠశాలలకు వెళ్లడానికి అవకాశముంటుంది. ఆరు నుంచి ఎనిమిది సంవత్సరాల వయస్సు మధ్య ఉన్న వికలాంగుల సంఖ్య 2,80,908 ఉంది. రాజీవ్ విద్యా మిషన్ ఐడెంటిఫై చేసిన 2,00,018 మంది వికలాంగ పిల్లలు రెగ్యులర్ పాఠశాలలకు వెళ్లడం జరుగుతుంది. స్కూలుకు వెళుతున్నటువంటి వికలాంగ విద్యార్థులు 1,92,000 మంది ఉన్నారు. బుద్ధిమాంద్యం కలిగిన పిల్లలకోసం వారి ఇంటికి వెళ్లి చదువు చెప్పడం జరుగుతుంది. వారి సంఖ్య 8,686. స్పెషల్ ట్రైనింగు సెంటర్స్ ద్వారా, బ్రిడ్జికోర్సుల ద్వారా విద్యను పొందుతున్న వారి సంఖ్య 3,086. అంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని వికలాంగుల సంక్షేమ శాఖ ద్వారా మూడు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను నడిపించడం జరుగుతుంది. వాటిలో చదువుతున్న బధిరులు 120 మంది వరకూ ఉన్నారు. ప్రతి జిల్లాలో కూడా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు నడిపించడం జరుగుతుంది. వికలాంగ పిల్లలకు రాజీవ్ విద్యా మిషన్ ద్వారా ఒక ప్రత్యేక సెక్షన్ పెడితే బాగుంటుందని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ప్రతి జిల్లాలో ఉన్నటువంటి కస్తూరిభాయి గాంధీ

బాలికల విద్యాలయాలలో వినికిడి లోపం మరియు దృష్టి లోపం గల బాలికలకు ప్రత్యేక సెక్షన్స్‌ను ఏర్పాటు చేయడానికి రాజీవ్ విద్యా మిషన్ ద్వారా చర్యలు చేపట్టడం జరిగింది. దాని ద్వారా 920 మంది విద్యార్థులకు అకామెడేషన్ కల్పించే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వికలాంగ పిల్లలకు యిన్ని రకాల కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ రాష్ట్రంలో చాలా స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి ఈ హోమ్‌లను నడిపించడం జరుగుతుంది. స్వచ్ఛంద సంస్థలు నడుపుతున్న హోమ్స్ దాదాపుగా 130 వరకూ ఉన్నాయి. ఆ హోమ్స్‌లో 13,858 మంది చదువుకుంటున్న లబ్దిదారులు ఉన్నారు. బుద్ధి మాంద్యం గలవారి కోసం 68 సంస్థలు, వినికిడి లోపం గల వారికోసం 38 సంస్థలు, శారీరక వికలాంగుల కోసం 13 సంస్థలు మరియు దృష్టి లోపం ఉన్న వారికోసం 11 సంస్థలు మన రాష్ట్రంలో పనిచేస్తున్నాయి.

ఈ స్వచ్ఛంద సంస్థలన్నీ ఎవరి దయాదాక్షిణ్యాలమీద నడవడం లేదు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా సంస్థలు నడుస్తున్నాయి. ఏ జిల్లాల్లో అయితే ఈ సంస్థలు పనిచేయడం జరుగుతుందో సంబంధిత జిల్లా కలెక్టరు, జిల్లా అధికారులను మరియు వికలాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులను ఆ జిల్లాలో పనిచేస్తున్న హోమ్స్‌కు పంపించి, అవి ఏ విధంగా పనిచేస్తున్నాయి, ఎంతమంది స్టూడెంట్సు ఆ సంస్థల ద్వారా లబ్ది పొందుతున్నారనే అంశాలను పరిశీలించిన తర్వాత, ఆ సంస్థల పేర్లను కమీషనరు, వికలాంగ సంక్షేమశాఖ, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి పంపించడం జరుగుతుంది. ఈ సంస్థల కార్యకలాపాలను పరిశీలించి, గ్రాంట్ ఇన్ ఎయిడ్ కోసం గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు ప్రతిపాదనలు పంపించడం కోసం స్టేట్ లెవల్ లో ఒక మల్టీ డిసిప్లినరీ కమిటీ ఉన్నది. ఆ కమిటీలో మహిళా శిశు సంక్షేమం మరియు వికలాంగుల సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఛైర్మన్‌గాను, రూరల్ డెవలప్‌మెంట్ శాఖ కార్యదర్శి ఒక మెంబర్‌గాను, రాజీవ్ విద్యామిషన్ స్టేట్ ప్రాజెక్టు డైరక్టరు ఒక మెంబర్‌గాను, వికలాంగుల సంక్షేమ శాఖ సంచాలకులు కన్వీనర్‌గాను, స్వీకార్ - ఉపకార్ స్వచ్ఛంద సంస్థ, సికింద్రాబాదు, హెల్త్‌కేర్ సొసైటీ, నెల్లూరు, రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు, అనంతపూర్, శారదా మహిళా సొసైటి, బాపట్ల ఈ నాలుగు స్వచ్ఛంద సంస్థల నుంచి ఒక్కొక్కరు మొత్తం నలుగురు మెంబర్లుగా ఈ కమిటీలో ఉంటారు. జిల్లాల నుంచి కలెక్టరు గారి ద్వారా వచ్చిన స్వచ్ఛంద సంస్థల ప్రతిపాదనలన్నింటినీ ఈ కమిటీ పరిశీలించిన తర్వాత గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు పంపించడం జరుగుతుంది. ఆ హోమ్స్ నడుపుతున్న సంస్థలకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ కూడా కేంద్రం నుంచి విడుదల చేయడం జరుగుతుంది. గ్రాంట్ ఇన్ ఎయిడ్ కోసం 2009-10 వ సంవత్సరంలో కేవలం రూ.9.50 కోట్లు మాత్రమే నిధులను కేంద్రం విడుదల చేయడం జరిగింది. హోమ్స్ చాలా ఉన్నాయి, చాలామంది విద్యార్థులు ఈ హోమ్స్ ద్వారా లబ్దిపొందుతున్నారు కాబట్టి ఈ నిధులు సరిపోవనే ఆలోచనతో అప్పటి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ వై.యస్.రాజశేఖరరెడ్డిగారు ఈ గ్రాంట్ ఇన్ ఎయిడ్ నిమిత్తం యిస్తున్న నిధులను అధికం చేయాలని కేంద్రప్రభుత్వాన్ని కోరడం

జరిగింది. అందుచేతనే 2009-10 సంవత్సరంలో కేవలం రూ.9.50 కోట్ల నిధులను మాత్రమే విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం, 2010-11 సంవత్సరానికి గాను రూ. 24.00 కోట్లను, 2011-12 సంవత్సరానికి గానూ రూ. 24.60 కోట్లు గ్రాంట్ ఇన్ ఎయిడ్‌గా విడుదల చేయడం జరిగింది.

ఈ సందర్భంగా సభ్యులు శ్రీ చుక్కా రామయ్యగారు చెప్పిన మాటలు వాస్తవం. వారు నల్గొండ జిల్లాలో చాలా మంచి ఇన్‌స్టిట్యూషన్స్ నడిపించడం జరుగుతుంది. గ్రాంట్ ఇన్ ఎయిడ్‌కు సంబంధించి కొన్ని గవర్నమెంటు గైడ్‌లైన్స్ ఉన్నాయి. ఆ స్వచ్ఛంద సంస్థలు గ్రాంట్ ఇన్ ఎయిడ్ పొందడం ప్రారంభించిన పది సంవత్సరాలు తర్వాత ఆ సంస్థలకిచ్చే గ్రాంట్ ఇన్ ఎయిడ్‌లో 10% కోత విధించడం, ఇరవై సంవత్సరాల తర్వాత మరో 15% కోత విధించడం, ఆ 20 సంవత్సరాల తర్వాత పూర్తిగా వారు ఆ సంస్థలను స్వంతంగా నడిపే విధంగా గవర్నమెంటు ఆఫ్ ఇండియా యొక్క ఆదేశాలున్నాయి. రాష్ట్రంలోని అన్ని రకాల స్వచ్ఛంద సంస్థలకు, వారికి తగినట్లుగా గ్రాంట్ ఇన్ ఎయిడ్ కేంద్రం నుంచి రావడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ప్రయత్నాలు చేయడం జరుగుతోంది.

లీడర్ ఆఫ్ అపోజిషన్ శ్రీ దాడి వీరభద్రరావుగారు అడిగినట్లు పెన్షన్స్‌కు వయసుతో నిమిత్తం లేదు. 2004 వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం కేవలం 18 సంవత్సరాలు నిండిన వారికి మాత్రమే పెన్షన్స్ యివ్వడం జరిగింది. కానీ, నేడు అటువంటి నిబంధన లేదు. వయసుతో సంబంధం లేకుండా చిన్న పిల్లలకు కూడా పెన్షన్స్ యివ్వడం జరుగుతోంది. 8,84,246 మంది లబ్దిదారులకు ప్రతీ నెలా ఒక్కొక్కరికీ రూ.500 లు చొప్పున పెన్షన్ యివ్వడం జరుగుతుందని, దాదాపు ప్రతీ సంవత్సరం రూ. 530 కోట్లు పెన్షన్స్ నిమిత్తం వికలాంగుల సంక్షేమ శాఖకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రిలీజ్ చేయడం జరుగుతుందని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా 3% రిజర్వేషన్లు ఖచ్చితంగా అమలు చేయాలని వారు కోరడం జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా అన్ని శాఖలకు ఈ విషయంలో ఆదేశాలివ్వడం జరిగింది. ప్రతీ డిపార్టుమెంటులో 3% బడ్జెటును వికలాంగులకోసం ఖర్చు చేయాలని, అదే విధంగా రిజర్వేషన్ల ప్రకారం ఎంప్లాయిమెంటు విషయంలో కూడా వారికి అవకాశం యిచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. ఈ రోజు మన గౌరవ ముఖ్యమంత్రిగారు నిరుద్యోగులకోసం తీసుకు వచ్చిన రాజీవ్ యువకిరణాలు అనే క్రొత్త పథకంలో కూడా వికలాంగులకోసం ఒక సెపరేట్ సబ్మిషన్‌ను ఏర్పాటు చేసి ఈ ఐదు సంవత్సరాలలో దాదాపు 30,000 మందికి కూడా ఉద్యోగావకాశాలను కల్పించాలనే లక్ష్యంతో పనిచేయడం జరుగుతోంది. తప్పకుండా ఈ 3% రిజర్వేషన్లు అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టడం జరుగుతోందని, ఎక్కడైనా ఇబ్బందులుంటే ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలించి, వారికి తగిన న్యాయంచేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

సభ్యులు శ్రీ ఎం.వి.ఎస్. శర్మ స్పీచ్ ఇంపైర్డ్ హాస్టల్స్ గురించి అడగడం జరిగింది. వాస్తవంగా ఇటువంటి హాస్టల్స్ రాష్ట్ర ప్రభుత్వంలో ఎక్కడా లే వు. కొన్ని ఇబ్బందులున్నా, అన్ని కాలేజీలలో ఆడియాలజీకి సంబంధించిన ఎక్విప్‌మెంటును సమకూర్చడం జరిగిందని సభకు తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

వికలాంగ బాలికలపై కొన్ని అటాక్స్, అత్యాచార సంఘటనలు కూడా అక్కడక్కడ చోటుచేసుకున్నాయి. వారికి ఇటువంటి సంఘటనలపై అవగాహన కల్పించడంతో పాటు, అటువంటి చర్యలకు పాల్పడే వారిపై రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలను తీసుకోవడం జరుగుతోంది.

సభ్యులు శ్రీ చేరుపల్లి సీతారాములు చెప్పినట్లు మరుగుదొడ్లు మరియు మంచినీటి సరఫరా సదుపాయాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించడం జరుగుతోంది. గతంలో కూడా ఒక కోటి రూపాయల నిధులను ఈ హాస్టల్ భవనాల మరమ్మత్తుల కోసం కేటాయించగా, ఆ నిధులలో మహబుబ్‌నగర్ జిల్లాలోని హాస్టల్స్‌కు రూ. 10 లక్షలు, కరీంనగర్ జిల్లాలోని హాస్టల్స్‌కు రూ. 20 లక్షలు, రంగారెడ్డి జిల్లాకు రూ. 20 లక్షలు, హైదరాబాదు జిల్లాలో బధిరులకు కొత్త హాస్టల్ బిల్డింగ్ నిర్మాణం కొరకు రూ. 50 లక్షలను కేటాయించడం జరిగింది. ఈ హాస్టళ్లలో చాలా తక్కువ శాతం హాస్టళ్లు ప్రభుత్వ భవనాలలో నడపడం జరుగుతోంది. అందువల్ల స్థలం కలిగి ఉన్నటువంటి అన్ని హాస్టళ్లకు కూడా భవనాలను నిర్మించే విధంగా ఈ సారి రాష్ట్ర బడ్జెట్‌లో దాదాపు రూ. 15 కోట్లను కేటాయించడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వం వివిధ రకాల పరికరాలను కూడా విద్యార్థులకు అంద జేయడం జరుగుతోంది. రాజీవ్ విద్యా మిషన్ ద్వారా దాదాపు 13,198 పరికరాలు వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, హియరింగ్ ఎయిడ్స్, వాకింగ్ స్టిక్స్‌ల రూపంలో ఇవ్వడం జరిగింది. వాటితో పాటు వికలాంగుల సంక్షేమ శాఖ ద్వారా కూడా రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు అనేక రకాల పరికరాలను సమకూర్చడానికి ప్రయత్నాలు చేయడం జరుగుతోంది.

చాలామంది సభ్యులు వికలాంగుల పట్ల చాలా బాధ్యతా యుతంగా మాట్లాడారు. సభ్యులు శ్రీ లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ కందుల వికలాంగుల పట్ల చాలా దయతో మాట్లాడుతూ, వికలాంగుల సంక్షేమం కోసం స్వచ్ఛంధ సంస్థలు ఏ విధంగా నడుస్తున్నాయి, వాటికి నిధులను ఎంత మొత్తం సమకూరుస్తున్నారనీ, ఆ నిధుల ఖర్చు లపై సమీక్షించడానికి ఎటువంటి చర్యలు చేపడుతున్నారని ఆయన ప్రశ్నించారు.

అదేవిధంగా, సభ్యులు శ్రీ సయ్యద్ అమీనుల్ హసన్ జాఫ్రీ మాట్లాడుతూ, స్కాలర్‌షిప్స్ పొందడానికి వయోపరిమితి గురించి ప్రశ్నించారు. ఆ అంశం సాంఘిక సంక్షేమ శాఖవారి పరిధిలో ఉంది

కాబట్టి  గౌరవ సాంఘిక సంక్షేమ మంత్రిగారి ద్వారా వారికి  ఈ ప్రశ్నకు సమాధానం పంపించడం జరుగుతుంది.

మ.1.20

అర్హులైన వికలాంగులకు పెన్షన్ ఇవ్వాలనే లక్ష్యంతో  ప్రభుత్వం ప్రవేశపెట్టిన సదరన్ కార్డ్స్ ద్వారా వారికి నెలకు రు.500 ఇవ్వడం జరుగుతోంది.  సభ్యులు శివరామిరెడ్డిగారు అడిగినట్లు సదరన్ కార్డ్స్ పొందడానికి  వయోపరిమితి లేదు.  సభ్యులు పాలడుగు వెంకటరావుగారు కూడా వికలాంగులకు సంబంధించి మాట్లాడారు.  వికలాంగులు ఎవరున్నా వారందరికీ పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది.  గౌరవ సభ్యులు అందజేసిన సలహాలు, సూచనలతో వికలాంగులకు మెరుగైన సౌకర్యాలు  కల్పించడం కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ సింగం బసవపున్నయ్య ః  అధ్యక్షా,  ఇప్పుడు సైంటిఫిక్‌గా కానీ, వైద్య రీత్యాగానీ చాలా ముందుకెళ్తున్న రోజులలో ఉన్నాము.  ప్రత్యేక నిపుణులైన వైద్యులతో  వికలాంగులకొరకు ఆసుపత్రి పెట్టి ప్రపంచ ప్రఖ్యాతి చెందిన నిపుణులను తీసుకొచ్చి వారితో సేవ చేయిస్తే బాగుంటుంది  కనుక ఆ విధమైన ప్రయత్నం ఏదైనా ప్రభుత్వం చేస్తుందా?

మిస్టర్ ఛైర్మన్ ః  డిస్కషన్  ఎక్కువవుతోంది.  కాలింగ్ అటెన్షన్ అంటే స్టేట్‌మెంట్ పైన క్లారిఫికేషన్ మాత్రం సరిపోతుంది.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా,  వికలాంగులకు అందజేస్తున్న రు.500 పెన్షన్ ఏ మూలకీ సరిపోవడం లేదు.  వికలాంగుల పెన్షన్‌ను పెంచడానికి  ప్రభుత్వం వైపు నుండి ఏమైనా ఆలోచిస్తున్నారా? కనీసం వాళ్ళకి రు.1000 అయినా ఇస్తే తల్లిదండ్రుల మీద ఆధారపడకుండా ఉండడానికి అవకాశం ఉంటుంది.  ప్రభుత్వ ఆలోచనను చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య ః అధ్యక్షా,  'రైట్ ఆఫ్ సైట్' అంటే ప్రతి స్కూలులో చిన్న పిల్లలకు తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించాలి.  గిరిజన పాఠశాలలోని చాలామంది చిన్న పిల్లలు చదవలేకపోతున్నారు.  సాంఘిక సంక్షేమ వసతి గృహాలలోగానీ, గిరిజన సంక్షేమ వసతి గృహాలలోగానీ చేరేముందే కంటిపరీక్షలు చేయించాలి.  అలాగే పుట్టుకతోనే కంటిచూపు కోల్పోయిన వారి జీవితాలకు కూడా రక్షణ కల్పించాలి.  వాళ్ళ గురించి ఏమైనా ఆలోచిస్తున్నారా?

శ్రీ బి.మోహన్ రెడ్డి : అధ్యక్షా, రహదార్లలో బిక్షం అడుగుతున్న కుంటి, గుడ్డి పిల్లలను తీసుకెళ్ళి సంక్షేమ వసతి గృహాలలో, పాఠశాలలో చేరుస్తున్న యంత్రాంగం ఉందా అని అడిగాను.

మిస్టర్ ఛైర్మన్ : మోహన్ రెడ్డిగారు ఇంతకుముందు కూడా ఈ విషయాన్ని అడిగారు.

శ్రీమతి వి.సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం రు.75ల నుండి రు.500 లకి పెన్షన్ పెంచింది. ఇంకా పెంచే ఆలోచన ప్రస్తుతానికి లేదు. కానీ 40 శాతం వికలాంగులకు మాత్రమే రు.500లు పెన్షన్ ఇవ్వడం జరుగుతోంది. 40 శాతం కంటే తక్కువ ఉన్నవారికి రు.500 కాకపోయినా ఒక రు.200 వరకు ఇవ్వడానికి పరిశీలించమని మన గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. దీనిని కూడా పరిశీలిస్తున్నామని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

కంటి చూపు గురించి రామయ్యగారు చెప్పారు. ప్రతీ స్కూలులో కూడా కంటి చూపు పరీక్షలు చేయడం జరుగుతోంది. కంటి అద్దాలు అవసరమైన వారికి వాటిని ఇవ్వడం కూడా జరుగుతోంది. మోహన్ రెడ్డి గారు అడిగినట్లు రోడ్లపైన ఉన్న పిల్లలను తీసుకువచ్చే విషయం లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ శాఖకు సంబంధించినది. ఆ శాఖ ద్వారా తీసుకువచ్చిన పిల్లలకు వసతి గృహాలద్వారా వసతి సౌకర్యాలు కల్పిస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాము.

శ్రీ జల్లి విల్సన్ : అధ్యక్షా, పల్లెటూరు నుండి, గ్రామ ప్రాంతాల నుండి పట్టణాలకు పిల్లలు పారిపోయి రావడం జరుగుతోంది. వాళ్ళు కొంతమంది అనాధలుగా మారుతున్నారు. వీధి బాలల మీద సమీక్ష కొరకు 1995-2000 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం సభా సంఘం అనేది ఏర్పాటు చేయడం జరిగింది. తద్వారా వీధి బాలల మీద మార్గదర్శక సూత్రాలను ఇవ్వడంతోబాటు, వారికి పునరావాసం కల్పించే ఆశ్రమాలకు, ఎన్.జి.ఓలకు ప్రభుత్వం సబ్సిడీ బియ్యం సరఫరా చేయడం జరిగేది. 2008 నుంచి ఈ సబ్సిడీ బియ్యం సరఫరా నిలుపుదల చేయడంవల్ల ఆ సంస్థలకు భారంగా ఉంది. వీధిబాలలను ఆదుకునేందుకు సబ్సిడీ బియ్యాన్ని మళ్ళీ కొనసాగించాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను.

శ్రీమతి వి.సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, అనాధలు, వీధి పిల్లలు, చిన్న చిన్న తప్పులు చేసి తల్లిదండ్రులకు దూరమైన పిల్లల కొరకు మహిళా శిశు సంక్షేమశాఖ ద్వారా 81 పిల్లల వసతి గృహాలు నడుస్తున్నాయి. అదే విధంగా చిన్న చిన్న నేరారోపణకు గురైన పిల్లలు, నేర నిర్ధారణ అయిన పిల్లల కోసం జువైనల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ద్వారా వసతిగృహాలు నడుస్తున్నాయి. వారికి అన్ని వసతులు కల్పించి

వారి చదువును కూడా కొనసాగించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతోంది. అలాగే పదవ తరగతి పూర్తయిన తరువాత సైకాలజిస్ట్ ద్వారా మంచి పద్ధతిలో నడవడానికి శిక్షణ ఇప్పించడం, ఒకేషనల్ స్కిల్స్ నేర్పించి ఉపాధి కల్పించడం జరుగుతుంది. మధ్యాహ్న భోజనం విషయం సివిల్ సప్లైస్ డిపార్టుమెంట్‌కు సంబంధించినదని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: Now, item II (2) of the Agenda.

**CALLING ATTENTION TO THE MATTERS OF URGENT PUBLIC IMPORTANCE**

SRI M.V.S. SARMA: Chairman Sir, I beg to move that:

"The calling attention of the Hon'ble Chief Minister regarding Appointment of State Information Commissioners" be taken-up for discussions.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, సమాధానం రాలేదు దానికి కొంచెం సమయం కావాలి.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ ః అధ్యక్షా, కాలింగ్ అటెన్షన్ పెట్టినందుకు ధన్యవాదాలు. సమాధానం రాలేదని ప్రభుత్వం చెప్పడం సముచితమైన స్పందన అని నేను భావించడంలేదు. రూల్స్, ప్రొసీజర్ ఉన్నపుడు సమాధానం ఇవ్వాలి. ఫలానా రోజు ఇస్తామని చెప్పమనండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, సమాచారం శనివారం సాయంత్రం వచ్చింది. ఆదివారం ఎవరూ ఉండే పరిస్థితి లేనందున అప్రూవల్ కూడా కాలేదు. మళ్ళీ ఇంకోసారి పోస్ట్ చేస్తే చెప్తాము.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ ః ప్రభుత్వ బిల్స్ వస్తే మా గోల ఎవరూ పట్టించుకోరు. ఏ తేదీన చెప్తారో తెలియజేయండి.

మిస్టర్ ఛైర్మన్ ః రాబోయే వారంలో చేద్దాం.

శ్రీ దాడి వీరభద్రరావు ః ఎల్లుండి పోస్ట్ చేస్తే సరిపోతుంది.

MR. CHAIRMAN: The discussion on this item is postponed to a later date.

1.30 pm

**అర్జీల సమర్పణ**

శ్రీ చేరుపల్లి సీతారాములుః నల్గొండ జిల్లాలో చిన్న నీటి వనరులకు సంబంధించిన సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. అందులో మొదటిది పిల్లాయిపల్లి కాలువ 2006లో రూ. 23.60కోట్లతో

ప్రారంభమయింది. దీనిని  సంవత్సరం లోపలే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు గానీ, ఇప్పటికీ సగం పనులు పూర్తయ్యాయి, మిగతా సగం పనులు పూర్తవలేదు. దీనివల్ల సుమారు నాలుగున్నర వేల ఎకరాలకు  నీటి వసతి కల్పించే అవకాశమున్నది. దీనిని పూర్తి చేయదల్చుకుంటే డబ్బులు తక్కువ, పని తక్కువ, ఫలితం ఎక్కువ.  కానీ, ప్రభుత్వం దీనిని పూర్తి చేయడం లేదు.  ఇప్పటికైనా ఇందుకు తగిన నిధులు కేటాయించి, రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతున్నాను.  ధర్మారెడ్డి పల్లి కాలువకు సంబంధించి 2005లో 3.02కోట్లతో మంజూరైంది. రెండు సంవత్సరాలలో పూర్తిచేస్తామని ఆనాడు వాగ్దానమిచ్చారు. ఇప్పటికీ ఇది పూర్తికాలేదు.  ఈ విషయాన్ని కూడా ప్రభుత్వం చొరవ తీసుకొని ఈ ప్రాజెక్టును పూర్తిచేయాలని కోరుతున్నాను.  మొరానివాని కాలువ రూ. 14.53కోట్లు అంచనాతో 2007లో ప్రారంభం చేశారు. ఇప్పటిదాకా ఆలు లేదు, చూలు లేదు. మల్లేపల్లి ఇతర కాలువలు కూడా తక్కువ నిధులతో ఎక్కువ ఉపయోగపడే పరిస్థితి ఉన్నది. సాగునీరు, త్రాగునీరు అందడానికి అవకాశమున్నది. సుమారు 300 చెరువులు నింపడానికి  అవకాశమున్నది. దానివల్ల భూగర్భ జలాల ద్వారా నీళ్లు రావడానికి అవకాశమున్నది. రామన్నపేట తదితర ప్రాంతాలలో నీటి వసతి లేదు. మూసీ నది మీద ఆధారపడింది. నిధులు తక్కువ అవసరమవుతాయి, అయినా కూడా ఖర్చు పెట్టడం లేదు, వీటిని అమలు చేయడం లేదు. దీనిమీద నకిరేకల్ నియోజకవర్గంలో ఊరూరా పాదయాత్ర చేస్తున్నారు. తమరికి ఉదయమే పిటీషన్ ఇచ్చాను. దీనిపై తగిన చర్యలు తీసుకోవలసిందిగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MR. CHAIRMAN: Now, item IV of the Agenda

**SHORT DISCUSSION ON EXCISE POLICY AND ACB RAIDS.**

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః సార్, ఈ అంశంపై చర్చించేముందు ఒక చిన్న మాట చెప్పదల్చుకున్నాను. హైకోర్టులో పిల్ వేసిన దాని దృష్ట్యా the A.C.B. have submitted a detailed report to the Hon'ble High Court of Andhra Pradesh in a sealed cover. The matter has been listed today as item No. '38' before the Hon'ble High Court.  మరి ఇప్పుడు అది సబ్‌జుడిస్ అవుతుందేమోనని నా అభిప్రాయం. అసెంబ్లీలో చర్చ జరిగింది. సమాధానం వచ్చింది. మరి ఇదేమన్నా రిఫ్లెక్ట్ అవుతుందేమోనని నా అభిప్రాయం.

మిస్టర్ ఛైర్మన్ ః ఇవాళ కొత్తగా చేపట్టే అంశం కాదు కదా!

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః పాలసీ విషయమ్మై మాట్లాడే విషయమ్మైతే అభ్యంతరం లేదు.  కానీ, ఈ రోజు హైకోర్టులో లిస్ట్ అయింది.

శ్రీ వై. శివరామిరెడ్డి : తమరు ఏ విధమైన డెసిషన్ ఇస్తే ఆ ప్రకారం నడుచుకుంటాము. పాలసీపైన చర్చించడానికి అభ్యంతరం లేదు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, నేనడిగినదానిపై తమరు రూలింగ్ ఇవ్వలేదు.

MR. CHAIRMAN: The Whip talked to the Minister and the Members of Opposition parties and came with a suggestion that the discussions will go ahead. డిస్కషన్ కంటిన్యూగా జరుగుతూనే ఉన్నది.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : ఈ విషయం ఇంతకుముందు చర్చ జరిగేటప్పుడు లేదు. పిల్ మీద కోర్టు ఇచ్చిన టైం అయిపోయి ఏసిబి రిపోర్టు కంప్లీట్ చేసి హైకోర్టుకు సబ్మిట్ చేయడం జరిగింది. అది లిస్ట్ అయింది. ఇంకా అందరూ కోర్టులో ఉన్నారు. అ రిపోర్టు యొక్క సీల్డు కవర్ కూడా ప్రస్తుతం ప్రభుత్వానికి ఇచ్చే పరిస్థితి లేదు. అందుకే దీనిపై అసెంబ్లీలో ముఖ్యమంత్రిగారు చాలా క్యాటగారికల్‌గా సమాధానమిచ్చారు. The enquiry is going in a fair way. ఎన్‌క్వైరీ రిపోర్టులో ఎవరు తప్పని తేలితే దానిమీద యాక్షన్ తీసుకుంటారు. తరువాత కోర్టు డైరెక్షన్ ప్రకారం తగిన చర్యలు తీసుకుంటారు. ఈ రెండింటి నేపథ్యంలో ఇవాళ ఉన్న పరిస్థితి ఏమిటంటే హైకోర్టులో లిస్ట్ కాబడింది. అధికారులంతా అక్కడే ఉన్నారు. They are waiting for it. టీబ్రేక్‌లో కూడా ఈ విషయం తెలియలేదు సార్, అధికారులు ఇప్పుడే వచ్చి చెప్పారు. A confidential report has been submitted to the Hon'ble High Court and if the discussions takes place in the House, it may reflect on the Procedure and Conduct of Business in the House, since the matter has been subjudiced. ఏదైనా మేము సమాధానం చెబుతాము, దానికేమీ ప్రాబ్లెం లేదు.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, ఇది ఆల్రెడీ కమెన్స్ అయిన సబ్జెక్టు. మంత్రిగారు చెప్పినట్లు కోర్టుపైన మన చర్చల తాలూకు ప్రభావం పడేటట్లు కాకుండా మాట్లాడుకుందాము.

మిస్టర్ ఛైర్మన్ : కాంట్రవర్సీ విషయాలకు వెళ్లకుండా పాలసీ మీద మాట్లాడుకుందాము. నిర్మాణాత్మకమైన ప్రతిపక్షంగా ఆలోచించండి.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, అడ్వకేట్ జనరల్ శ్రీ నూరాని కూడా ఏదైనా అంశం కోర్టులో ఉన్నంత మాత్రాన చట్టసభలలో చర్చించకూడదనేమీ లేదు అని చెప్పారు. కోర్టును ఇన్‌ఫ్లూయన్స్ చేసేంత చర్చలేమీ జరిగే పరిస్థితి ఇక్కడ ఉండదు కదా!

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః చర్చించడం వేరు, ఇన్వెస్టిగేషన్ వేరు. Because the Hon'ble High Court directed the Investigating Agency to investigate into the matter and submit the report within the time stipulated by it. The entire Enquiry Report has been submitted by the ACB, in the Hon'ble High Court today. ఎన్క్వైరీ పూర్తయిపోయింది. ఏదో పత్రికలలో వచ్చిన వార్తలను పట్టుకొని అలిగేషన్స్ చేయడం చూస్తున్నాము. గతంలో కూడా అదే జరిగింది కదా సార్. అందుకనే కదా తమరు అడ్జర్న్ చేశారు. అలా కాకుండా పాలసీమీద మాట్లాడాలనుకుంటే మాట్లాడమనండి సార్. అసెంబ్లీలో చాలా క్యాటగారికల్‌గా మాట్లాడుకున్నాము. ఇన్వెస్టిగేషన్ చాలా పారదర్శకంగా నడవడానికి ప్రభుత్వం సహకరిస్తుంది. ఫైనల్‌గా ఎవరు తప్పు చేసినా తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రిగారు చాలా క్లియర్‌గా చెప్పారు.

మ1.40

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా! మిగతా విషయాలు ఏమీ మాట్లాడకుండా, ఫలానా విషయం అని చెప్పి మాట్లాడమనండి. మాట్లాడడం మా హక్కు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: నేను మాట్లాడవద్దు అనడంలేదు. I am not restraining anybody, just I am explaining the status…….

మిస్టర్ ఛైర్మన్: లాస్ట్ టైం దీనిమీద డిస్కషన్ వచ్చింది, తీసుకోలేదు. Now, we will take up Item No. II of the Agenda and after that we will examine that point ఎస్.సి, ఎస్.టి సబ్ ప్లాన్.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా! చాలా విషయాలు కోర్టులలో ఉంటాయి. కోర్టులలో ఉన్న విషయాలు మాట్లాడకూడదనే విధానం సరైనది కాదు. కోర్టును ఇన్‌ఫ్లూయన్స్ చేసే అంత విధాన నిర్ణయాలు మేమేమీ తీసుకోము. ఎంక్వయిరీ పూర్తి అయిపోయిందంటున్నారు. అయిపోతే అవనీయండి, మేము కేవలం విషయాన్ని మెన్షన్ చేస్తున్నాము. వీలయితే మంత్రిగారు సమాధానం చెపుతారు లేకపోతే లేదు. మీ సమాధానం ఉండదు, మా ఆరోపణలు ఉండవు. కంటిన్యూ చేయండి.

శ్రీ జూపూడి ప్రభాకర రావు: అధ్యక్షా! కోర్టులో ఉన్న విషయాలను చట్టసభలలో చర్చించకూడదని ఎక్కడైనా ఉందా? When we are trying to discuss on Excise Policy……

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: పాలసీల గురించి కాదు నేనన్నది.

SRI JUPUDI PRABHAKAR RAO ( నామినేటెడ్ ) : Sir, I got your point. But, what is the immunity of the House? జడ్జిమెంటుని ప్రభావితం చేసే విధంగా మనం చట్ట సభలలో మాట్లాడటం లేదు. Since, it's a public issue we have got every right to discuss మనం దానిని పెద్ద విషయంలా తీసుకొని, కోర్టులో ఉంది కాబట్టి డిస్కస్ చేయకూడదు అంటే మమ్మల్ని అగౌరవ పరిచినట్లే అధ్యక్షా. We have got every right. మీరు కావాలంటే రూల్సు, రెగ్యులేషన్లు .. కోర్టులో ఉంది కాబట్టి మాట్లాడకూడదు అంటే... . When the issue is posted........

MR.CHAIRMAN: Each and every case differs on merits. కొన్నింటికి అప్లై అవుతుంది, కొన్నింటికి కాదు. You can't draw the "Laxmana Rekha" between Executive and Parliament, Parliament and Judiciary that's why we will take up the discussion on the merits of each and every case. Let us discuss on Policy issue.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, ఇప్పుడు ఒక సాంప్రదాయాన్ని తీసుకుని, మన హక్కులను పూర్తిగా కాలరాసే పరిస్థితులు వస్తే కష్టం. ఇలా ఉంటే ప్రెసిడెంట్ రూల్ వస్తుంది. ఎంఆర్ మీద డిస్కస్ చేశాము, ఇంకా ఎన్నో విషయాలను డిస్కస్ చేశాము. ఇప్పుడు డిస్కస్ చేయకూడదు అంటే, రేపటి నుంచి ఏమీ చర్చించడానికి వీలు కాని పరిస్థితి ఉంది. ప్రభుత్వం లో 70 శాతము ఇస్యూలు హైకోర్టు, సుప్రీంకోర్టు లల్లోనే ఉన్నాయి. అంతమాత్రాన మాట్లాడకూడదంటే అవదండీ.

శ్రీ జూపూడి ప్రభాకరరావు: అధ్యక్షా, మనకు మనమే లైన్ డ్రా చేసుకుని, మనల్ని మనం తక్కువ చేసుకోవడం It is not at all correct. కాబట్టి......

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా! నేను మాట్లాడింది సభ్యులు తప్పుగా అర్థం చేసుకున్నారు. నేనేమన్నానంటే..... ప్రభాకరరావుగారూ ఒక్క నిమిషం, ఒక ఇస్యూని డిస్కస్ చేసిన తరువాత what is the demand on this issue? మీరు పాలసీ మీద డిస్కషన్ చేస్తామన్నారు. సజెషన్లు ఇస్తామన్నారు. After completing the investigation on ACB Raids, the Investigating agency has submitted the report to the Hon'ble Court. పాలసీ మీద డిస్కస్ చేయకూడదు, కోర్టులో ఉంటే మాట్లాడకూడదు అనేది కాదు. జనరల్ ఇస్యూలకొచ్చేటప్పటికీ హౌస్ లో డిస్కస్ చేస్తాము లేదా డిమాండ్ చేస్తాము. Investigating agency has investigated on ACB Raids and submitted the report to the Hon'ble Court. స్టేటస్‌ని వివరించానే తప్ప తప్ప మిమ్మల్ని రిస్ట్రైన్ చేయమని అనలేదండి.

శ్రీ ఎం.వి.ఎస్ శర్మ: మమ్మల్ని మాట్లాడనీయండి.

కన్నా లక్ష్మీనారాయణ: ప్రజెంట్ స్టేటస్ కూడా తెలియాలి కదా. నేను స్టేట్‌మెంట్ చేసే నాటికి ఈ నాటికి స్టేటస్ తెలియాలా వద్దా శర్మ గారూ.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ: రిప్లైలో అది చెప్పొచ్చు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: స్టేటస్ చెప్పడం తప్పంటారా.

శ్రీ పాలడుగు వెంకట్రావు: అధ్యక్షా! సర్వజ్ఞుడు మీరు (ఛైర్మన్) ఉన్నారు. మీరు ఏది చెపితే అదే కరెక్టు సార్.

శ్రీ మహ్మద్ జాని: రూలింగ్ ఇవ్వండి సార్.

MR.CHAIRMAN: I have to go through the facts and figures of Proceedings.

శ్రీ దాడి వీరభద్ర రావు: అధ్యక్షా! కోర్టులో రిపోర్టు ఉంది అంటున్నారు. సభలో ఎసిబి రిపోర్టు ఇవ్వండి అంటే ఇవ్వలేదు. కోర్టులో ఇచ్చారు. It has become a Public document. కోర్టుకు మీరు ఏమి ఇచ్చారో, ఆ రిపోర్టు సభలో పెట్టండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: సీల్డ్ కవర్‌లో ఇమ్మని డైరెక్టు చేసింది. So, sealed cover has been submitted to the Hon'ble Court, they have not given to the Government.

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్షా! మీరు రూలింగు ఇవ్వండి.

బాలసాని లక్ష్మీనారాయణ: అధ్యక్షా! శాసన మండలిలో సభ్యులు అడుగుతుంటే, మీరు అసెంబ్లీలో పెడతారా?

MR.CHAIRMAN: Now, we will take up Item No.II of the Agenda.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్ దీనిని వాయిదా వేస్తున్నారా?

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ: సార్ మేము సభలో పెట్టాలని చాలా రోజుల నుంచీ అడుగుతు న్నాము. మమ్మల్ని ఇలా అగౌరవ పరచడం.. ..

MR.CHAIRMAN: Ruling Party is ready to discuss about Excise Policy. Apprehension of the Government is that, whichever debate on the Floor of the House should not influence the judiciary discussions. That's what I understand from the Minister for Municipal Administration. Our discussion should not influence any debate or decision of the judiciary to that extent only, barring that they are ready to discuss on Excise Policy. Further I am also allowing the discussion and it is also printed in the Agenda to that extent we will take up. The matter was ceased by the judiciary. Let us observe certain norms. But, still the Ruling Party are ready to discuss on Excise Policy.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: ఈ విషయం మీద ఫస్ట్ టైం కౌన్సిల్‌లో ప్రస్తావన వస్తే, సరే ప్రభుత్వం వెనక్కు వెళుతుంది, సమాధానం చెప్పడానికి భయ పడుతుంది అనుకుంటారు. కానీ అసెంబ్లీలో దగ్గర దగ్గరగా అవర్స్ టుగెదర్ డిస్కషన్ జరిగింది. ఆ రోజున డిస్కస్ చేయవద్దని మేమేమీ చెప్పలేదు. That was not the stage at that time, ఇవాళ ఉన్న స్టేజ్ వరకూ చెప్పాను. అంతేతప్ప ...

శ్రీ ఎం.వి.ఎస్ శర్మ: హైకోర్టులో ఇవాళ స్టార్ట్ అయి ఉండవచ్చు. కానీ హౌస్‌లో ఆల్‌రెడీ ప్లేస్ చేసినారు, డిస్కషన్ స్టార్ట్ అయింది. We have started the discussion much. The issue came before the Hon'ble High Court. అసెంబ్లీ లో చర్చించారు కాబట్టి ఇంక మాట్లాడవద్దు అంటే ........

శ్రీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్: గ్యాలరీలో కూర్చుంటాము.

MR.CHAIRMAN: Still they are posted on the Agenda, daily we are watching.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా! ఎక్సైజ్ పాలసీమీద షార్ట్ డిస్కషన్ రోజూ వస్తుంది. ఇంకా ఎన్ని రోజులు. . .

మిస్టర్ ఛైర్మన్: అవును, కానీ మనం ఒకటిన్నర వరకు క్వశ్చన్ అవర్ చేస్తున్నాము

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ ( అసెంబ్లీ ) : స్పీకర్ దగ్గర పెట్టండి అంటే పెట్టకుండా కోర్టులో ఉంది అంటున్నారు. మేము అసెంబ్లీ మొదలయిన దగ్గర నుండి శాసన మండలి ఛైర్మన్ దగ్గర పెట్టండి లేదా స్పీకర్ దగ్గర పెట్టండి అని చెపుతున్నాము.

1.50PM

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః హైకోర్టు లో ఈ రోజు ఇచ్చి ఉండచ్చు, we have started discussion much before the issue came before the Hon'ble High Court..... అసెంబ్లీలో చర్చించారు కాబట్టి ఇక మీరు మాట్లాడద్దు అంటే ఎలా అధ్యక్షా.

మిష్టర్ ఛైర్మన్ ః అలా ఏమి కాదండీ. ఐనప్పటికి కూడా we have posted on the agenda, daily this issue is coming…..

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, షార్ట్ డిస్కిషన్స్ రోజు వస్తున్నాయి,

మిష్టర్ ఛైర్మన్ ః రోజూ, ఒకటిన్నర వరకు మనము క్వశ్చన్ అవరే చేస్తున్నాము.

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ ః మేము రోజూ అసెంబ్లీ సమావేశాలు మొదలు అయినప్పటి నుండి శాసన మండలిలో పెట్టండి, శాసన సభలో స్పీకర్ దగ్గర పెట్టండి అని చెబుతున్నాము.

మిష్టర్ ఛైర్మన్ ః సీతారాములు గారూ, ఎక్కడైనా, మీరు సమయమిస్తున్నారా? ప్రతిరోజు Question Hour has become a short duration discussion..........

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, కోర్టులో ఉన్నంత మాత్రానా చట్ట సభలో చర్చించ రాదని ఏమి లేదు కదా సార్. లేదంటే ఈ ప్రశ్నని రేపటికి వాయిదా వేయండి.

MR. CHAIRMAN: The House is adjourned to meet at 10.00 a.m., tomorrow.

(Then the House adjourned at 01:52 P.M., to meet again at 10.00 A.M., On Tuesday, the 20th March, 2012.)